

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 106 పేజీలు: 10+4 వెల: 6.50

జెసి ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర అస్వస్థత 2లో

గర్భస్థ శిశువుకూ జీవించే హక్కుంది: సుప్రీం 5లో

# ఇంకా తొలగని ఉద్రిక్తత

భయాందోళనల్లో ప్రజలు

భారీగా పోలీసులు, కేంద్ర బలగాల మోహరింపు

పల్నాడు, అనంతపురం, తిరుపతిలో 144 సెక్షన్ అమలు

అఖిలప్రియ బాడీగార్డ్ హత్యకు యత్నం

ముగ్గురు ఎమ్మెల్యేల గృహ నిర్బంధం



బుధవారం పల్నాడులో గస్తీ కాస్తున్న పోలీసులు,



తాడిపత్రి పట్టణంలో మోహరించిన పోలీసులు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్నమైన రీతిలో ఉద్రిక్త వాతావ రణంలో కొనసాగాయి. ప్రచారపర్వం ప్రారం భమైన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు యుద్ధ వాతావరణం నెలకొంది. పోలింగ్ ముగి సిన మరుక్షణం నుంచి పరస్పరదాడులు మొదల య్యాయి. ముఖ్యంగా రాయలసీయ, పల్నాడు జిల్లాల్లో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. ఏ క్షణంలో ఎక్కడ అల్లర్లు జరుగుతాయో అన్న భయంతో ప్రజలు బయటకు రావడం లేదు. దీనితో పలు ప్రాంతాలు కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించాయి. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంస కాండను చూసి ఎన్నికల కమిషన్ సైతం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకాండపై వివరణ ఇవ్వడానికి న్యూఢిల్లీ రావాలని రాష్ట్ర డిజిపికి. చీఫ్ సెక్రటరీకి నోటీసులు పంపించింది. పెద్ద సంఖ్యలో కేంద్ర బలగాలను రాష్ట్రానికి పంపించింది. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో 144 నిషేదాజ్ఞలు అమలుచేస్తున్నారు. బుధవారం కూడా చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దాయి. పల్నాడులో సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలు ముగ్గురిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు, వారిని ఇంటినుంచి బయటకు రాకుండా భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. గురజాలలో కాసు మహేశ్‌రెడ్డి, నరసరావుపేటలో గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డితోపాటు ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిని తెల్ల >>2




# అర్జెంటుగా రండి

## సిఎస్, డిజిపికి ఇసి సమన్లు

### ఎన్నికల అనంతర పరిణామాలపై ఆగ్రహం

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల అనంతరం రాజకీయంగా ప్రధాన పార్టీల నడుమ పరస్పర హింసాత్మకదాడులు చోటు చేసుకుంటున్నాయి. పోలింగ్ ముగిసి మూడు రోజులవుతున్నా, ఇవి పెచ్చుమీరడంతో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాకు >>2

# 81.86% పోలింగ్

దర్శి(అసెంబ్లీ): 90.91%

తిరుపతి: 63.32%

ఒంగోలు(లోక్‌సభ): 87.06%

విశాఖ: 71.11%

## 4శాతం పెరిగిన ఓటింగ్: సిఇఒ మీనా

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎన్నికల్లో చివరి లెక్కలను అనుసరించి 81.86శాతం పోలింగ్ నమోదైందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. దాదాపు తమ




అంచనాలకుఅనుగుణంగానే పోలింగ్ శాతం ఉందన్నారు. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. బుధవారం నిర్వహించిన మీడియా సమా వేశంలో తుదిపోలింగ్ శాతం వివరాలను అధికారికంగా ఆయన వెల్లడించారు. 3500కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటలు దాటిని తరువాత కూడా పోలింగ్ కొనసాగిందని వివరించారు, అఖరి పోలింగ్ కేంద్రంలో రాత్రి రెండుగంటలకు ముగిసిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇవిఎం >>2



బుధవారం వివరాలు వెల్లడిస్తున్న హేమచంద్రారెడ్డి

## నేటి నుంచి ఎపి ఇఎపి సెట్ పరీక్షలు

**గుంటూరు విద్య,మే 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి ఆన్‌లైన్ విధానంలో ప్రారంభం కానున్నాయి. జెఎన్‌టియుకె ఈ ఏడాది ఈ పరీక్షలు నిర్వహించనుంది. గత ఏడాది అనంతపురం జెఎన్‌టియు నిర్వహించింది. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు అవసరమైన సమగ్ర ఏర్పాట్లను పూర్తిచేసినట్లు జెఎన్‌టియుకె ఉపకులపతి జివిఆర్ ప్రసాదరాజు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16,17తేదీల్లో అగ్రికల్చర్ ఫార మసీ విభాగాలకు జరిగే పరీక్షలకు 87,419మంది హాజరుకానున్నారు. ఈనెల 18నుంచి 23వరకు జరిగే ఇంజనీరింగ్ పరీక్షలకు 2,73,010 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. అగ్రికల్చర్ ఫార్మసీ, ఇంజనీరింగ్ రెండు విభాగాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 1211మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 3,61,640మంది ఈఏపి ఈసెట్‌కు హాజరుకానున్నారు. బాపట్లలోని బాపట్ల ఇంజనీరింగ్‌కళాశాల్లో 1195మంది, చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీ >>2

## తాడిపత్రిలో 144 సెక్షన్

**తాడిపత్రి, మే 15, ప్రభాతవార్త:** తాజా మాజీ ఎమ్మెల్యేల మధ్య తలెత్తిన ఉద్రిక్త వాతావరణంతో మంగళవారం సాయంత్రం పట్టణం అట్టుడికి పోయింది. పోలీసులు విఫలయత్నం చేసినా దాదాపు 3 గంటల పాటు రాళ్లదాడులు కొనసాగడంతో ఏమి జరుగుతోందో తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు కట్టడి చేయలేకపోయినా అల్లరిమూకలకు ఓపిక నశించి వెనుదిరిగారని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. చివరికి డీఐజీ, ఎస్పీ స్థాయి పోలీసు ఉన్నతాధికారులు రంగప్రవేశం చేసి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం >>2

# నా స్నేహితుల్లో ఎక్కువ మంది ముస్లింలే..

## దేశంలో చిన్న పార్టీలకు మనుగడలేదు: మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 15:** చిన్నపార్టీలకు దేశంలో మనుగడ లేదని, మహారాష్ట్రలోని శివసేన పార్టీ పరిస్థితి ఎలా ఉందో ఓటర్లుగమనించాలని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. మండు వేసవిలో మహారాష్ట్రలో ప్రచారానికి వచ్చిన మోడీ శివసేన లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. బాలాసాహెబ్ థాకరే పార్టీ స్థాపించినపుడే కాంగ్రెస్ వెంటనడిస్తే శివసేనకు ఇక పతనమేనని స్పష్టంచేసారని మోడీ గుర్తుచేసారు. మహారాష్ట్ర ప్రజలు నకిలీ శివసేనను శిక్షించాలని నిర్ణయించుకున్నారని, కాంగ్రెస్‌ముందు మోకరిల్లిన శివసేన నిజమైన శివసేన కానేకాదనిమోడీ ఉద్ధవ్‌థాకరేనుద్దేశించి పరోక్ష విమర్శలుచేసారు. చిన్న పార్టీలన్నీ కూడా ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో విలీనం అయిపోతాయని మోడీ ప్రకటించారు. పీడిత తాడితప్రజల హక్కుల పరిరక్షణకు మోడీ చౌకీదార్‌గా పనిచేస్తారని, వారిని ఎట్టిపరిస్థి తుల్లోను అణిచివేతకు గురికానీయబోమని అన్నారు. బడ్జెట్‌ను మతప్రాతిపదికన విభజిం చడం ప్రమాదకరమైనదని అయితే కాంగ్రెస్‌కు మైనార్టీ అంటే వారికి ఎంతో ప్రియమైన ఓటుబ్యాంకుగా భావిస్తారని అన్నారు. హిందూ ముస్లింలమధ్య చీలిక తెచ్చి సార్వత్రిక ఎన్నికల్లో లబ్దిపొందాలని



చూస్తున్నారని తనపై విపక్షాలు చేస్తున్న విమర్శలకు మోడీ కౌంటర్ ఇచ్చారు. దేశప్రజలు తనకు ఓటువేస్తారనే విశ్వాసం తనకు ఉందని హిందూ ముస్లిం అంటూ మాట్లాడినరోజే నేను నా ప్రజాజీవితంలో తన సామర్థ్యం కోల్పోయినట్లవుతుందని ప్రకటించారు. హిందూ ముస్లింలను వేరువేరుగాచూడలేనని, అది నా అభిమతమని అన్నారు. తాను ముస్లింలకు వ్యతిరేకి కాదని, జొరబాటుదారులు, అధిక సం తానం ఉన్నవారు అన్న పదాలపై మోడీ స్పం దించారు. తాను ఎప్పుడూ కూడా నిరుపేద కుటుంబానికి సంబంధించే మాట్లాడానని, హిందూముస్లిం చీలికవ్యాఖ్యలుచేసే అదే నా ప్రజాజీవితం >>2

## హింసాకాండపై ఇసికి మంత్రుల ఫిర్యాదు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** నేరాలు చేయడం, హింసాత్మక ఘటనలకు పాల్పడటం వాటిని, ఇతరులపైకి నెట్టడం టీడీపీకి సర్వసాధారణంగా మారిందని మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, మెరుగు నాగార్జున, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్‌జేయడంలో ఆరితేరిన చంద్రబాబు ఈసీ, పోలీసు వ్యవస్థను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఆడిస్తున్నాడన్నారు. ఈసీ ఏకపక్షంగా మారిందన్నారు. పోలింగ్ తరువాత హింసాత్మక ఘటనలపై పోలీసు, ఈసీ పెదవి విప్పడం లేదన్నారు. తాము రాష్ట్రంలో అల్లరుల విషయంపై ఈసీకి ఫిర్యాదు చేసామన్నారు. ఈసీ రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేస్తుందన్నారు. అల్లర్లపై పోలీసు వ్యవస్థ దరిద్రంగా ఉన్నందునే డీజీపీని ఢిల్లీ రమ్మన్నారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల తరువాత అరాచకాలు సృష్టించి టీడీపీ సీఎం జగన్ ఘన విజయాన్ని నియంత్రించలేదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల ఫలితం స్పష్టం కావడంతో టీడీపీ వర్గాలు ఢీలా పడ్డారన్నారు. అల్లర్లు జరుగకుండా చూడాలని ఈసీని కోరామన్నారు. మేము గెలుపు బాటలో ఉన్నామని, తాము ఎవ్వరికి జంకవలసిన అవసరంలేదన్నారు. అయినప్పటికి చాలా ఓర్పుగా వ్యవహరిస్తున్నామన్నారు. వైకాంగ్రెస్ గెలుపు ఖాయమైందన్నారు. అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా మేజార్టీ సీట్లు సాధిస్తామన్నారు. సీఎం ప్రజలపై పెట్టుకున్న నమ్మకం ఒమ్ముకాదన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ సత్తెనపల్లిలో ఎన్ని అరాచకాలు చేసినా తాను ఘన విజయం సాధిస్తానన్నారు.

## హింసాత్మక ఘటనలకు పాల్పడిన వారిపై

# కఠిన చర్యలు

### డిజిపి హరీశ్ కుమార్ గుప్తా



**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల తరువాత హింసాత్మక ఘటనలకు బాధ్యులేవ్వరైన ఉపేక్షించేది లేదని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ స్పష్టం చేసారు. ఎన్నికల అనంతరం కొన్ని నియోజకవర్గాల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. వీటిని దాదాపు పూర్తి అదుపు చేసామన్నారు. ఇటువంటి ఘటనలను ప్రోత్స హించే వారు ఎటువంటి ఉన్నత స్థాయి హోదాలో ఉన్నా సహించమన్నారు. బుధవారం డీజీపీ హరీష్ కుమార్ బుధవారం రాష్ట్రంలో ఎన్నికల అనంతర శాంతి భద్రతల పరిస్థితులపై సమీక్షను నిర్వహించారు. హింసాత్మ ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేంజీ డిఐజీలు ,ఎస్పీలు, క్షేత్రస్థాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసారు. చట్టంను అతిక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఇప్పటికే అదనపు భద్రతా బలగాలను పంపించినట్లు డీజీపీ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి, రాజకీయ పార్టీల నేతలను హౌస్ అరెస్ట్ చేసి వారి భద్రతలను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. జమ్మలమడుగు, తాడిపత్రి, పల్నాడు, తిరుపతి, ఏలూరు ప్రాంతాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య దాడులు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసాయి. దీంతో పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో బాధ్యులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసారు. పల్నాడు ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. నరసరావుపేట ఎంఎల్ఏ కాసు మహేశ్‌రెడ్డి. గురజాల ఎంఎల్ఎలను గృహ నిర్భంధంలో ఉన్నారు. సామాన్యుల జీవనానికి ఎటువంటి ఆటంకాలు కలిగించబోమన్నారు. తెనాలిలో ఓటరును కొట్టిన ఎంఎల్ఏ అన్నాబత్తుని పైన క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను అదుపులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామన్నారు. అల్లర్లకు కారణమైన పలువురిని అదపులోకి తీసుకున్నామన్నారు.

సిసోడియా రిమాండు పొడిగింపు 2లో

విశాఖలో 22,23న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం 3లో

## రెండు ప్రమాదాల్లో నలుగురు మృతి

### చిత్తూరు జిల్లాలో దుర్ఘటనలు

**చిత్తూరు, మే 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో బుధవారం నలురువు వ్యక్తులు మృతి చెందారు. చిత్తూరు రూలర్ మండలం ఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చిత్తూరు-తిరుత్తణి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోగా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు రూరల్ మండలం చిత్తూరు-తిరుత్తణి రహదారిలో తాళంబేడు క్రాస్ వద్ద ఈచర్ వాహనం ద్విచక్రవాహనంను ఢీకొనడంతో జిడినెల్లూరు మండలం ఆవులకొండ గ్రామంకు చెందిన అగ్జర్‌ఆలీ(19), గాజీ అబ్బాస్(20)లు మృతి చెందారు. వీరు ద్విచక్రవాహనంలో చిత్తూరు నుండి ఎన్ఆర్ పేటకు వస్తుండగా వేగంగా వెళ్తున్న టాటా ఎసి వాహనంను ఓవర్‌టేక్ చేసుకొంటూ ముందుకు వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఈచర్ వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అగ్జర్ ఆలీ, గాజీ అబ్బాస్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. బంగారుపాళ్యం మండలం మొగిలివద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బంగారుపాళ్యం మండల పరిధిలో చిత్తూరు-బెంగళూరు రహదారిలో మొగిలి వద్ద ముందు గడ్డి వేసుకొని ఒక >>2

# కోట చేరే రాజు ఎవరో?



పోటెత్తిన ఓటు దేనికి సంకేతం!

అర్ధరాత్రి దాకా ఓటింగ్

సరికొత్త రికార్డు

తెలంగాణ జిల్లాల నుంచి వెల్లువలా వచ్చిన ఓటర్లు



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ రికార్డు స్థాయిలో జరిగింది. అర్థరాత్రి రెండు గంటల వరకు పోలింగ్ కొనసాగిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దర్శిలో ఏకంగా 90.91 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అనకాపల్లి, అనంతపురం, నంద్యాల, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణ, సత్యసాయి జిల్లాలో 80 నుంచి 87 శాతం వరకు పోలింగ్ జరిగింది. ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అయితే తెల్లవారు జామున ఆరుగంటల నుంచి కేంద్రాల వద్ద క్యూలు ఏర్పడ్డాయి. గిరిజన ప్రాంతాల్లో ఐదు నుంచి పది కిలోమీటర్లు నడిచివెళ్లి మరీ ఓట్లు వేశారు. ఇక హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి ఓటర్లు వెల్లవలా తరలివెళ్లారు. ఎక్కడ చూసినా పండుగ సందడి కనిపించింది. ఓటర్లు కసిగా మరీ ఓట్లు వేశారన్న విషయం పోలింగ్ శాతాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ ఓట్లు ఎవరికి పడ్డాయన్న విషయంలో భిన్నమైన వాదనలు కొనసాగుతున్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలైన వైసీపీ, తెలుగుదేశం, బిజెపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు ఎవరికి తమకు అనుకూలంగా పోలింగ్ జరిగిందని అంచనాలు వేసుకుంటున్నారు. జగన్ అమలుచేసిన సంక్షేమ పథకాలకు ఓటర్లు ఆకర్శితులై పోలింగ్‌లో పాల్గొన్నారని అధికారపార్టీకి చెందిన నేతలు, ఆ పార్టీఅభిమానులు పేర్కొంటున్నారు. >>2



పెరిగిన ధరలకు వ్యతిరేకంగా గువాహతిలో బుధవారం ఆందోళన చేస్తున్న విద్యార్థులు

# ఇంకా తొలగని ఉద్రిక్తత

>> వారు జామునుంచి హౌస్ అరెస్ట్ చేశారు. బయటివారిని లోనికి రాకుండా కట్టడి చేశారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు హౌస్ అరెస్ట్‌లు కొనసాగుతాయని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలు అమలులో ఉండ టంతో ముగ్గురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండకూడదని ఎస్పీ బిందుమాధవ్ హెచ్చరిం చారు. ఆళ్లగడ్డలో అఖిల ప్రియ బాడీగార్డ్ నిఖిల్‌పై రాత్రి సమయంలో హత్యాయత్నం జరిగింది. రోడ్డుపై నిలబడి ఉన్న అతనిని కారుతో వచ్చి ఢీకొట్టారు. దీనితో ఆయన పైకి ఎగిరి కారు వెనుక పడ్డారు. వెంటనే కారులో నుంచి దిగిన ముగ్గురు దుండగులు ఇనుపరాడ్లతో దాడి చేశారు. కారు ఢీకొట్టడం వల్ల గాయాలు అయినా తప్పుకుని నిఖిల్ లేచి పరిగెత్తి ఇంట్లోకి వెళ్లిపోయారు. తీవ్రగాయాలు కావడంతో నిఖిల్‌ను నంద్యాలలోని ఆసుపత్రికి తరలించారు. కారుతో ఢీకొట్టిన దృశ్యాలు రికార్డు కావడంతో పోలీసులు నిందితులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబం ధించి ఎవి సుబ్బారెడ్డితో పాటు ఆయనకుమారునిపై కేసు నమోదు చేశారు. మరోవైపు సచివాలయంలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్త, ఇంటెలిజెన్స్ ఏడీజీ కుమార్ విశ్వజిత్‌తో చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్ష నిర్వహించారు. పోలింగ్ అనంతరం జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ సీరియస్ కావడంతో ఈ సమీక్షను నిర్వహించారు. న్యూఢిల్లీలో ఎన్నికల కమిషన్‌కు వివరణ ఇవ్వడానికి రాష్ట్రంలో జరిగిన ఘటనపై చర్చిం చారు. ఎక్కడ లోపం జరిగిందన్న అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. తిరుపతిలోని పద్మావతి మహిళావిశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన ఘర్షణల్లో గాయపడి ఆసుపత్రిలో చేరిన చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుధవారం డిశ్చార్జి అయ్యారు. తనపై పథకం ప్రకారం దాడి చేశారని. ఉప ఎన్నికల కోసం తనను అంతమొందించాలని కుట్రపన్నా రని ఆయన ఆరోపించారు. తనపై కత్తితోను, సుత్తితోను దాడికి ప్రయత్నించారని, సుత్తి దెబ్బ తలపై కాకుండా భుజంపై తగలడంతో ప్రాణాపాయం తప్పిందని ఆయన అన్నారు. గన్‌మెన్ లేకపోతే తాను వారి దాడిలో చని పోయి ఉండేవాడనని నాని అన్నారు. కాగా తన భర్తపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ తిరువూరు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఉద్రిక్తత ఏర్పడింది. భారీగా మోహరించిన పోలీసులు 144 సెక్షన్ విధించి పరిస్థితిని చక్కదిద్దారు. నిడిజువ్విలో వైసీపీ అభ్యర్థి సుధీర్‌రెడ్డి, దేవగుడిలో బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని, కడపలో తెలుగుదేశం పార్టీకి చెందిన భూపేశ్‌రెడ్డిని గృహ నిర్బంధం చేశారు. కాగా వరుసగా జరుగుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని కడపలో అభ్యర్థులకు హైసెక్యూరిటీ కల్పించారు. ఆదినారాయణరెడ్డికి, భూపేష్‌రెడ్డికి, డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డికి 2 ప్లస్ 2 నుంచి 4 ప్లస్ 4కు భద్రత పెంచారు. రాష్ట్రంలో దాడులు జరుగుతుండడం చూడాలని, అల్లర్లకు కారణమైన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ నేతలు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, మాజీ మంత్రి పేర్నినానిలు డిజిపి హరీష్‌కుమార్ గుప్తను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏలూరు తూముకుంట వద్ద తెలుగుదేశం, వైసీపీ వర్గాలు బాహాబాహీకి దిగాయి. పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన వివాదం చివరకు ఘర్షణలకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మళ్లీ అక్కడ ఇరువర్గాలు చేరడంతో లాఠీ ఛార్జి చేసి ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.

# కోట చేరే రాజు ఎవరో?

>> అభివృద్ధి కొరవడిందని, ఆరాచకం పెరిగిందని అధికార పార్టీకి చరమగీతం పాడేందుకు వెల్లువలా ఓటర్లు తరలివచ్చారని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. అయితే ఓటర్లు మాత్రం ఎవరి పక్షాన నిలబడ్డారన్న విషయం తెలియకుండా గుంబనంగా పోలింగ్‌లో పాల్గొన్నారు, జగన్ పథకాల వల్ల ఎక్కువగా దిగువ స్థాయి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగింది. విద్యాదీవెన వంటి పథకాల ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు పోటెత్తాయి. వివిధ వృత్తిపనివారికి ప్రభుత్వం నుంచి నేరుగా డబ్బు వారి ఖాతాల్లో జమ అయ్యింది. ఈ పథకాల అమలుకు అధికార పార్టీ పెద్ద మొత్తంలో అప్పులు తీసుకువచ్చి కొనసాగించింది. ముఖ్యం గా వాలంటీర్ల వ్యవస్థతో 40 శాతం ప్రభుత్వ పాలన సాధారణ ప్రజల ఇంటి గుమ్మానికి వచ్చి చేరింది. దైనందిన పనులను వదిలిపెట్టి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే సామాన్యులు ఇంటిపట్టునే ఉండి వాలంటీర్ల సహకారంతో ప్రయోజనాలు పొందారు. దాదాపుగా ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తే మెజారిటీ కుటుంబాలు తమకు ప్రభుత్వ పథకాల వల్ల ఎంతో ప్రయోజనం కలిగిందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి సభలకు ప్రజలు వెల్లువెత్తారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్లలో ఏర్పాటుచేసి సభకు రికార్డు స్థాయిలో ప్రజలు హాజరయ్యారు. సభా ప్రాంగణంలోకి చేరుకునే పరిస్థితి లేకపోవడంతో చెన్నయ్ - కలకత్తా హైవేపై సుమారు నాలుగైదు కిలోమీటర్ల మేర లక్షలాది మంది ప్రజలు నిలబడి పోవలసి వచ్చింది.

ఇక ఈ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా చూసే ఉద్దేశ్యంతో తెలుగుదేశం, జనసేన, బిజేపీలు కూటమిగా ఏర్పడి రంగంలో దిగాయి. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరి విరామం లేకుండా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. యువతకు ఉద్యోగాలు రాకపోవడం, అభివృద్ధి కొరవడటం, రాజధాని ఏర్పాటుచేయలేకపోవడం, నాసిరకం మద్యం ఏరులై పారడం, ఇసుక మాఫియా ఆగడాలు పెరిగిపోవడం, రోడ్డు ఛిద్రమైపోవడం వంటి సమస్యలను ప్రధాన అజెండాగా ప్రజల వద్దకు వెళ్లారు. ఎన్నికల ముందు చంద్రబాబు అరెస్ట్ కావడంతో ప్రజల్లో సానుభూతి కొంత అనుకూలంగా మారిందని అంచనాలు వేశారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టం కొంత అధికారపార్టీకి వ్యతిరేక పవనాలు వీచేలా చేసింది. తమ భూములకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు ఇవ్వకుండా ప్రభుత్వం తన వద్ద పెట్టుకుని బ్యాంకుల నుంచి రుణాలు పొందుతుందని ప్రతిపక్షాలు హోరెత్తించాయి. దీనితో మధ్యతరగతి, సంపన్న వర్గాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. అదేవిధంగా రైతులపై కూడా ఈ ప్రభావం చూపించింది. ఈ వర్గాలు అధికారపార్టీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేశారని ప్రచారం జరుగుతోంది. ఇక పోలింగ్ నాడు ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దిగువ స్థాయి కుటుంబాలు, మహిళలు ఎక్కువగా పాల్గొన్నారు. వీరిలో అధిక శాతం మంది ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా డబ్బు వారి ఖాతాల్లో జమ అయి లబ్ధి పొందిన ఉన్నారు. ఇక మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా పెరిగిన ఓటింగ్‌లో ఎక్కువ మంది అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేశారని అంచనాలు వేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రేతర ప్రాంతల నుంచి, విదేశాల నుంచి వచ్చిన వారిలో మెజారిటీ ఓటర్లు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని భావిస్తున్నారు. మధ్యాహ్నం వరకు 30 నుంచి 35 శాతం ఓటింగ్ జరిగితే ఆ తరువాత ఒక్కసారిగా పోలింగ్ సరళి పెరుగుతూ వచ్చింది. ఆరు గంటలు దాటిన తరువాత 3,500 కేంద్రాల్లో ఓటింగ్ జరిగిందంటే ఆ ప్రభావం ఏమేరకు చూపుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల పోలింగ్ వరకు వేసుకున్న అంచనాలు పోలింగ్ తరువాత తారుమారు అయ్యాయి. వెల్లువెత్తిన సైలెంట్ ఓటింగ్ ఎవరికిపట్టం కడుతుందో, ఎవరిని ముంచుతుందో అన్న విషయంపై చర్చ జోరుగా సాగుతోంది.

# నేటి నుంచి ఎపి ఇపి సెట్ పరీక్షలు

>> రింగ్ కళాశాల్లో 2940మంది అభ్యర్థులు హాజరుకా నున్నారు. గుంటూరులోని మిట్టపల్లి, మలినేని, ప్రియదర్శిని, ఎన్నారై, ఆర్‌విఆర్‌జేసి, సెయింట్ మేరీస్, విజ్ఞాన్ లారా, కళ్ళం, కిట్స్, మలినేని పెరుమాళ్ళు ఇంజనీరింగ్ కళాశాలల్లో, ఆయాన్ డిజిటల్ చల్లావారిపాలెం, ఆర్‌వి ఇనిస్టిట్యూట్, ఆయాన్ డిజిటల్ పేరేచర్ల, బాలాజీ ఇన్ఫరే మ్రషన్, కేంద్రాల్లో మొత్తం 25,595మంది పరీక్షలకు హాజరుకానున్నారు. నరసరావుపేట లోని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల, తిరుమల ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాల్లో 9625మంది పరీక్షలకు హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 142పరీక్షా కేంద్రాల ద్వారా పరీక్షలు జరగనున్నాయి.

ఆయా తేదీల్లో ఉదయం 9నుంచి 11గంటల వరకు ఉదయం షిఫ్ట్‌లోను, మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు మధ్యాహ్నం షిఫ్ట్‌లో ఈ పరీక్షలు జరగను న్నాయి. అభ్యర్థులు పరీక్షలు ప్రారంభానికి అర్థగంట ముందుగానే ఆయా కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 592386
2nd Prize Rs.7000/- 15121
3rd Prize Rs.3500/-
02582 06091 06423 24852 25672
32380 56182 56914 76512 95486
4th Prize Rs.200/-
1959 3834 4014 4605 6107 7859 8258
8912 9016 9812
5th Prize Rs.100/-
1615 3505 4118 6726 7608 8630 8839
9687 9701 9726
6th Prize Rs.50/-
0501 1614 2635 4055 5453 7045 9208
0551 1706 2732 4127 5503 7204 9289
0562 1716 2794 4267 5539 7532 9337
0621 1850 2819 4556 5620 7548 9424
0681 1866 2915 4641 5741 7604 9491
0696 1876 3175 4672 5797 7688 9714
0703 2018 3232 4685 5858 7981 9722
0712 2050 3265 4863 5889 8245 9763
0801 2130 3292 5136 6039 8549 9775
1278 2167 3376 5225 6123 8606 9911
1424 2250 3513 5286 6308 8643
1477 2382 3766 5326 6559 8813
1479 2409 3800 5364 6581 8815
1537 2535 3841 5369 6696 8847
1538 2547 3856 5423 6704 8980

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 267694
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00879 02166 03826 09205 22169
46159 65784 67732 78383 86527
4th Prize Rs.200/-
1497 1687 1836 3538 4281 4814 6326
6800 8075 8527
5th Prize Rs.100/-
0559 0854 1614 2790 3963 5339 5817
6844 7657 8340
6th Prize Rs.50/-
0211 1970 3693 5189 6517 8227 9307
0525 2208 3803 5245 6659 8234 9370
0551 2327 3835 5286 6890 8252 9476
0609 2473 3863 5314 6906 8315 9511
0751 2829 3931 5322 6920 8336 9537
0843 2891 3989 5374 7071 8421 9590
0935 3036 4064 5380 7125 8432 9608
1014 3218 4187 5396 7333 8436 9691
1027 3278 4303 5420 7421 8505 9866
1046 3298 4341 5544 7438 8632 9929
1078 3299 4364 6037 7682 8643
1219 3338 4589 6065 7696 8860
1276 3345 4734 6121 7698 8904
1886 3412 4804 6219 7742 8960
1965 3428 4986 6437 7866 9061

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 883955
2nd Prize Rs.7000/- 15522
3rd Prize Rs.3500/-
08428 22866 31853 46530 47478
53508 62568 85179 89889 94875
4th Prize Rs.200/-
0834 0995 2723 3182 3340 4984 5710
6501 8063 9245
5th Prize Rs.100/-
0296 1122 1220 1934 2006 2491 3050
5346 5493 6083
6th Prize Rs.50/-
0030 0906 2704 4199 6013 7510 8722
0110 0986 2791 4301 6031 7554 8796
0182 0998 2960 4388 6185 7614 8864
0208 1035 2968 4568 6320 7682 8889
0249 1194 3205 4650 6322 7731 8971
0318 1739 3313 4656 6386 7763 9363
0387 1781 3327 4817 6417 7911 9416
0441 2008 3359 5030 6500 8075 9423
0451 2350 3403 5155 6723 8147 9508
0518 2406 3445 5168 6896 8347 9966
0615 2460 3587 5315 7083 8361
0663 2477 3638 5449 7101 8368
0816 2618 3674 5600 7130 8499
0843 2622 3781 5712 7332 8528
0851 2657 3903 5771 7337 8635

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 124451
2nd Prize Rs.7000/- 43022
3rd Prize Rs.3500/-
10736 13894 19036 22321 26430
36193 39263 55633 91475 97185
4th Prize Rs.200/-
3199 4096 4455 4567 4587 4707 6677
7740 8673 9409
5th Prize Rs.100/-
0043 1723 3728 4014 5566 6381 7004
7055 7134 8290
6th Prize Rs.50/-
0016 1826 3652 4819 5881 7574 9080
0219 1877 3702 4824 5944 7812 9135
0371 1889 3722 4850 5957 8208 9174
0684 2056 3740 4851 5958 8220 9181
1042 2155 3827 5049 5996 8251 9228
1134 2237 4034 5058 6108 8334 9332
1317 2331 4349 5097 6155 8602 9378
1347 2484 4454 5130 6158 8609 9478
1351 2492 4463 5285 6420 8755 9770
1361 2499 4503 5320 6480 8760 9911
1415 2565 4514 5417 6781 8803
1447 2844 4528 5568 6986 8814
1506 3149 4606 5642 7016 8837
1708 3605 4672 5671 7191 8970
1716 3622 4699 5707 7547 8987

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 948163
2nd Prize Rs.7000/- 30667
3rd Prize Rs.3500/-
00413 39264 50474 50726 51008
61475 66612 81184 84842 98635
4th Prize Rs.200/-
0429 0581 0759 0807 2056 3943 4028
5969 6481 9913
5th Prize Rs.100/-
0085 3594 3791 4739 5376 5641 6522
7042 9092 9602
6th Prize Rs.50/-
0242 2136 3087 4262 5499 7150 9006
0388 2213 3285 4285 5542 7160 9062
0536 2216 3342 4321 5704 7170 9079
0605 2239 3349 4358 5778 7242 9108
0706 2277 3354 4446 5882 7245 9149
0926 2287 3434 4481 5898 7454 9210
1058 2318 3857 4507 6035 7745 9534
1071 2341 3871 4777 6069 7925 9561
1247 2410 3913 4907 6287 8029 9815
1456 2471 3950 5060 6476 8143 9879
1457 2716 3981 5080 7002 8185
1643 2794 4007 5133 7030 8494
1785 2973 4030 5174 7110 8515
1891 3015 4211 5180 7131 8834
2072 3033 4216 5384 7140 8868

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 719418
2nd Prize Rs.7000/- 51235
3rd Prize Rs.3500/-
12117 13039 23167 45209 48915
64058 67545 76121 79378 92640
4th Prize Rs.200/-
0017 0056 0418 0425 6182 6904 8052
8056 8256 8601
5th Prize Rs.100/-
0487 1371 1580 1670 2935 3596 4488
5335 5455 9392
6th Prize Rs.50/-
0155 1627 2676 4758 6538 7644 8772
0211 1640 2770 4763 6542 7677 8907
0331 1650 3019 4828 6571 7818 9537
0479 1710 3043 4931 6580 7829 9586
0490 1804 3195 4982 6651 7834 9613
0495 1814 3302 5101 6699 7858 9623
0581 1834 3383 5346 6885 7992 9744
0724 2003 3568 5510 6921 8079 9825
0743 2133 3741 5772 6922 8097 9856
0759 2270 3910 5962 6940 8200 9909
0786 2297 4038 6148 7159 8241
0827 2356 4077 6212 7361 8402
0981 2441 4115 6429 7410 8486
1309 2533 4256 6478 7470 8542
1510 2670 4404 6516 7641 8627

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 353627
2nd Prize Rs.7000/- 23660
3rd Prize Rs.3500/-
00198 06545 21835 36339 42210
45714 54260 72556 87941 95213
4th Prize Rs.200/-
0776 1658 1881 2271 3098 3658 4677
5286 5535 7923
5th Prize Rs.100/-
0158 0177 0407 0443 0451 2490 4799
6811 6955 7449
6th Prize Rs.50/-
0161 1727 2855 3696 5278 7210 9226
0222 1822 2871 3861 5449 7437 9269
0226 1957 2909 3944 5512 7494 9339
0236 2045 2917 4068 5727 7536 9347
0445 2055 3004 4424 5921 7633 9442
0471 2161 3039 4472 6000 7888 9655
0556 2425 3061 4687 6233 7972 9740
0667 2433 3091 4703 6432 8003 9843
0694 2461 3105 4712 6606 8048 9854
0732 2485 3300 4802 6611 8049 9983
0903 2511 3510 4849 6630 8064
1078 2655 3574 5006 6655 8068
1161 2765 3614 5061 6676 8505
1425 2803 3651 5089 6828 8527
1521 2823 3680 5227 6994 8587

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 468738
2nd Prize Rs.7000/- 43393
3rd Prize Rs.3500/-
09257 13719 52531 56153 56607
60767 63855 75198 78376 95181
4th Prize Rs.200/-
0026 0274 0582 1171 1255 2907 5908
8459 8905 9302
5th Prize Rs.100/-
0329 1167 1247 1769 2035 3864 6133
6406 9118 9988
6th Prize Rs.50/-
0172 1602 3576 5330 6526 7754 9006
0392 1796 3678 5345 6554 7842 9196
0426 1966 3732 5401 6570 7865 9238
0448 2083 3763 5534 6716 7956 9386
0479 2235 3880 5584 6781 7973 9575
0546 2262 4301 5661 6929 8059 9685
0699 2385 4385 5668 6943 8235 9697
0790 2651 4412 5841 6970 8273 9745
0795 2695 4449 5854 7193 8691 9756
0843 2761 4577 6003 7238 8807 9821
1009 2940 4638 6011 7376 8808
1095 3119 4645 6119 7527 8848
1470 3140 4669 6205 7544 8884
1475 3251 4789 6476 7733 8914
1508 3392 4885 6521 7737 8985

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 653169
2nd Prize Rs.7000/- 62940
3rd Prize Rs.3500/-
00565 10295 17230 24329 29545
40738 49306 62752 66277 72663
4th Prize Rs.200/-
0393 1790 3865 4024 4361 4370 5832
6339 6777 8390
5th Prize Rs.100/-
0466 1047 1201 1264 1789 2754 4163
7416 7893 8603
6th Prize Rs.50/-
0109 1185 3227 5007 6816 7860 9291
0136 1433 3318 5102 6919 8049 9497
0173 1490 3415 5112 6971 8092 9507
0203 1599 3518 5368 7047 8124 9648
0220 1614 3634 5450 7164 8197 9699
0307 1748 3759 5482 7200 8436 9761
0398 1764 3826 5640 7266 8526 9810
0507 2329 3969 5876 7570 8676 9908
0537 2352 4044 5949 7632 8707 9934
0656 2387 4105 6067 7714 8756 9953
0739 2400 4133 6185 7743 8975
0895 2569 4142 6234 7806 8988
0976 2659 4178 6644 7813 9205
1085 3060 4300 6677 7822 9221
1181 3084 4946 6695 7851 9248

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 265154
2nd Prize Rs.7000/- 12522
3rd Prize Rs.3500/-
09044 11953 14080 15601 17529
23617 25019 43433 83288 89092
4th Prize Rs.200/-
0832 1042 2292 3523 4782 5883 6603
6833 9609 9649
5th Prize Rs.100/-
0934 1003 1677 3259 4122 6112 6419
7654 9669 9803
6th Prize Rs.50/-
0130 1282 2879 4003 5734 7458 8950
0152 1351 2891 4008 5788 7502 9066
0481 1353 3096 4056 5803 7504 9076
0605 1399 3126 4119 5854 7630 9237
0721 1491 3141 4549 6060 7646 9321
0751 1589 3154 4551 6090 7741 9509
0760 1839 3156 4723 6671 7840 9673
0866 1863 3169 4838 6832 7943 9822
0920 1969 3179 4866 7030 7964 9904
0936 2095 3389 4955 7041 8061 9994
0980 2227 3514 5162 7139 8217
1059 2346 3530 5172 7298 8276
1171 2805 3791 5639 7325 8609
1174 2829 3834 5681 7420 8760
1280 2873 3899 5729 7427 8905

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 735812
2nd Prize Rs.7000/- 37841
3rd Prize Rs.3500/-
16489 25391 33565 41298 52851
53408 69274 71627 83699 94556
4th Prize Rs.200/-
0129 1015 1198 1204 2596 3319 5875
6114 8933 9710
5th Prize Rs.100/-
0000 1111 3127 3551 5966 6341 6901
7953 8371 9382
6th Prize Rs.50/-
0028 1293 2992 5154 6275 7691 8987
0105 1401 3117 5268 6315 7774 9082
0206 1625 3204 5287 6358 7779 9335
0295 1699 3294 5300 6520 7781 9373
0313 1725 3794 5496 6576 7811 9520
0406 1760 4032 5640 6577 7837 9600
0420 1799 4034 5706 6748 7908 9675
0526 1885 4285 5774 6805 8006 9832
0628 1934 4562 5927 6841 8198 9876
0662 2044 4567 6034 6897 8228 9903
0928 2166 4667 6101 7018 8542
0950 2231 4737 6121 7158 8548
1032 2354 4999 6128 7171 8556
1078 2362 5094 6142 7238 8682
1167 2393 5114 6214 7277 8953

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 523973
2nd Prize Rs.7000/- 82739
3rd Prize Rs.3500/-
19469 29354 35597 41587 59782
64321 74538 79804 88245 93930
4th Prize Rs.200/-
0772 1528 2409 3174 4453 4532 5428
7838 8585 8837
5th Prize Rs.100/-
0522 1258 4380 4553 4738 6827 8991
9109 9522 9561
6th Prize Rs.50/-
0032 1326 2567 4008 5698 7839 9249
0134 1456 2573 4189 6245 7906 9258
0145 1463 2607 4410 6267 8080 9490
0198 1552 2627 4414 6286 8104 9493
0232 1613 2646 4470 6758 8133 9604
0311 1817 2711 4599 6819 8143 9612
0354 1901 2829 4609 7055 8153 9738
0508 1910 2895 4903 7123 8205 9837
0629 1925 3157 5028 7183 8339 9923
0707 1969 3267 5085 7369 8513 9970
0861 2064 3284 5137 7456 8672
0868 2268 3444 5212 7532 8721
0882 2317 3703 5241 7637 8754
0950 2332 3715 5359 7789 8810
1209 2556 3846 5527 7792 8945



లక్నోలో బుధవారం మీడియా సమావేశానంతరం అభివాదం చేస్తున్న ఖర్గే, అఖిలేష్ తదితరులు

# 81.86% పోలింగ్

>> లన్నీ 350 స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచామన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత కల్పించామన్నారు. అభ్య ర్థులకు చెందిన వ్యక్తి కూడా అక్కడ కాపలా ఉండవచ్చునన్నారు. పోలింగ్ కొన్ని చోట్ల ఆలస్యమైందన్నారు. అబ్జర్వర్లంతా పరిశీలన చేసారన్నారు. రీపోలింగ్‌పై ఏమీ చెప్పలేదని సీఈవో వివరించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందని మీనా తెలిపారు. గత ఎన్నికల కన్నా ఒక శాతం పోస్టల్ బ్యాలెట్లు అధికంగా వచ్చాయన్నారు. ఈ పర్యాయం అసెంబ్లీతో పోలిస్తే పార్లమెంటుకు 227 ఓట్లు అధికంగా నమోదయ్యాయన్నారు. 2014లో 78.41శాతం, 2019లో 79.77శాతం నమోదైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం, అత్యల్పంగా తిరుపతిలో 63.32 శాతం నమోదైనట్లు వివరించారు. తిరుపతిలో బోగస్ ఓట్లు తొలిగించినందువలన అక్కడ ఓటింగ్ శాతం తగ్గిందన్నారు. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06శాతం, అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో తెలిపారు. తుది ధృవీకరణను అనుసరించి జిల్లా వారిగా అరకులో 73.68శాతం, శ్రీకాకుళం 74.43 శాతం, విజయనగరం 81.50 శాతం. విశాఖ 71.11శాతం. అనకాపల్లి 82.03శాతం, కాకినాడ 8.30శాతం. అమలాపురం 83.85 శాతం, రాజమండ్రి 80.93శాతం, నర్సాపురం 82.59 శాతం. ఏలూరు 83.63శాతం, కృష్ణాజిల్లా (మచిలీపట్టణం) 84.05శాతం, ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ), 79.ప37శాతం. గుంటూరు 78.81శాతం, నర్సరావుపేట 85.65 శాతం. బాపట్ల 85.48శాతం, ఒంగోలు 87.06 శాతం. నంద్యాల 80.61శాతం, కర్నూలు 76.80శాతం, అనంతపురం 80.51 శాతం, హిందుపురం 84.70. కడప 79.57శాతం. నెల్లూరు 79.05శాతం, తిరుపతి 79.10శాతం, రాజంపేట 79.09శాతం, చిత్తూరు 85.77శాతం పోలింగ్ నమోదైనట్లు వివరించారు.

# అర్జెంటుగా రండి

>> సమన్లు జారీ చేసింది. వీరిద్దరు వ్యక్తిగతంగా గురువారం నాటికి ఢిల్లీ వచ్చిన ఎన్నికల సంఘానికి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పోలింగ్ అనంతరం తాడిపత్రి, తిరుపతి, చంద్రగిరి పల్నాడు జిల్లా మాచర్ల, కారంపూడి, అనంతపురం జిల్లా తాడిపత్రి తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నాయి. ఆయా ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్ఏ పిన్నెల్లి రామరామకృష్ణారెడ్డిని గృహ నిర్భందంలో ఉంచారు. మంత్రి అంబటి రాంబాబు, తెనాలి ఎంఎల్ఏ అన్నాబత్తుల తదితరలను పోలీసులు గృహనిర్భందంలో ఉంచారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగినట్లు టీడీపీ ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో పలు చోట్ల టీడీపీ, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల నడుమ కవ్వింపులు, ప్రతి కవ్వింపులు జరుగుతున్నాయి, ఘర్షణలు ముదురుతున్నాయి. టీడీపీ, వైకాంగ్రెస్‌పార్టీలు ఈ ఘటనలపై ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం, వైకాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి సమన్లు జారీ చేసింది.

# జెసి ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర అస్వస్థత

## హైదరాబాద్‌లో చికిత్స

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో :** టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తాడిపత్రి పట్టణంలో టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్తితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీసులు ప్రయోగించిన బాష్పవాయువుతో జెసి ప్రభా కర్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జెసి ప్రభాకర్‌రెడ్డిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కాంచన ఆసుపత్రికి తరలించిన బంధువులు, సికింద్రాబాద్‌లోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# రెండు ప్రమాదాల్లో నలుగురు మృతి

>> ట్రాక్టర్ వెళ్తుండగా వెనుక అట్ట డబ్బాల లోడ్ లారీ దాని వెనుక కట్టెల లోడ్ లారీ వెళ్తుంది. ఈ క్రమంలో వెనుక వెళ్తున్న కట్టెల లోడ్డు లారీ అదుపు తప్పి ముందు వెళ్తున్న అట్టె డబ్బల లారీపై వెళ్ళడంతో ఈ ప్రమాదం జరిగింది. కట్టెల లోడ్డు లారీ వేగంగా వచ్చి ముందు వెళ్తున్న అట్టల డబ్బా లారీని ఢీకొనడంతో ఆ లారీ దానికి ముందు గడ్డి వేసుకొని వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో గడ్డి లోడ్డుతో పాటు ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు బంగారుపాళ్యం మండలం కీరమంద గ్రామంకు చెందినట్లు సమాచారం. ట్రాక్టర్‌తో పాటు రెండు లారీల్లో భారీగా లోడ్ వుండటంతో లారీల్లో వున్న అట్టె పెట్టలు, కట్టెలు, ట్రాక్టర్‌లో వున్న గడ్డి చెల్లాచెదురు అయ్యింది. వీటి మధ్యలో ఎవరైనా పడిపోయారనే విషయం తెలియకపోవడంతో పోలీసులు కట్టెలు, అట్టె బాక్సులు తొలగించి గాలింపు చర్యలు చేపట్టారు. మొగిలి వద్ద ఒకేసారి మూడు వాహనాలు ఢీకొనడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది ఏర్పడటంతో పలమనేరు డిఎస్పీ రఘువీర్, బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్యలు సంఘటనా స్థలం చేరుకొని మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే పనిలో నిమగ్నం అయ్యారు. చిత్తూరు రూరల్ మండలం ఎన్ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై ఎస్ఐ సుబ్బమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నా స్నేహితుల్లో ఎక్కువ మంది ముస్లింలే..

>> లో నిరర్థకరోజు అన్నారు. అధికసంతానం అంటే ఇక ముస్లింనే అన్నట్లు భావించాలా అని ప్రశ్నించారు. ఎక్కడైతేపేదరికం ఉందో అక్కడ అధిక సంతానం కూడా ఉంటుందని, వారి సామాజికవర్గం ఏదైనాకాని అదే బాధఉంటుందని, అంతేకానీ హిందూ ముస్లింలను వేరుచేసినట్లు భావిం చరాదన్నారు. గోద్రా అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను ముస్లిం సామాజికవర్గంలో తన శతృవులే దిగజా ర్చారని మోడీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ముస్లింలు మీకు ఓటువేస్తారా అన్న అంశంపైనా స్పందించిన మోడీ భారత ప్రజలు తనకు ఓటువేసి గెలిపిస్తారనిచెప్పారు. ఇప్పటికీ నాకుముస్లింలలో అనేకమంది స్నేహితులున్నారని, గోద్రాఅల్లర్లతోనే నా ప్రతిష్టకు మచ్చతెచ్చారని మోడీ చెప్పారు. ఎప్పుడైతే హిందూ ముస్లిం అంటూ వేరుచేసి మాట్లాడతానో అదే నా ప్రజాజీవితంలో చివరిరోజు అవుతుందని మోడీ అన్నారు.

# తాడిపత్రిలో 144 సెక్షన్

>> చల్లబడింది. పట్టణాన్ని పోలీసులు జల్లడ పడుతుండటంతో అల్లరి మూకలు కనుమరుగయ్యాయి. పట్టణంలో 144 సెక్షన్‌ను తూచా తప్పకుండా అమలు చేయాలనే ఆదేశాల మేరకు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రవేశ మార్గాల్లో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతిస్తున్నారు. ఘర్షణకు కారణమైన ప్రధాన పార్టీల నాయకుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సంఘటనలు చోటు చేసుకున్న పట్టణ ప్రధాన ప్రదేశాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకొని కఠిన ఆంక్షలు విధించారు. క్రమంగా ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

# సిసోడియా రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో ఏడాదికి పైగా వున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోమారు పొడిగించింది. సిసోడియా రిమాండు గడువు బుధవారంతో ముగియడంతో వర్చువల్‌గా ఆయనను సిబిఐ ప్రత్యే క కోర్టు న్యాయమూర్తి కావెరి బవేజ ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఈడీ అధికారుల తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు సిసోడియాకు బెయి ల్ ఇవ్వరాదని కోరారు. లిక్కర్ స్కాంలో సిసోడియా కీలక నిందితుడని వారు వాదించారు అయితే ఈ వాదనలను సిసోడియా తరపు న్యాయవాది ఖండించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి సిసోడియా రిమాండును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడుగా వున్న అరుణ్ పిళ్లై చేసి న అప్పీల్ ఆధారంగా ఢిల్లీ హైకోర్టు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా సిసోడియాపై వున్న అభియోగాలకు సంబంధించిన వాదనలు వాయిదా పడింది.

## వారం - వర్జ్యం

తేది : 16-05-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.6.23, మఖ సా.6.13.
వర్జ్యం రా.3.14-5.03,
దు.ఉ.10.03-10.55, 2) మ.3.13-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఋణ యత్నాలు కలిసి వస్తాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృషభం :** విదేశీ యత్నాలు అనుకూల దిశలో పయనిస్తాయి. దూరప్రాంతంలో ఉన్న బంధువులతో ఫోన్ సంభాషణలు సాగిస్తారు.

**మిథునం:** శుభకార్యప్రయత్నాలు సానుకూల పడతాయి. అకౌంట్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**కర్కాటకం :** విదేశీయానాలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**సింహం :** అతికష్టం మీద చేపట్టిన కార్యక్రమాలు పూర్తి చేస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** భూ వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ఉద్యోగానికై చేసే దరఖాస్తులు లాభిస్తాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఉద్దేశ్యపూర్వకంగానే స్పెక్యులేషన్కు దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పెరుగుతుంది. పెద్ద పెద్ద వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** ఋణ యత్నాలు కలిసి వస్తాయి. వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**మకరం :** చేపట్టిన నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. వృత్తిలో వృద్ధి ఉంటుంది.

**కుంభం :** దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నూతన అంశాలను పరిగణలోనికి తీసుకుంటారు.

**మీనం :** కుటుంబంలోని సర్దుబాట్లను వెనువెంటనే చేయాలని నిర్ణయించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చిలకలూరిపేట బస్సు ప్రమాదంపై సిఎం జగన్ దిగ్భ్రాంతి



**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లాలోని చిలకలూరుపేట సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఆరుగురు మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని చెప్పు కొచ్చారు. బాధిత కుటుంబాలకు సహాయంగా నిలుస్తామన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిలకలూరిపేట సమీపంలోని పసుమర్రులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓటు హక్కును వినియోగించుకుని హైదరాబాద్‌కి ప్రైవేట్ బస్సులో తిరిగి వెళ్తున్న సమయంలో టిప్పర్ ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. చిలకలూరిపేట బస్సు ప్రమాద ఘటనలో మృతి చెందిన ఆరో వ్యక్తిని పోలీసులు గుర్తించారు. గొనెశపూడికి చెందిన శీనుగా గుర్తించారు. బస్సు డ్రైవర్ సీటు వెనుకున్న బెర్తులో శ్రీను పడుకున్నాడు..శ్రీను బంధువులకు సమాచారం అందించిన పోలీసులు.. ఇప్పటి వరకు బస్సు ప్రమాదంలో మరణించిన వారి పూర్తి వివరాలను పోలీసులు సేకరించి..వారి వారి బంధువులను సమాచారం అందించారు. 1.ఉప్పుగుండూరి కాశీ, 2.ఉప్పుగుండూరి లక్ష్మీ, 3.ముప్పురాజు ఖ్యాతి సాయి శ్రీ, 4. శీను,
5.అంజి (బస్ డ్రైవర్), 6.హారిసింగ్(టిప్పర్ డ్రైవర్) కాగా ఈ బస్సు క్లీనర్ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కొల్హాపూర్, షిరిడీలకు నేడు చంద్రబాబు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు గురువారం మహారాష్ట్రలోని కొల్హాపూర్,షిరిడికి వెళ్ళనున్నారు. కొల్హాపూర్‌లో ఆయన శ్రీమహాలక్ష్మి ఆలయాన్ని సందర్శిస్తారు. అక్కడ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నానికి షిరిడికి వెళ్తారు.అక్కడ సాయిబాబును దర్శించుకుని ప్రార్ధనలు చేసారు. సార్వత్రిక ఎన్నికలు పూర్తయి, కౌంటింగ్ ఇంచుమించు మరో పక్షం రోజులు వ్యవధి ఉంది.

దీంతో రాజకీయ కార్యకలపాలకు దూరంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలో పాల్గొనే దిశలో కార్యచరణ రూపొందించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన కొల్హాపూర్, షిరిడీ వెళ్తున్నారు.

ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల1వ తేది వరకు విదేశీపర్యటనకు వెళ్తున్నారు.

# టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఇడి చార్జిషీట్ దాఖలు?

## - తెరపైకి మనీ లాండరింగ్ కేసు



**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన టిడిపి నేత, మున్సిపల్ చైర్మన్‌పై ఈడి ఉక్కుపాతం మోపింది. బిఎస్-4 వాహనాల మనీ లాండరింగ్ స్కామ్ కేసులో జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఈడి ఛార్జ్ షీట్‌ఫైల్ చేసినట్లు సమాచారం. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని డైరెక్టరేట్ ఎన్‌ఫోర్స్ మెంట్, మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని నిబంధనల ప్రకారం విశాఖపట్నం లోని ప్రత్యేక కోర్టులో ఈ కేసుకు సంబంధించి 17 మంది నింధితులు, సంస్థలపై ప్రాసిక్యూషన్ ఫిర్యాదును దాఖలు చేసింది. బిఎస్-4 నిబంధనలకు అనుగుణంగా లేని వాహనాలను ఏప్రిల్ 1, 2017 నుంచి భారతదేశంలో విక్రయించరాదని, రిజిస్ట్రేషన్ చేయకూడదని 2017లో సుప్రీం కోర్టు ఆదేశించినట్లు తెలియవచ్చింది. అయినప్పటికీ జెసి ప్రభాకర్‌రెడ్డి సి.గోపాల్‌రెడ్డితోపాటు పలువురు వ్యక్తులు అశోక్ లేలాండ్ లిమిటెడ్ నుంచి బిఎస్-3 వాహనాలను జటాధార ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, సి.గోపాల్ రెడ్డి అండ్ కో పేరుతో భారీ తగ్గింపుతో కొనుగోలు చేసి, మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాల ఆధారంగా బిఎస్-4 వాహనాలుగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇసి చార్జ్‌షీట్‌లో పేర్కొంది. అక్రమ రిజిస్ట్రేషన్లలో ఎక్కువ భాగం నాగాలాండ్‌లో జరుగగా, కొన్ని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరిగాయని తెలిపింది. జటాధార ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట 50 వాహనాలు, సి.గోపాల్‌రెడ్డి పేరిట 104 వాహనాలు రిజిస్టర్ అయినట్లు ఈడి విచారణలో తేలింది. ఈ వాహనాల్లో చాలా వరకు వాటిని బిఎస్-4 వాహనాలుగా ఉపయోగించడం ద్వారా వారి రవాణా వ్యాపారంలో వారు మరింత ఉపయోగించుకున్నారు. అలాంటి కొన్ని వాహనాలను బిఎస్-4 వాహనాలుగా చూపి విక్రయించారు. అని ఆరోపణలు ఉన్నాయి. ఈ వాహనాలను సొంతం చేయడం, నడపడం, విక్రయించడం ద్వారా 38 కోట్ల రూపాయలు ఆర్జించారని చార్జ్ షీట్‌లో పేర్కొన్నట్లు సమాచారం. ఈడి అంతకు ముందు, జెసి ప్రభాకర్‌రెడ్డి, సి.గోపాల్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు చెందిన 68 కోట్ల చరాస్తులు, 28.6 కోట్ల రూపాయల స్థిరాస్తులను ఇడి అటాచ్ చేసింది అని తెలియ వచ్చింది. ఎన్నికల నేపథ్యంలో తాడిపత్రిలో మంగళవారం టిడిపి, వైసీపీ వర్గాలు రాళ్ల రువ్వుకోవటం, పోలీసులు భాష్పవాయువు ఉపయోగించడం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ఆ స్వస్థతకు గురైన జెసి ప్రభాకర్‌రెడ్డి అస్వస్థతకు గురైన జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈడి జెసి ప్రభాకర్‌రెడ్డిపై చార్జ షీట్ దాఖలు చేయడం చర్చనీయాంశం

# విశాఖలో 22,23 తేదీల్లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాలు

**విజయవాడ, మే 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ నెల 22,23 తేదీల్లో విశాఖపట్నంలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి (ఏపి స్టేట్ బయో డైవర్సిటీ బోర్డ్) సభ్య కార్యదర్శి బివిఏ కృష్ణ మూర్తి తెలియజేశారు. విశాఖపట్నం ఆంధ్ర విశ్వ కళా పరిషత్ జూబ్లి ఆడిటోరియంలో ఈ అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ జాతీయ స్థాయి వేడుకలను "ప్రణాళికలో భాగం అవ్వండి" ( బి పార్ట్ ఆఫ్ ది ప్లాన్) అనే నినాదంతో నిర్వహించ నున్నట్టు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో జీవ వైవిధ్యం ఆవశ్యకత దాని పరిరక్షణకు మానవాళి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు వంటి అంశాలపై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అంతేగాక అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర బయో డైవర్సిటీ బోర్డు ఆధ్వర్యంలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిల ఆవశ్యకతపై ప్రజల్లో ముఖ్యంగా యువత విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు, బయో డైవర్సిటీ కన్సర్వేషన్ అవార్డులను అందించడం జరుగుతుందని ఎపి బయో డైవర్సిటీ బోర్డు సభ్య కార్యదర్శి కృష్ణ మూర్తి తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గం.ల నుండి విశాఖ పట్నం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల పారులో 9-10 తరగతుల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. జీవ వైవిధ్యానికి సంబంధించి కొంత సంక్షిప్త సమాచారం. భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవనశైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కి పోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బ తింటోంది. ఎన్నో జీవజాతులు అంతరించి పోతున్నాయి. ఇది వరకు ప్రతి ఇంటిలో పిచ్చుకలు ఉండేవి. రాను రాను అవి కనుమరు గైపోతున్నాయి. ప్రపంచంలోని 12మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు మన దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం కొన్ని దశాబ్ధాల్లో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు కనుమరుగై పోయాయి. విస్తారంగా ఉన్న ఫచ్చిక బయళ్ళను మన జీవన శైలితో రూపు మాపేశాము. సముద్రతీరాలను అతలా కుతలం చేసేశాము. ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాల్లోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు. వ్యవసాయంలో రసాయనికి ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేసింది. దీంతో మన నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వచ్చింది.మన దేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) ఎక్కడున్నారో అక్కడ జీవవైవిధ్యం ఎక్కువగానూ, పదిలంగానూ అక్కడే జీవ వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాల్లోనే అధికం, ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. వీటిని రూపొందించే ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యుమార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏజీవ జాతుల్లో నూ ప్రవేశ పెట్టకూడదు. తొందరపడితే ప్రస్తుతం మనుగడలోని జీవజాతికే ప్రమాదం వాటిల్లుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మనం జీవ వైవిధ్యాన్ని కాపాడు కోవాలంటే మన జీవనశైలిని మార్చుకోవాలి. రసాయన కాలుష్యాన్ని అరికట్టి భూతాపాన్ని తగించాలి. జంతువుల్ని మొక్కల్ని పరిరక్షించు కోవాలి. చాలా మంది జంతువుల చర్మాలతో చేసే వస్తువుల్ని వాడుతుంటారు. దీన్ని మానుకోవాలి. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.

# ఉపాధ్యాయులకు బిఐఎస్ శిక్షణ కార్యక్రమం



**విజయవాడ, మే 15, ప్రభాత'వార్త' :** విజ్ఞాన శాస్త్రాన్ని ప్రమాణాల ద్వారా నేర్చుకోవడంపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని విశాఖ పట్నంలో మొదలుపెట్టి ఆంధ్రరాష్ట్ర మంతటా కొనసాగిస్తామని ఏపి రాష్ట్ర బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మిస్టరీ ఆఫ్ కన్స్యూమర్స్ స్టేట్ ఆఫీస్ విజయవాడ కార్యాలయం అధికారులు బుధవారం తెలిపారు. నాణ్యమైన వస్తువుల వినియోగంపై అవగాహనా సదస్సులుంటాయన్నారు. నేషనల్ స్టాండర్డ్స్ బాడీగా దేశంలోనాణ్యమైన పర్యావరణ వ్యవస్తను పెంపొందించడానికి అనేక విధులు, సేవలందిస్తున్న బిఐఎస్ కార్యకలాపాల్లో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాల సూత్రీకరణ, అనుగుణ్యత అంచనా పథకాలు (ఉత్పత్తి ధృవీకరణ, సిస్టంస్ సర్టిఫికేషన్, రిజిస్ట్రేషన్ మరియు హాల్‌మార్కింగ్) పరీక్ష మరియు శిక్షణనిస్తున్నామన్నారు. విజయవాడ బిఐఎస్ 277 ప్రభుత్వ పాఠశాలల్లో స్టాండర్డ్స్ క్లబ్‌నుస్థాపించిందన్నారు. ఈ సందర్భంగా విశాఖలోనిర్వహించిన కార్యక్రమంలో 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ జోన్ 1 బి విజయభాస్కర్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బిఐఎస్ అధికారులను ప్రశంసించారు.

కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ భావనారాయణ,

తదితరులు పాల్గొని మీడియాకు వివరాలందించారు. ఈ సందర్భంగా వారు ఐఎస్ఐ మార్క్ చేయబడ్డ వస్తువులు, హాల్‌మార్చ్ చేయబడ్డ బంగారు ఆభరణాల ధృవీకరణకోసం బిఐఎస్ కేర్ యాప్‌ను వినియోగించాలని కోరారు.

# గురుకుల కళాశాలల్లో ప్రవేశానికి 20 నుంచి 23 వరకు కౌన్సెలింగ్

**గుంటూరు విద్య, మే 15,ప్రభాతవార్త :** ఏపి గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు,జూనియర్,డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలను కార్యదర్శి నరసింహారావుతో కలసి కమీషనర్ సురేష్‌కుమార్ విడుదల చేశారు. ఎంపికైన విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.ప్రవేశ పరీక్షలో పొందిన మార్కులు,రిజర్వేషన్, పాఠశాల ప్రాధాన్యత ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 38సాధారణ, 12మైనార్టీ పాఠశాలల్లో 5వ తరగతిలో 3,195సీట్లు ఉండగా,6నుంచి 8వ తరగతి వరకు ఖాళీగా ఉన్న 575సీట్లలో ప్రవేశాలు కల్పించనున్నారు.మూడు మైనార్టీ,ఏడు సాధారణ జూనియర్ కళాశాలల్లో కలిపి 1,149,నాగార్జునసాగర్‌లోని డిగ్రీ కళాశాలల్లో 152సీట్లు భర్తీ చేయనున్నారు.ఎంపికైన విద్యార్థులకు ఈనెల 16నుంచి పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని కార్యదర్శి నరసింహారావు తెలిపారు. జూనియర్ కళాశాలల్లో 20నుంచి 22వ తేది వరకు,డిగ్రీకి 23వ తేదిన కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మైనార్టీ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు పరీక్షతో సంబంధం లేకుండా నేరుగా అవకాశం కల్పిస్తామని ప్రకటించారు.

# ఇంద్రకీలాద్రిపై 24, 25న ఆధ్యాత్మిక ప్రసంగాలు



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 15, ప్రభాత'వార్త' :** ఈనెల 24, 25 తేదీల్లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆస్వాదించాలనిన ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై ఆద్యాత్మిక ప్రసంగం వుంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈఓ బుధవారం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు సిబ్బందితో సమావేశమయ్యి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు కావాల్సిన సదుపా యాలను కల్పించాలని ఆదేశించారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గమ ఆశీస్సులందుకోవాలన్నారు.

**- బంగారు తాపడానికి విరాళం:** దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న బంగారు తాపడం పనులకు విజయవాడకు చెందిన ఆవుల మధుసూధన రెడ్డి, జయలక్ష్మి లు రు.1,11,116ల విరాళాన్ని బుధవారం అధికారులకందించారు. వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- గానామృత ఝరిలో ఓలలాడిన భక్తులు:** దుర్గమ్మను కీర్తిస్తూ కళావేదికపై బుధవారం సాయంత్రం జరిగిన సంకీర్తనా కార్యక్రమంలో కళాకారుల గానామృత ఝరిలో ఓలలాడిన భక్తులు ఆసాంతం పరవశులయ్యారు. లలిత సంగీత విభావరి కార్యక్రంలో కంకటాల జ్ఞానేశ్వరి శిష్యబృందం సరోజ, చంద్రిక, రమ, సోనిక వంటి కళాకారులు, వయోలిన్ నాగులు వలి, సూర్య తమ తబలతో సహకారమందించారు. దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలకనుగుణంగా పలువురు కళాకారులు తమనృత్య విన్యాసాలతో ఆకట్టుకున్నారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డికి అస్వస్థత

## హైదరాబాద్‌కు తరలించిన కుటుంబ సభ్యులు

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం పోలీసులు ప్రయోగించిన భాష్పవాయువు ఆయనకు ప్రాణం మీదికి తెచ్చింది. తాడిపత్రి పట్టణంలోని కాంచని ఆసుపత్రి వద్ద ఆందోళన కారులను చెదర గొట్టడానికి పోలీసులు ప్రయోగించిన భాష్ప వాయువు ప్రభావంతో భాష్పవాయువును పీల్చుకోవడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు ప్రయోగించిన భాష్పవాయువు ప్రయోగంలో ఆయన నడవలేని పరిస్థితిలో ఉండడంతో అధికంగా భాష్పవాయువును పీల్చుకోవడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో ఆయనను స్థానిక ఆసుపత్రికి తరలించి అటు నుంచి హుటాహుటిన హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆయనకు ఊపిరితిత్తులలో ఇన్ ్స పెక్షన్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు వైద్యులు సూచించారు. దీంతో ఆయన అభిమానులు కార్యకర్తలు ఎవరు ఆదోళన చెందవద్దని ఆయనను చూసేందుకు హైదరాబాద్ తరలి రావద్దని తెలియజేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు న్యూస్ బులిటెన్ విడుదల చేస్తామని వైద్యులు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో బిటెక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నత పాఠశాలల్లో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ప్యానెల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ నాలుగో ఏడాది చదివే విద్యార్థులను నియమిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు.దీని వలన విద్యార్దులు బిటెక్‌లో తాము తెలుసుకున్న పరిజ్ఞానాన్ని పాఠశాల విద్యార్దులకు తెలిపినట్లు అవుతుందన్నారు. పాఠశాలల్లో డిజిటల్ విద్యావిధానంలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం బిటెక్ విద్యార్దులు అందిస్తారన్నారు. ఒక్కో విద్యార్థికి మూడు పాఠశాలలు అప్పగిస్తారు. జూన్ 12 నుంచి వీరు పాఠశాలల్లో పని చేసేలా ఇంజినీరింగ్ విద్యార్థులను వివిధ స్థాయిల్లో ఎంపిక చేస్తారు. బిటెక్ విద్యార్దులకు ఇంటర్న్‌షిప్‌గా ఈ విధానం ఉపకరిస్తుందన్నారు. అయితే ప్రతిభాధారంగా బిటెక్ విద్యార్దులను పాఠశాలల్లో సాంకేతిక బోధన తీసుకోవడం జరుగుతుందన్నారు.దీనికి ఉపకార వేతనంగా రూ.12వేలు చెల్లిస్తారు. రవాణా కింద కళాశాల నుంచి బడి వరకు ఉండే దూరానికి కి.మీ.కు రూ.2 చొప్పున ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 7,094 ఉన్నత పాఠశాలలకు కలిపి 2,379 మంది ఇంటర్న్‌షిప్ చేయనున్నారని వివరించారు. విద్యార్దులకు ఇంటర్న్‌షిప్ కాలంలో ఉపకార వేతనంతో పాటు,వారికి ధృవీకరణ పత్రం అందజేస్తామన్నారు. ఇంజినీరింగ్‌తో సహా వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసిన విద్యార్దులకు, ఆ వెంటనే ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

# కోస్తాలో జోరుగా కోసు పందాలు, అభ్యర్థుల గెలుపుపై ఊహాగానాలు

## మెజారిటీ పైనే అధికంగా పందాలు - కూటమి జోరుతో కోస్తాలో కలకలం

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, మే 15, ప్రభాత'వార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పాత 15 నియోజకవర్గాల ఓట్ల సరళి,గెలిచే అభ్యర్థులు వచ్చే మెజారిటీ ఈ అంశాలపై పందాలు జోరుగా సాగుతున్నాయి.నువ్వా! నేనా! అనే తీరులో జరుగుతాయనుకున్న ఎన్నికలు కొన్ని నియోజకవర్గాలలో ఓటింగ్ సరళిని చూచిన తరువాత మధ్యాహ్నానికి ఓ పార్టీవారు ఢీలా పడడంతో మెజారిటీపై పందాలు మొదలయ్యాయి. 15 నియోజకవర్గాలలో మూడు వైసిపికి వస్తాయని కొన్ని పందాలు ఓటింగ్ గుంబనంగా ఉండడం వల్ల మహిళలు సంక్షేమానికి ఓటు వేశారని 7,8 స్థానాలు వైసిపికి గ్యారెంటీగా వస్తాయని మరికొన్ని పందాలు నడుస్తున్నాయి.రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన,బిజేపి కూటమి 120 లేదా 130 స్థానాలతో అధికారంలోకి రావటం ఖాయమని కోసు పందాలు వేస్తున్నారు. బుధవారం నుంచి పందాలు జోరు పెరిగింది.తూర్పు,పశ్చిమ జిల్లాల్లో అసలే పందాలకు పెట్టింది పేరు నరసాపురం,పాలకొల్లు,ఉండి నియోజకవర్గాల్లో మెజారిటీలపై పందాలు జరుగుతున్నాయి. నరసాపురంలో కూటమి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ 20 వేలు పైగా మెజారిటీ వస్తుందని కొన్ని పందాలు జరుగుతుండగా ఇంతవరకు నరసాపురం నియోజకవర్గ చరిత్రలో రాని మెజారిటీ ఖాయమంటూ కొన్ని పందాలు సాగుతున్నాయి. ఏలూరు,పశ్చిమ జిల్లాల్లో పందాలు మరో అడుగు ముందుకు వేశాయి. పశ్చిమలో ఏడుకు ఏడు సీట్లు కూటమి దక్కించుకోవడం ఖాయమని కొన్ని పందాలు సాగుతుండగా ఉండిలో రఘురామకృష్ణంరాజు గెలుపోటములపై పందాలు సాగుతున్నాయి. దెందులూరులో అబ్బాయి చౌదరి గెలుపు ఖాయమంటూ కోసుపందానికి దిగు తున్నారు, తాడేపల్లిగుడెంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గెలవడం ఖాయమని కొంతమంది పెద్దఎత్తున నగదు పందెం కాసినట్లు సమాచారం, పిఠాపురంలో జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ 25 వేల మెజారిటీతో గెలుస్తారని కొందరు పందాలు కాయగా 35 వేలు పైనే మెజారిటీ ఉంటుందని కొన్ని పందాలు నడుస్తున్నాయి. పందాలు కాసేవారు అడ్వాన్సులను మధ్యవర్తులకు పత్రాలు కూడా వ్రాసుకుంటున్నట్లు తెలిసింది. మొత్తం జిల్లాలో 83శాతం ఓటింగ్ జరగడంతో కూటమికే ఎక్కువగా స్థానాలు వస్తాయని వేగంగా మౌత్ ప్రచారం జరగడంతో చాలా నియోజకవర్గాల్లో గెలుపుపై గంధరగోళం ఏర్పడింది.వార్ ఒన్ సైడ్ అంటూ చాలా నియోజకవర్గాల్లో యూత్ ప్రచారం చేసుకంటూ వెళ్ళారు.దీంతో ఎక్కడికక్కడ అధికార వైసిపి శ్రేణుల్లో గంధరగోళం ఏర్పడింది కానీ పోలింగ్ జరిగి రెండు రోజులు కావడంతో వారు కూడా వారే విజేతలము మేమే అంటూ కాస్త ఊపిరితీసుకున్నారు.

నరసాపురం నియోజకవర్గంలో మాత్రం వైసిపి శ్రేణుల్లో పూర్తిగా నిస్తేజం నెలకొంది. సంక్షేమం,అభివృద్ధి గెలుపిస్తాయనుకున్నాము కానీ జిల్లా కేంద్రంపోవడం, మెడికల్ కళాశాల వదులుకోవడం గట్టి ప్రభావమే చూపించాయని ఆ శ్రేణుల్లో ముఖ్యలే లభోదిభోమంటున్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి.. ఆ తర్వాత అంతా కలిసి ఉండాలి

## - మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో** రాప్తాడు నియోజకవర్గంలో ఈ సారి ఎంత మెజార్టీ వస్తుంది.. ఏ ఏ మండలాల్లో ఎన్ని ఓట్లు మనకు అనుకూలంగా పడ్డాయి. ఇలాంటి అనేక అంశాలను మాజీ మంత్రి పరిటాల సునీత ఆరా తీశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికలు ఎలా జరిగాయి. మీ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా.. అన్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల వైసీపీ నాయకుల నుంచి ఎదురైన ఇబ్బందులను నాయకులు వివరించారు. ప్రతి గ్రామంలోనూ ఖచ్చితంగా మనకి మెజార్టీఈ వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. కచ్చితంగా ఈసారి ఎన్నికల్లో గెలవబోతున్నామని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనం గ్రామాల వారిగా ఏమేమి హామీలు ఇచ్చామో.. అవన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు.

ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అంత కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో రెచ్చగొట్టే వారు ఉంటారని, అలాంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# మావోలు అమర్చిన మందుపాతర పేలి దెబ్బతిన్న పోలీసు వాహనం



**చర్ల, మే 15,ప్రభాతవార్త :** పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందుపాతర పేలి పోలీసు వాహనం దెబ్బతిన్న సంఘటన బుధవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో చోటు చేసుకుంది. ఈ మేరకు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు పోలీసులే లక్ష్యంగా మందుపాతరను అమర్చగా, ఆ మందుపాతరపై పోలీసు వాహనం ఎక్కడంతో ముందు భాగం దెబ్బతిన్నది. ఫర్సె గఢ్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జ్ ఆకాష్ మసీహ్ కారులో బీజాపూర్ జిల్లా కేంద్రానికి బయలుదేరాడు. సోమన్‌పల్లి-రాణిబొడ్లి మధ్య గన్నంనాలా సమీపంలో ఈ పేలుడు సంభవించిందని, వాహనంలో పోలీస్ స్టేషన్ అధికారితో పాటు ఓ కానిస్టేబుల్ కూడా ప్రయాణిస్తుండగా .. పోలీస్ స్టేషన్ ఆఫీసర్, కానిస్టేబుల్ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని పేర్కొన్నారు. పేలుడు ధాటికి వాహనం ముందు భాగం దెబ్బతిన్నదని, ఈ ఘటనపై ఫర్సె గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదయ్యిందని ఎస్పీ జితేంద్ర యాదవ్ ధృవీకరించారు.

# ధాన్యాన్ని భరోసా కేంద్రాలకు పంపడానికి సంచులు లేక రైతుల అగచాట్లు

**నరసాపురం,మే 15 ప్రభాతవార్త:** నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు దాల్వా ధాన్యం సమస్యలపై ఆర్డీఓ అంబరీష్‌ను కలిసారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు పంపడానికి సంచులు ఇవ్వనందున ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు అగచాట్లు పడుతున్నారని తెలిపారు. వాతావరణం కూడా చాలా సమస్యగా వుందని అకస్మాత్తుగా మబ్బులు కమ్మి వర్షం పడడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వాతాడి ఉమామహేశ్వరరావు, అందే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఎవరూ తప్పుపట్టనంత ఉత్తమంగా చేసే వరకూ ఆగుదామని, మనిషి భావించి ఉంటే లోకంలో ఏ పనీ అసలు జరిగి ఉండేది కాదు.

-కార్డినల్ న్యూమాన్

# వెంటాడుతున్న కుక్కలు!

కుక్కల దాడులు అంతకంతకు పెరిగిపోతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. చిన్నారులను అత్యంత దారుణంగా కరిచి రక్తం కళ్లచూస్తున్నాయి. నిన్న మంగళవారం అప్పటి వరకు తల్లిఒడిలో ఆడుకున్న చిన్నారిపైకి ఒక శునకం దాడి చేసి ప్రాణాన్ని బలికొన్నది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతాపూర్ పరిధిలో బశ్వర్‌నగర్‌లో జరిగిన ఈ హృదయవిదారక సంఘటన చోటు చేసుకున్నది. స్వగ్రామాన్ని వదిలి జీవనం కోసం పరిశ్రమ ప్రాంగణంలో ఒక గదిలో ఉంటున్న దంపతుల ఆరునెలల చిన్నారిని పట్టపగలు ఓ శునకం ప్రవేశించి విచక్షణారహితంగా కరిచింది. తల్లిఒడిలోనే ఉన్న బాలుడిని భర్త మంచినీరు అడగడంతో నీరు ఇవ్వడానికి వెళ్లి వచ్చే లోపల కుక్క ఇంట్లోకి ప్రవేశించి బాలుడిని కరవడం తల్లి గమనించింది. తరమివేసేందుకు ఆమె ప్రయత్నించగా ఆమెపై కూడా దాడికి ప్రయత్నించింది. తీవ్ర గాయాలతో ఉన్న బాలుడిని సమీపంలోని మాతాశిశు సంక్షేమ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. అప్పటివరకు చిరునవ్వులు చిందించిన కుమారుడు ఐదు నిమిషాల వ్యవధిలో విగతజీవుడుగా మారడం తల్లిదండ్రులను, స్థానికులను తీవ్రంగా కలచివేసింది. తరచుగా తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కూడా కుక్కకాటుకు గురయ్యేవారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నది. గతంలో హైదరాబాద్‌లో శునకాల దాడిలో నాలుగేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలచివేసింది. ఇక రాజస్థాన్‌లో సిరోహిజిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో తల్లి చెంత నిద్రిస్తున్న నెలరోజుల పసికందును వీధికుక్కలు లాక్కెళ్లి దారుణంగా చంపివేశాయి. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో దాదాపు ఇరవై శునకాలు ముకుమ్మడిగా దాడి చేయడంతో మూడేళ్ల బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. ఆ చిన్నారి శరీరంపై దాదాపు రెండువందలకుపైగా కాట్లు ఉండడం అందరిని కలచివేసింది. అంతకుముందు ఒకసారి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న అడవితక్కెళ్లపాడు గ్రామంలో మరో ఘోరసంఘటన చోటుచేసుకుంది. రెక్కాడితే కానీ డొక్కాడని దంపతులు ఇరువురు కూలీపని కోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఇంటిముందు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి ఎగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. అందరు చూస్తుండగా పట్టపగలు నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు ఎవరి గుండెలు కరిగించలేకపోయాయి. ఎవరు అడ్డుకొని కాపాడలేకపోయారు. తీర అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తపుమడుగులో రోడ్డుపై కొనఊపిరితో కొట్టుకుంటున్న ఆ బాలుడిని ఆస్పత్రికి తరలించగా రక్తస్రావం పెరగడంతో ఫలితం దక్కలేదు. కుమారుడిపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. వీధి కుక్కల నియంత్రణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అంతగా ఫలితం ఇవ్వడం లేదనే చెప్పొచ్చు. రికార్డుల్లో తగ్గినట్లు రాసుకుంటున్నా వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగానే ఉన్నాయి. దేశంలో 2012 నాటికి కోటిడెబ్బైఒక లక్షల కుక్కలుండగా 2019 నాటికి ఆ సంఖ్య కోటి యాభైమూడు లక్షలకు తగ్గినట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలోనే ప్రకటించింది. అయితే కుక్కల సంఖ్య తగ్గుతున్నా కుక్కకాట్లు మాత్రం పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా 2021లో దాదాపు పదిహేడు లక్షల మంది కుక్కకాట్లకు గురికాగా 2022 నాటికి ఇరవై లక్షల మందికిపైగా కుక్కకాట్లకు గురయ్యారు. రోజూ సగటున ఐదువేల ఐదువందల మంది శునకాల దాడుల్లో దేశవ్యాప్తంగా గాయపడుతున్నారు. దేశంలోనే అత్యధికంగా గత యేడాది మహారాష్ట్రలో మూడులక్షల నలభైవేల మంది, తమిళనాడులో మూడులక్షల ముప్పైవేల మంది కుక్కకాటుకు గురికాగా ఆంధ్రప్రదేశ్‌లో లక్షాఅరవైతొమ్మిది వేల మంది, ఉత్తరాఖండ్‌లో లక్షా అరవైరెండువేల మంది కుక్కలబారిన పడ్డారు. కుక్కకాట్లవల్ల వ్యాపిస్తున్న రెబీస్ వ్యాధితో కూడా ప్రాణాలు కోల్పోతున్నవారి సంఖ్య తక్కువేమీ కాదు. అందులోనూ ఈ కుక్కకాటు మరణాల్లో సగం వరకు భారత్‌లోనే సంభవిస్తున్నాయి. ఆ మృతుల్లో యాభైఒక్క శాతం మంది పదిహేనేళ్లలోపు పిల్లలేనని రెబీస్ నియంత్రణకు చేస్తున్న 'గ్లోబల్ అలయన్స్' సంస్థ ఆ మధ్య విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. దీని చికిత్స వ్యయం భారత ఆర్థికవ్యవస్థపై అదనంగా దాదాపు మూడు కోట్ల వరకు భారం పడుతున్నది. ఇక జనం భయపడి విచక్షణారహితంగా కరిచే పిచ్చి కుక్కలను పట్టి దూరంగా వదిలి వచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత కారణంగా దేశంలో అనేక నగరాల్లో ఈ బెడద పెరిగిపోతున్నది. ఇక రెబీస్ నిరోధక టీకాలు కొనుగోలు, సరఫరా అంతా ఒక మిథ్యగా మారిపోతున్నది. కోట్లాది రూపాయలు వ్యయం చేసి మందులు కొంటున్నట్లు చెప్తున్నా అందుబాటులో ఉండడం లేదు. శస్త్రచికిత్స చేస్తున్నట్లు రికార్డులు రాసుకుంటున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయనే వాదనను తోసిపుచ్చలేం. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దేశంలో కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలను త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లో అమలుకు ప్రయత్నాలు జరగాలి. రెబీస్ చికిత్సకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా తద్వారా వచ్చే రెబీస్ వ్యాధి మరెందరి చిన్నారులనో కబళించక తప్పదు.

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు. ఎమర్సన్

## ప్రజావాక్కు



### మంచినీటి కొరత

నీరు సకలజనులు, సకల జీవరాశులకుప్రాణాధారం వర్షం. సముద్రాలు, నదులు, చెరువులు, కుంటలు, కాల్వల ద్వారా మనకు నీరు దొరుకుతుంది. అవసరమైన వనరుగా ఉన్న నీరుఇప్పుడు దొరకడంలేదు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు పూర్తిగా మట్టి నిండిపోయినవి. దీంతో అడపాదడపాగా వచ్చిన వర్షాలవల్ల నీరు నిల్వ ఉండలేకపోతుంది. దీంతో తరచుగా నీటికొరత ఏర్పడటంతో తాగునీరు దొరకడం కష్టతరంగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోవడంతో చెరువులు, కుంటలుఅన్యాక్రాంతానికి గురవుతున్నాయి. చెరువులు, కుంటల్లో పూడికలు చేరి నీటిశాతం దినదినంగా అడుగంటిపోతున్నాయి. వీటికి నీరందించే కాల్వలు, నాలాల్లోను పూడికలు ఏర్పడి నీరు అందడం లేదు. అలాగే గ్రామాల్లో భూగర్భజలాలు క్రమేపీ తగ్గిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణకుతోడు అధికారుల నిర్లక్ష్యవైఖరి వలన చెరువులు, కుంటలు దురాక్రమణకు గుర వుతున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కుక్కల స్వైర విహారం

పగలు, రాత్రి తేడా లేకుండా కుక్కలు రాజ్యమేలుతున్నాయి. ఉద్యోగ, వ్యాపార, ఉపాధి, ఇతర పనులనిమిత్తం బయటకు వెళ్లినవారు రాత్రిళ్లు తిరిగి రావాలన్నా, ఉదయాన్నే బయటకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంతో వీధి కుక్కల సంతతి అటు పట్టణాల్లో, ఇటు గ్రామాల్లో దినదినాభివృద్ధి చెందుతూ, వృద్ధులు, చిన్న పిల్లలపై దాడి చేస్తున్నాయి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### కాలనీ వివరాలు సేకరించండి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన కాలనీలలో కొంత మంది భూ అక్రమాలకు పాల్పడుతున్నారు. భూకబ్జాలు చేస్తున్నారు. కనుక కలానీ ఏ సంవత్సరంలో ఏర్పడింది? ఎన్ని ప్లాట్లు ఉన్నాయి? ఏ ప్లాటు ఎవరిది? అమ్మిన వారికొన్న వారి వివరాలు, స్థలం విస్తీర్ణంఎంత? కాలనీలో ప్లాటుకున్న వారిపేరు గ్రామపంచాయతీలోనమోదు చేయాలి. అక్రమ భూకబ్జాలను నివారించాలి. కాలనీలలో భూ సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రికార్డు స్థాయి పోలింగ్

మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎపిలో రికార్డుస్థాయి పోలింగ్ నమోదైంది. ఎన్నికల కమిషనర్ తెలిపిన ప్రకారం 82.5శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో 1.2 శాతం పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవడం విశేషం. ఓటర్లను చైతన్యపరిచి పోలింగ్‌లో పాల్గొనేందుకు ఎన్నికల కమిషన్ తీసుకొన్న చర్యలు ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయి. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రవాణా సౌకర్యం, మంచి భోజన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్ సులభతరం చేయడంతో సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఉద్యోగులు పోస్టల్‌బ్యాలెట్‌లను ఉపయోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో ఉద్యోగులు రికార్డుస్థాయిలో పోస్టల్ బ్యాలెట్లు వేశారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### హార్టికల్చర్‌ను అభివృద్ధి పరచాలి

దేశంలో హార్టికల్చర్ అనే ఒక వ్యవసాయ విభాగం ఉన్న దాని పరిధిలో వేసే పంటలు చాలా తక్కువ. దేశంలో భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడం వల్ల భారత దేశం అంతర్జాతీయ వేదికల మీద పంచామృత ప్రణాళికలు ప్రకటించవలసి ఉన్నది. వాటిని కొనసాగిస్తూనే పండ్ల పంటల ప్రణాళికను ప్రత్యేకంగా ప్రకటించవలసిఉంది. అయితే తెలంగాణలాంటి భూ పర్యవేక్షణ రాష్ట్రానికి పండ్ల ప్రణాళిక నుంచి అవకాశం కాగలదు. ముఖ్యంగా మామిడినిమ్మ, దానిమ్మ ఉసిరి, అరటి లాంటి పండ్లు ప్రధాన మంత్రి ఇటీవల అతివల ఆరోగ్యం కోసం ప్రకటించిన పిఎం సికిల్‌మిషన్‌కి బాగా తోడ్పాటును అందిస్తుంది. దానిమ్మ వంటి రక్తహీనత లేకుండా చేయడంలోను అరటి బలాన్ని పెంచడంలోనూ సహాయం చేయగలవు. ప్రభుత్వం కచ్చితంగా ఆ దిశలో ఆలోచన చేయాలి. తెలంగాణ హరితహారం దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఆలోచన చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### అదనపు రైళ్లను నడపాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ప్రతిరోజు కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకువస్తోంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలు చాలా తక్కువగా ఉంటున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి వీటిసంఖ్యను కేంద్రప్రభుత్వం పెంచడంలేదు.

- కె. శ్రావణ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజాస్వామ్యం ఓడిందా! గెలిచిందా?

**వంద శాతం ఓటర్లు ఓట్లు వేయాలంటే రాజకీయ నాయకులు ఎన్నికల కమిషన్‌కు చెల్లిస్తున్న డిపాజిట్‌ను వంద శాతం పెంచాలి. ఎవరైతే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారో ఆ డబ్బుల నుండి ఓటర్లకు ఓటు వేసినప్పుడు దినసరి కూలి చెల్లించడం ద్వారా వారు కోల్పోతున్న కూలీ డబ్బులు పోలింగ్ బూత్‌లో చెల్లించినట్లయితే వంద శాతం ఓటింగ్ కావడం కాకుండా రాజకీయ నాయకులు ప్రలోభపెట్టే డబ్బులకు ఆశపడకుండా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా పరిరక్షించేందుకోసం రాజ్యాంగ విలువలను కాపాడేందుకోసం అవకాశం ఉంది. ప్రతి ఓటరు ఆధార్‌కార్డుతో ఓటరు కార్డు లింక్ చేయడం ద్వారా రెండు చోట్ల ఓట్లు వేసే అవకాశాన్ని తొలగించాలి. ఓటు వేయని ఓటర్‌కు కూడా జవాబుదారీతనం కలుగుతుంది.**

ఎస్.బాల్‌రాజ్

భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పడ్డ జాతీయ ఎన్నికల కమిషన్‌లో ముగ్గురి సభ్యులతో భారత ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైంది. భారత ఎన్నికల కమిషన్‌కు స్వయం ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల కమిషన్ నిర్మాణ స్వరూపం చాలా గొప్పది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకోసం జరిగే అసెంబ్లీ, పార్లమెంటుకు జరిగే ఎన్నికలను నిర్వహించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలను నీతిగా, నిజాయితీగా, నిబద్ధతగా, అవినీతికి తావులేకుండా ఎన్నికలు జరపాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్‌పై ఉన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐదుసంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికల్లో భారతదేశ పౌరులు వయోజనులు అయినటువంటి వారు పోటీచేసేందుకు అర్హులు. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాలంలో చట్టసభలకు పోటీ చేస్తున్నవారు, గెలిచే వారు ప్రధానంగా కోటీశ్వరులు, ధనవంతులు, బడా పారిశ్రామిక వేత్తలు. పేదలు, మధ్యతరగతి ప్రజలు పోటీచేసే అవకాశం ఉన్నా ఆర్థిక స్తోమతలేక పోటీకి దూరమవుతున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కాలేకపోతున్నారు. కానీ డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన దానిని బట్టి రిజర్వేషన్ల వల్ల అతికొద్ది మంది ఎస్సీ, ఎస్టీలు చట్టసభలకు ఎన్నికవుతున్నా వారిలో కూడా కోటీశ్వరులే ఎన్నికవుతున్నారంటే భారత ఎన్నికల కమిషన్ పునర్ సమీక్షించుకోవాలి. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్య పరిరక్షణకు పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి, దేశంలో పెరుగుతున్న నిర్లక్షరాస్యతను, నిరుద్యోగాన్ని, పేదరికాన్ని నిర్మూలించేందుకు చట్టసభలలో నిర్ణయం చేసి దేశాభివృద్ధికి పూనుకోవాల్సిన పార్లమెంటు సభ్యులు ఒకసారి గెలిస్తే లక్షల్లో వేతనాలు, విమాన, రైలు, బస్సు, ఉచిత ప్రయాణాలు, నివాస క్వార్టర్లు పార్లమెంటు క్యాంటిన్‌లో అతిచౌకధరకే పరిపుష్టి కలిగిన ఆహారం, పార్లమెంటు సభ్యులు ఏదైన కొనుగోలు చేస్తే అనేక రాయితీలు కల్పిస్తున్నది కేంద్ర ప్రభుత్వం. కానీ వారి గెలుపునకు కారణమైన ఓట్లేసి గెలిపించిన ఓటర్లు అదే పేదరికం, నిత్య దరిద్ర్యంతో అర్థాకలితో అలమటిస్తూ, కూలీ, నాలి చేసుకుంటున్నా కూలీ రేట్లు సరిపోక పస్తులుంటున్న విషయాన్ని ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకోవాలి. చట్టసభలకు జరిగే ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖర్చును పరిమితం చేసినప్పటికీ వారు పెడుతున్న ఖర్చు వందరెట్లకుపైగా ఉంటుందంటే ఎన్నికల కమిషన్‌కు తెలియక కాదు. కానీ నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు ఎన్నికల నిబంధనలు వెంటాడుతున్నా ఏ అభ్యర్థి కూడా నీతిగా, నిజాయితీగా లెక్కలు రాసి ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన దాఖలాలు లేవు. పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన సభ్యుడు ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ గెలవకపోయినా తాను చనిపోయేంతవరకు పింఛను, చనిపోయిన తర్వాత తన వారసులకు పింఛను ఇస్తున్న ప్రజాప్రతినిధులపై ఎన్నికల కమిషన్ ఎందుకు కొరడా ఝుళిపించడం లేదో అర్థంకాదు. ఎందుకంటే ఓట్లేసిన ప్రజలు, కార్మికులు, స్త్రీలు, బలహీన వర్గాలకు సంబంధించిన ప్రజానీకం ఓట్లేసి గెలిపిస్తే జీవి



తాంతం దోపిడీకి, అన్యాయానికి గురవుతూ కనీస పింఛను లేక, కనీస వేతనాలు లేక, కనీస చట్టాలు అమలు కాక అన్నమో రామచంద్రా అని అంగలారుస్తున్న ఓదార్చే నాయకుడు లేడు. భారత ఎన్నికల కమిషన్ ఓటర్ల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపానపోలేదు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికలు కీలకమైనప్పటికీ నేటికీ కూడా ఎన్నికలలో 40 శాతానికి మించని ఓటర్లు చదువు సంధ్య లుండి, అవగాహన ఉండి ప్రజాస్వామ్యాన్ని బతికించాల్సిన వారే ఎన్నికల్లో పాల్గొనకపోతే ఎన్నికల కమిషన్ ఏ కఠిన నిర్ణయాలు తీసుకోకుండా ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. చట్టసభలలో సమగ్రమైన చర్చలు జరిపి దేశాభివృద్ధికి, ప్రజల అభివృద్ధికి మేలు జరగాలంటే ప్రతి ఎన్నికల్లో 100 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. అందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ కళ్లు గప్పి ప్రచారం ముగిసిన తర్వాత ఇంటింటికి తిరిగి ఓట్లను కొనుగోలు చేసేందుకోసం కోట్లాది రూపాయలు ఓటర్లకు చెల్లిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. అయినప్పటికి ఎన్నికల కమిషన్ అటువైపు ఆలోచన చేయకుండా ఎన్నికలు జరిపి చేతులు దులుపుకుంటున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. అభ్యర్థులకు విధించిన ప్రచార ఖర్చు పరిమితికి దాటి ఓటర్లకు డబ్బులు, మద్యం ఎన్నికల్లో పాల్గొన్న కార్యకర్తలు వారికి రోజువారి ఖర్చులు పంపిణీ చేస్తూ లెక్కలేనంత డబ్బును ఖర్చు చేస్తున్నారు. అందుకే భారత ఎన్నికల కమిషన్ పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు నేరుగా పంపిణీ చేయకుండా, ప్రలోభాలకు గురిచేయకుండా స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటువేసే పరిస్థితిని కల్పించాలి. నూటికి నూరు శాతం ఓటర్లు పోలింగ్ బూతుకు రావాలంటే ఓటు వేయాలంటే వారందరికి ఓటర్ పాస్‌బుక్‌లు ఇవ్వాలి. ప్రతి ఎన్నికల్లో ఓటువేసినప్పుడు పాస్‌బుక్‌లో పోలింగ్ ఆఫీసర్ ఓటు వేసినట్లు ఎంట్రీ చేయడం ఓటువేసేందుకు ప్రభుత్వాలు, యాజమాన్యాలు, వ్యాపార సంస్థలు సెలవుతో కూడిన వేతనం ఇస్తున్నా ఓట్లు వేయకుండా సెలవును ఒక జాలీడేగా గడిపేస్తూ, టీవీలు, సినిమాలు, క్రికెట్ వంటివి చూస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప ఓటు వేయడం లేదు. అందుకే ఓటు వేయకుండా ఉన్న ఓటర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఇతర సౌకర్యాలను కల్పించకుండా కఠిన నిర్ణయాలు చేయాలి. వంద శాతం ఓటర్లు ఓట్లు వేయాలంటే రాజకీయ నాయకులు ఎన్నికల కమిషన్‌కు చెల్లిస్తున్న డిపాజిట్‌ను వంద శాతం పెంచాలి. ఎవరైతే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారో ఆ డబ్బుల నుండి ఓటర్లకు ఓటు వేసినప్పుడు దినసరి కూలి చెల్లించడం ద్వారా వారు కోల్పోతున్న కూలీడబ్బులు పోలింగ్ బూత్‌లో చెల్లించినట్లయితే వంద శాతం ఓటింగ్ కావడం కాకుండా రాజకీయ నాయకులు ప్రలోభపెట్టే డబ్బులకు ఆశపడకుండా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా పరిరక్షించేందుకోసం రాజ్యాంగ విలువలను కాపాడేందుకోసం అవకాశం ఉంది. ప్రతి ఓటరు ఆధార్‌కార్డుతో ఓటరు కార్డు లింక్ చేయడం ద్వారా రెండు చోట్ల ఓట్లు వేసే అవకాశాన్ని తొలగించాలి. ఓటు వేయని ఓటర్‌కు కూడా జవాబుదారీతనం కలుగుతుంది. ఎన్నికల కమిషన్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఓటరు ప్రాథమిక హక్కులను కాపాడటం ద్వారానే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని, ఆ విధంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో జరిగే చట్టసభల ఎన్నికలలో తగిన సంస్కరణలు, కఠినమైన నిర్ణయాలు చేసి వంద శాతం ఓటర్లు ఓటువేసే విధంగా రాజకీయ నాయకుల ప్రలోభాలతో ఓటర్లను కొనుగోలు చేయకుండా కఠిన చర్యలు తీసుకొని భారత ఎన్నికల వ్యవస్థను కాపాడాలి. ●

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టుసాధించేది ఎవరో?

బైరి వెంకటేశం

నిన్నటివరకు రాష్ట్రవ్యాప్తంగా హోరాహోరీగా జరిగిన పార్లమెంటు ఎన్నికల సమరం ముగిసింది. ఇక ఇదే మాసంలో మే 27న మరో ఎన్నిక ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలు ఈ ఎన్నికను కూడా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తూ బలమైన నాయకులను బరిలో నిలిపాయి. వీరితోపాటు స్వతంత్ర్య అభ్యర్థులతో కలిపితే చివరగా 52మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. చట్టసభలలో కొన్నివర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం తమగళాన్ని తామే వినిపించే అవకాశాన్ని భారత రాజ్యాంగం శాసన వ్యవస్థ ద్వారా కల్పించింది. ఇందులో ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులు, శాసనసభ్యులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ ప్రతినిధులను పెద్దల సభకు పంపించేందుకు ప్రత్యేక ప్రక్రియ ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది. రాష్ట్ర గవర్నర్ ద్వారా కూడా వివిధ రంగాల్లో కృషి చేసిన నిష్ణాతులైన వారిని శాసనమండలికి నామినేట్ చేయడం జరుగుతుంది. వీరంతా తమ వర్గాల సమస్యలను నేరుగా, చట్టసభల్లో ప్రస్తావించడంతోపాటు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు పలు సహేతుకమైన సూచనలు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి 2021 సంవత్సరంలో ఎమ్మెల్సీగా గెలిచినవారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలవడం వల్ల ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం ఇక్కడ గెలిచేవారికి2027 వరకు అంటే ఇంకా మూడు సంవత్సరాల పదవీకాలం మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో మొత్తం 12 జిల్లాలు, 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ పట్టభద్రుల నియోజకవర్గం విస్తరించి ఉంటుంది. సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా కాకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ప్రతిసారీ ఆయా నియోజక వర్గంలోని పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపును ప్రాధాన్యత క్రమంలో లెక్కిస్తారు. అనగా పోలైన మొత్తం ఓట్లలో 50శాతం కంటే ఎక్కువ మొదటి ప్రాధాన్యత వచ్చిన అభ్యర్థి గెలిచినట్లుగా ప్రకటిస్తారు. పోలైన ఓట్లలో 50శాతం కంటే ఎక్కువ రాకుంటే రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఈ పట్టభద్రుల నియోజక వర్గంలో 2015లో జరిగిన ఎన్నికల్లో 2.81 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోగా, 2021లో జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా 5,05,565 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారు. కానీ ఇందులో 3,74,117 మంది పట్టభద్రులు మాత్రమే తమ ఓటును సరైన విధానంలో వినియోగించుకున్నారు. మిగతా ఓట్లు చెల్లకుండాపోయాయి. కాగా ప్రస్తుతం 2024లో జరిగే ఈఎన్నికల్లో గతంకంటే తక్కువగా అంటే 4,61,806 మంది మాత్రమే తమ ఓట్లను నమోదు చేసుకోగా ఇందులో పురుషులు 2,87,007, స్త్రీలు 1,74,794 ఉన్నారు. కాగా ఈ ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో 80,559 మంది, సూర్యాపేటలో 51,293, భువనగిరిలో 33,926, ఖమ్మంలో 83,606, భద్రాద్రి కొత్తగూడెంలో 39,898, భూపాలపల్లిలో 12,460, ములుగు 10,237, మహబూబ్‌బాద్ 34,759, వరంగల్ 43,594, హనుమకొండ 43,483, జనగామ 23,320, సిద్ధిపేటలో 4,671 మంది ఓటర్లు నమోదైఉన్నారు. వీరిలో సగానికిపైగా నిరుద్యోగులే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల విద్యార్థులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈఎన్నికపై ప్రభావం చూపబోతున్నారని స్పష్టమవుతుంది. నీళ్లు, నిధులు, నియామకాలు ఈ మూడు లక్ష్యాలపై తెలంగాణ రాష్ట్రంఏర్పాటైంది. రాష్ట్రంఏర్పడి పదేళ్లు గడుస్తున్న తరుణంలో కూడా ఇంకా నియామకాల అంశంపైనే పోరాటాలు జరుగుతుండడం అనేది గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతుంది. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకున్న గత పాలకులు నిరుద్యోగులను పట్టించుకోవడం మానేశారు. చదువుకుని కార్మికుల బలగంలో చేరాల్సిన యువత ఉపాధి, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. గతయేడాది కాలంలోనే రాష్ట్రంలో నిరుద్యోగ సగటు 2.2 శాతం పెరిగింది. గత యేడాది జనవరి నాటికి 7.7 శాతంగా ఉన్ననిరుద్యోగం డిసెంబరు నాటికి 9.9శాతంగా నమోదైంది. జాతీయస్థాయిలో నిరుద్యోగ సగటు7.2శాతం కన్నా ఇది 2.7 శాతం అధికం. ప్రస్తుత ప్రభుత్వంపై కూడా నిరుద్యోగులకు పూర్తిస్థాయిలో విశ్వాసం కలగడం లేదు. కాబట్టి నిరుద్యోగం నియామకాలఅంశం ఎమ్మెల్సీఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ●

# కాలుష్యంతో విషపూరితమవుతున్న నీళ్లు

డి.అశోక్

ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం నీళ్లు. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవి పుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగునీరు అందించలేకపోవడంతో అతి పెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80 శాతం జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశ జనాభాలో 80 శాతానికిపైగా ప్రజలు భూమి నుండి నీటిని పొందుతున్నారు. భూగర్భజలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వశాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయట పెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతో ఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భజలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సివస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా అమృత్ 2.0పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీని కింద వచ్చే ఐదు సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, కాబట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు



అమలు చేస్తోందని వివరించింది. భారతదేశవ్యాప్తంగా జనాభా తాగుతోన్న విషపూరిత మంచినీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన ముఖ్యఅంశాలివి. 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1.మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒకవ్యక్తి ప్రతిరోజూ సగటున మూడు లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటేరోజూ కనీసం రెండు లీటర్ల నీరుతాగాలి. మీరు ప్రతిరోజూ రెండు లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భజలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణాల కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది. ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగేనీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, కేన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తంమీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశ జనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. అరవై శాతం దేశ జనాభానీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక యేటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ ఆవేదన వెలిబుచ్చింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతలు డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశజనాభాలో 40శాతం మంది గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని, కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ రిపోర్టు కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్లక్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ క్రైసిస్ నుంచి బయటపడటానికి సర్కార్‌వెంటనే చర్యలుచేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ని పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలామంది కలుషితనీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి యేడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ని సీడబ్ల్యు సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ని అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ●



## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు మాతృ వియోగం

**న్యూఢిల్లీ,మే 15:** కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు మాతృవియోగం కలిగింది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తల్లి మాధవి రాజే సింధియా నిమోనియాతో బాధపడుతోన్న ఆమె..కొద్దిరోజులుగా వెంటిలెర్‌పై ఆసుపత్రి వర్గాలు ప్రకటన విడుదల చేశారు. నిమోనియాతో బాధపడుతోన్న ఆమె కొద్దిరోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మధ్య ప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఆమె అంత్యక్రియలు జరుగుతాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నేపాల్ రాజకుటుంబానికి చెందిన మాధవి రాజే ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మహారాజ మాధవరావు సింధియా–2ను వివాహం చేసుకున్నారు.కాగా 2001లో ఉత్తరప్రదేశ్‌లోని జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించారు. మాధవిరాజే ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు సరైన విద్య,వైద్యం, అందించాలనే సంకల్పంతో 24 సేవా ట్రస్టులను నెలకొల్పి సేవ చేశారు.

## నేడు చైనాకు రష్యా అధ్యక్షుడు పుతిన్

### రెండు రోజుల పర్యటన



**మాస్కో, మే 15:** రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన వ్లాదిమిక్ పుతిన్ ఈసారి తన తొలి విదేశీ పర్యటనలో చైనాలో చేయనున్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో పుతిన్ చైనాలో పర్యటించనున్నారని చైనా విదేశాంగశాఖ ఇప్పటికే ప్రకటించింది. గత ఎనిమిది నెలల కాలంలో పుతిన్ రష్యాలో పర్యటించడం ఇది రెండోసారి. రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నిక కాక ముందు కూడా పుతిన్ చైనాలో పర్యటించారు. చైనా పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పుతిన్ సమావేశం కానున్నారు. ఇరు దేశాల నడుమ దౌత్య సంబంధాలపై వారు చర్చించనున్నారు. రష్యా, చైనాల మధ్య దౌత్య సంబంధాలపై వారు చర్చించనున్నారు. రష్యా, చైనాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొని 75 యేళ్లు అయిన సందర్భంగా జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు పుతిన్ చైనాను సందర్శిస్తున్నారని రష్యా విదేశాంగ శాఖ తెలిపింది. కాగా, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గతవారమే ఐరోపాలో అయిదు రోజుల పర్యటన ముగించుకొని వచ్చారు. ఐరోపాలో రష్యాకు సన్నిహితమైన సెర్బియా, హంగరీలనూ జిన్‌పింగ్ సందర్శించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్‌తో జరిపిన చర్చల్లో రష్యాక ఆయుధాలను కానీ, యుద్ధానికీ, పౌర ప్రయోజనాలకు రెండింటికి ఉపకరించే సాధనాలను కానీ సరఫరా చేయబోమని జిన్‌పింగ్ హామీ ఇచ్చారు.



## ప్రియాంక కుమార్తెపై సోషల్ మీడియాలో పోస్టులు

### కేసు నమోదు చేసిన హిమాచల్ పోలీసులు

**సిమ్లా, మే 15:** కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కుమార్తె మరియా గాంధీని ఉద్దేశించి ట్వీట్‌చేసిన వ్యక్తిపై హిమాచల్‌ప్రదేశ్‌పోలీసులు కేసునమోదు చేసారు. కాంగ్రెస్ కార్యకర్త ప్రమోద్‌గుప్తా ఫిర్యాదుతో ఎఫ్‌ఐఆర్ నమోదుచేసారు. అనూప్‌వర్మ అనే నెటిజన్ మిరయా గాంధీకి వేలకోట్లు ఆస్తులున్నాయని ఆమె పేరుమీద మూడు వేల కోట్ల ఆస్తులున్నట్లు ట్వీట్ చేసాడు. దీనిపై కాంగ్రెస కేడర్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాల్లేకుండా ఇలాంటి వార్తలు ప్రచారం చేయడమేమిటని ప్రశ్నించారు. ఇదిప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ట్వీట్ చేసిన అనూప్‌వర్మపై చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేసారు. మిరయా గాంధీపై ట్వీట్ చేసిన అనూప్ వర్మ ఐడిని పరిశీలించామని, ఆయన ఐఎఫ్ ఫ్లైట్ లెఫ్టినెంట్ డిఫెన్స్ అనలిస్టునని ట్విట్టర్‌లో చెప్పుకున్నాడని వివరించారు. అనూప్‌వర్మను గుర్తించేందుకు సైబర్‌సెల్ సాయం కోరినట్లు హిమాచల్‌పోలీసులు తెలిపారు. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం పోస్ట్‌చేయడం, ఇతరుల గౌరవాన్ని కించపరిచేలా పోస్టులు పెట్టడం నేరమని చెప్పారు. ఇలాంటి చర్యలకు పాల్పడినవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గర్భస్థ శిశువుకూ జీవించే హక్కు ఉంది

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, మే 15:** ఓ ఇరవై యేళ్ల అవివాహిత యువతి తన 27 వారాల గర్భం తొలగించుకునేందుకు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. గర్భంలో ఉన్న శిశువుకు కూడా జీవించే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం బుధవారం కీలక తీర్పు ఇచ్చింది. తన గర్భం తొలగించుకునేందుకు అనుమతివ్వాలని యువతి చేసిన విజ్ఞప్తిని గతంలో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఆ యువతి తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. **యువతి తరపు న్యాయవాదికి సుప్రీంకోర్టు ప్రశ్నలివీ..** 'మేం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం. గర్భంలో ఉన్న శిశువుకు కూడా జీవించే హక్కుంది. దీనికి మీరేమంటారు' అని యువతి తరఫు న్యాయవాదిని ధర్మాసం ప్రశ్నించింది. మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం కేవలం తల్లి గురించే చెబుతోందని యువతి న్యాయవాది సమాధానమిచ్చారు.

**బెంచ్ తిరిగి స్పందిస్తూ** 'ఇప్పుడు గర్భం 7 నెలలు దాటింది. గర్భస్త శిశువుకున్న ఉన్న బతికే హక్కుపై మేరేం చెప్తారో చెప్పండి' అని బెచ్ మళ్లీ న్యాయవాదిని అడిగింది. 'శిశువు జన్మించేదాకా అది తల్లి హక్కే తప్ప శిశువుకు ప్రత్యేక హక్కులేమీ ఉండవు. యువతి మానసికంగా చిత్రవధను అనుభవిస్తున్నారు. ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉంది. ఆమె ప్రస్తుతం నీట్ పరీక్ష క్లాసులు తీసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె సమాజానికి ముఖం చూపించలేరు. యువతి మానసిక, శారీరక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలి' అని న్యాయవాది కోర్టును కోరారు. దీనికి బెంచ్ స్పందిస్తూ 'సారీ' అని సమాధానమిచ్చింది.

**యువతి.** ఆమె కడుపులో పెరుగుతున్న శిశువు ఆరోగ్యంగా ఉన్నారని ఢిల్లీ హైకోర్టు ఏర్పాటు చేసిన మెడికల్ బోర్డు ఇప్పటికే సర్టిపై చేసింది. కాగా, 24 వారాలు దాటిన గర్భం తీయించుకోవాలంటే తల్లికి, శిశువుకుగానీ ఆరోగ్యపరంగా ఏదైనా హాని ఉంటేనే మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ కింద అనుమతిస్తారు.

# రాజస్థాన్ గనిలో కూలిన లిఫ్ట్ .. అధికారి మృతి

**జైపూర్, మే 15:** హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్‌కు గనిలో లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలిన ఘటన రాజస్థాన్‌లో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కోల్‌కతాకు చెందిన ఓ విజిలైన్స్ అధికారి మృతి చెందారు.మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్‌కు చెందిన కోలిహాన్ గనిలో మంగళవారం రాత్రి లిఫ్ట్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 14 మంది విజిలిన్స్ సభ్యుల బృందం గనిలో చిక్కుకుపోయింది. వారిలో ఎనిమిది మంది గనిలో 577మీటర్ల లోతులో ఉండిపోయారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు ఎనిమిది మందిని గనినుంచి బయటకు తీశారు.కూలిన లిఫ్ట్‌లో ఉన్న ఆరుమందిని రక్షించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురిని జైపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఓ అధికారి మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.అధికారులు మాట్లాడుతూ 'గనిలో చిక్కుకొని చికిత్స పొందుతున్న వారిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారికి చికిత్స అందిస్తున్నాము. ప్రమాదంలో మరి కొందరు చేతులు విరిగాయి. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉంది' అని తెలిపారు. కంపెనీ సీనియర్ అధికారులతోపాటు విజిలెన్స్




బృందం తనిఖీలు చేపట్టడానికి గనిలో దిగుతుండగా ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. లిఫ్ట్ తాడు విరిగిపోవడంతో ప్రమాదం జరిగి నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పేర్కొన్నారు.

# అమెరికాలో చైనా సైన్యాన్ని నిర్మిస్తోంది

### ఎన్నికల ప్రచారంలో ట్రంప్ వ్యాఖ్యలపై రచ్చ

**వాషింగ్టన్, మే 15:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై మరోసారి విమర్శలు చేశారు. ఆ దేశం అమెరికాలో తన సైన్యాన్ని నిర్మిస్తోందని ఆరోపించారు. చైనా నుంచి అమెరికాకు వలసలు భారీగా పెరిగాయని.. వాటి వల్ల భవిష్యత్తులో ముప్పు పొంచివుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై రచ్చ జరుగుతోంది. 'మిలిటరీ ఏజ్‌లో ఉన్న ఆ దేశ పౌరులు ఓ సైన్యంగా మారేందుకు అమెరికా వస్తున్నారని, వాళ్లు సైన్యంగా మారి దాడి చేస్తారని పుతిన్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది. 'చైనా నుంచి భారీ సంఖ్యలో పౌరులు వస్తున్నారు. వారిదంతా సైన్యం వయసే. అందులోనూ పురుషులే అధికం. వారిని చూస్తుంటే మన దేశంలో చిన్న సైన్యాన్ని నిర్మించేందుకు



యత్నిస్తున్నా? అనిపిస్తోంది. వారి ప్రయత్నం కూడా అదేనా..?' అని పెన్సిల్వేనియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, కొవిడ్ ఆంక్షలు ఎత్తివేసి తర్వాత చైనా నుంచి అమెరికాకు అక్రమ వలసలు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. దక్షిణ అమెరికాకు విమానాల్లో చేరుకొని.. అక్కడి నుంఇచ ప్రమాదకర మార్గాల్లో, కాలినడకన ఉత్తర అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నట్లు సమాచారం. 2023లోనే అమెరికా –మెక్సికో సరిహద్దులో 37వేల మంది చైనీయులను అరెస్టు చేసినట్లు సమాచారం. 2022తో పోలిస్తే ఇది 10 రెట్లు ఎక్కువ. గత డిసెంబరులోనే అక్రమంగా ప్రవేశిస్తోన్న 5,951 మందిని యుఎస్ అధికారులు అరెస్టు చేశారు. అమెరికాలోకి చైనీయుల అక్రమ ప్రవేశాలు గణనీయంగా పెరిగినట్లు ట్రంప్‌తోపాటు రిపబ్లికన్ నేతలు భావిస్తున్నారు. దాంతో భౌగోళికంగా, రాజకీయపరంగా ముప్పు ఉందని ఆందోళన చెందుతున్నారు. అయితే, కొవిడ్ సమయంలో డ్రాగన్ కఠిన ఆంక్షల వల్ల కలిగిన ఆర్థిక నష్టం నుంచి, పేదరికం నుంచి తప్పించుకునేందుకే తాము అమెరికాకు వచ్చినట్లు చైనా వలసవాదులు కొందరు చెబుతున్నారు. ఇక్కడా కూడా తమ జీవితాలు తాము ఊహించుకున్నట్లు లేవని, చాలా కష్టపడాల్సి వస్తోందని వాపోయారు. ట్రంప్ ప్రసంగాలు చైనాతోపాటు ఇతర ఆసియా దేశాల పౌరులపై ద్వేషాన్ని పెంచుతాయని, చైనీయులపై ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సింథియా చోయ్ అన్నారు. అనేక మంది ఆసియన్ అమెరికన్లలో భయం నెలకొందని, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించేందుకు వెనకాడుతున్నారని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఏసియన్ పసిఫిక్ అమెరికన్స్ డైరెక్టర్ గ్రెగ్ ఓర్టాన్ అభిప్రాయపడ్డారు.

# తొలిసెట్‌గా 14 మందికి సిఎఎ సర్టిఫికెట్లు

**న్యూఢిల్లీ,మే 15:** పౌరసత్వ సవరణ చట్టం అమలులోకి వచ్చి, నిబంధనలు సవరించి నోటిఫైచేసిన తర్వాత మొట్టమొదటిగా 14 మందికి సిఎఎ సర్టిఫికేట్లు పంపిణీచేసారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లనుంచి వచ్చిన ముస్లిమేతర వలసజీవులకు ఈ సర్టిఫికేట్లు అందుతాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం 2014 డిసెంబరు 31కి ముందున్న వారికి ఈ సర్టిఫికేట్లు అందుతాయి. ఇపుడు ఆ పరిమితిని 11 ఏళ్లనుంచి ఐదేళ్లకు కుదించారు. కొత్తగా పౌరసత్వ సవరణ నిబంధనలను నోటిఫైచేసినతర్వాత మొదటిసెట్‌కింద 14 మందికి సిఎఎ సర్టిఫికేట్లను ప్రధానంచేసినట్లు కేంద్ర హోంశాఖ ప్రకటించింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి జఅయ్‌భల్లా వీరికి పౌరసత్వ పత్రాలను అందచేసారు. 2019లోనే సిఎఎను చట్టంకిందకు తీసుకువచ్చారు. బంగ్లాదేశ్; పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లలోనిముస్లిమేతరులు హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, క్రైస్తవులు కూడా వీరిలో ఉన్నారు. రాష్ట్రపతి ఆమోదం పొందినా ఇందుకు సంబంధించిననిబంధనలు ఈఏడాది మార్చి 11వ తేదీ మాత్రమే నోటిఫై అయ్యాయి. నాలుగేళ్ల తర్వాత నిబంధనలు రూపొం



దించారు. కరోనా మహమ్మారికారణంగా సిఎఎ అమలులో జాప్యం జరిగిందని కేంద్రం అప్పట్లో ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలముందు అమలుచేస్తున్నారంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనని విపక్షాలు మండిపడ్డాయి. ఇస్లాంను ఆచరించే ఏ ముస్లింపట్ల వ్యతిరేకత ఉండదని, ఎలాటి అడ్డంకులు ఉండవని ప్రస్తుత భారత చట్టాలప్రకారం దేశ పౌరసత్వం కోసం దరఖాస్తుకు ఎలాంటి సమస్యలు ఉండబోవని హోంశాఖ స్పష్టంచేసింది.సిఎఎ అమలుపై దేశంలోని అనేకప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు ఎక్కువ జరిగాయి. విపక్షాలు వీటిపై ధ్వజ మెత్తుతూ అక్రమ వలసజీవులంతా భారత పౌరసత్వం పొందుతారని వాదించాయి. ముస్లిం జనాభా ఎక్కువ ఉన్న దేశాల్లో మైనార్టీలు ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్నారని అందు వల్లనే వలసలు వస్తున్నారని భారత్ స్పష్టం చేసింది. అందుకోసమే వారి భవిష్యత్తు జీవితానికి భరోసా కల్పించేందుకు సిఎఎ అమలు చేస్తున్నట్లు సమర్థించింది. అయితే ఈ పౌరసత్వ చట్టం అక్రమ వలసదారుల అప్పగింత వ్యవహారాలను పర్యవేక్షించబోదని హోంశాఖ వెల్లడించింది.

# ముసుగు మనుషుల దాడి: డ్రగ్‌లార్డ్ 'ది ఫై'ని విడిపించుకుని పారిపోయిన గ్యాంగ్!




**పారిస్, మే 15:** ఫ్రాన్స్‌లో డ్రగ్స్ గ్యాంగ్ భీభత్సం సృష్టించింది. తమ నాయకుడిని తరలిస్తున్న కాన్వాయ్‌పై హాలీవుడ్ సినిమా తరహాలో భారీ గన్స్‌తో దాడి చేసి గార్డులను చంపి మరీ గ్యాంగ్ లీడర్‌ను విడిపించుకుపోయింది. దీంతో ఫ్రాన్స్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. నిందితుల కోసం దేశవ్యాప్తంగా గాలింపు మొదలుపెట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద కొకైన్ మార్కెట్‌గా పేరున్న ఫ్రాన్స్‌లో మహమ్మద్ అమ్రా ఓ మాదకద్రవ్యాల గ్యాంగ్‌కు అధిపతి. 'దిఫ్లై' పేరుతో అమ్రాను పిలుస్తారు. అతడిని అరెస్టు చేసిన అధికారులు కోర్టులో ప్రవేశపెట్టగా ఓ దోపిడీ కేసులో మే 10న 18 నెలలు శిక్షపడింది. మరో కేసులో విచారణ నిమిత్తం 35 మైళ్ల దూరంలోని రోయూన్ పట్టణం నుంచి నార్మండీలోని ఎవురెక్స్‌కు తీసుకుని జైలు సిబ్బంది కాన్వాయ్‌తో బయల్దే రారు. మార్గం మధ్యలో ఇంక్రావిల్లే అనే ప్రాంతంలోని టోల్‌బూత్ దాటుతుండగా ఓ నల్ల ఎస్‌యువి కారు ఎదురుగా వచ్చి కాన్వాయ్‌ను ఢీకొంది. వెంటనే కొందరు గన్‌మెన్‌లు ఆటోమేటిక్ ఆయుధాలతో విచక్షణా రహితంగా ఆ కాన్వాయ్ చుట్టు తిరుగుతూ కాల్పులు జరపడం మొదలుపెట్టారు. ఈ ఘటనలో ముగ్గురు గార్డ్స్ చనిపోగా మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆ సాయుధులు 'దిఫ్లై'ను తీసుకుని రెండు కార్లలో పరారయ్యారు. కొంత దూరంలో ఈ వాహనాలకు నిప్పు పెట్టి వేరే వాటిల్లో వెళ్లిపోయారు. ఈ ఘటన ఫ్రాన్స్‌ను కుదిపేసింది. అధ్యక్షుడు మేక్రాన్ స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం మొత్తం బాధితుల పక్షాల ఉందన్నారు. ఈ దాడి చేసిన వారిని ఖచ్చితంగా శిక్షించి తీరుతామని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో మాదకద్రవ్యాల వినియోగంపై ప్రభుత్వం ఒక నివేదిక విడుదల చేసింది. డ్రగ్స్ సంబంధించిన హింస భవిష్యత్తులో గణనీయంగా పెరిగిపోతుందని దానిలో ఆందోళన వ్యక్తం చేసింది. అదే రోజు ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. వాస్తవానికి రెండ్రోజుల క్రితం కూడా జైల్లో ఊచలు కోసి పరారయ్యేందుకు 'డిఫ్లై' ప్రయత్నించాడు.

కానీ ఆ ప్రయత్నం విఫలమైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో టోల్‌బూత్ వద్ద దాడిని ప్లాన్ చేసినట్లు అను మానిస్తున్నారు. ఇతడికి ఫ్రాన్స్‌లోనే అత్యంత శక్తిమంతమైన బ్లాక్స్ గ్యాంగ్‌తో సంబంధాలున్నాయి.

# 'పోల్' పదనిసలు



అనంతనాగ్ జిల్లాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఫరూక్ అబ్దుల్లా

## ఇండియా కూటమికి బయటినుంచే మద్దతు

### బెంగాల్ దీదీ మమతా బెనర్జీ

**కోల్‌కత్తా,మే 15:** ఇండియా కూటమిలో తన భాగస్వామ్యాన్ని బెంగాల్ టిఎంసి అధినేత్రి పెండింగ్‌లో ఉంచారు. ఇండియా బ్లాక్‌తో సీట్ల షేరింగ్ దగ్గర్నుంచి కూడా మమతా బెనర్జీ కూటమి భాగస్వామ్య పార్టీలతో అంటీముట్టనట్లుగానే ఉంటున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీతో ఎలాంటి పొత్తులు లేవని, సీట్ల షేరింగ్‌కూడా లేదని ప్రకటించేసారు. ఇపుడు మమతా తన ధోరణిని కొంత సడలించుకున్నారు. ఇండియా కూటమికి బయటి నుంచి మద్దతిస్తానని ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వస్తే తాము బయటినుంచే కూటమికి మద్దతిస్తామని వెల్లడించారు. ఇండియా కూటమికి నాయకత్వ బాధ్యతల్లో సహకరిస్తామని, అన్ని అంశాల్లో కూడా తాము బయటినుంచే మద్దతిస్తామని అన్నారు. దీనితో కూటమి పరంగా ప్రభుత్వం ఏర్పడుతుందని, బెంగాల్‌లో కూడా నా సోదర సోదరీమణులు, తల్లులు ఎలాంటి సమ్యలు ఎదుర్కొనే అవకాశం ఉండదని అన్నారు. 100 రోజుల ఉపాధి పథకంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఇండియా బ్లాక్‌కు కొన్ని స్పష్టమైన సూచనలు కూడాచేసారు. సిపిఎంను చేర్చుకోకూడదని, తన ప్రగాఢ ప్రత్యర్థి బెంగాల్



కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి పార్టీ బెంగాల్ కాంగ్రెస్‌ను చేర్చుకోరాదని ఆంక్షలుపెట్టారు. ఇండియా కూటమి బెంగాల్‌కాంగ్రెస్, సిపిఎంను లెక్కలోకి తీసుకోకూడదని, ఈ రెండు కూడా మాతో లేవని, ఈ రెండూ కూడా బిజెపితో ఉన్నాయని నేను ఢిల్లీస్థాయి రాజకీయాలపైనే మాట్లాడుతున్నట్లు మమతా దీదీ చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో 70శాతం సీట్లలోపోలింగ్ పూర్తయిందని, కేవలం మూడు రౌండ్ల ఎన్నికలేమిగిలి ఉన్నాయని, ప్రతి విడతలోను బెంగాల్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు. బిజెపికి హిందీ ప్రాంతంలో సీట్లు తగ్గుతున్నాయని ఈలోటును దక్షిణాదినుంచి బెంగాల్‌నుంచి భర్తీచేసుకోవాలని చూస్తోందని విమర్శించారు. 42 స్థానాలపై కన్నేసిన హోంమంత్రి అమిత్‌షా, ప్రధానిమోడీలు పదేపదే రాష్ట్రంలో పర్యటిస్తున్నారని ఆమె విమర్శలు చేసారు.




## కంగనా రనౌత్ ఆస్తులు రూ.91 కోట్లు

**న్యూఢిల్లీ, మే 15:** బాలీవుడ్ నటి, లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంగనారనౌత్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.91 కోట్ల విలువ చేసే ఆస్తులు తన పేరుతో ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారు. అఫిడవిట్ వివరాల ప్రకారం రూ.63కోట్ల స్థిరాస్తులు, రూ.29 కోట్ల చరాస్తులు కంగనా కలిగి ఉన్నారు. నగదు రూపంలో తన చేతిలో 2లక్షలు ఉన్నట్లు కంగనా వెల్లడించారు. 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ.4కోట్ల12లక్షల పై చిలుకు ఆదాయం పన్నుగా చెల్లించారు. సొంతంగా తనకు బిఎండబ్ల్యు 7 సిరీస్‌తో సహా మూడు లగ్జరీ కార్లు ఉన్నట్లు ప్రకటించారు. కాగా, నటిగా ఆమె చివరిసారిగా 'తేజాస్' అనే చిత్రంలో నటించారు. రెండు పెద్ద చిత్రాలు చేతిలో ఉన్నాయి.

## 400 సీట్లు గెలిస్తే.. భారత్‌లో పీవోకే విలీనం ఖాయం : హిమంత బిశ్వశర్మ



**న్యూఢిల్లీ, మే 15:**మరోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపడితే .. మోడీ సర్కారు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని, పీవోకేను భారత్ విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.ఎన్నికల్లో కాషాయ పార్టీ 400 సీట్లు గెలిస్తే .. పాక్ ఆక్రమిత ఆలయాన్ని నిర్మిస్తామని కూడా చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న బిశ్వశర్మ ఈ వ్యాఖ్యలు చేశారు.'డబుల్, ట్రిపుల్ సెంచరీలు ఎందుకు చేశారని సచిన్ తెండూల్కర్‌ను అడిగితే ఈ ప్రశ్నకు సమాధానం ఉండదు. అదే విధంగా గతలోక్‌సభ ఎన్నికలోలన 300 సీట్లతో గెలుపొందిన బీజేపీ అయోధ్యలో రాముడి ఆలయం నిర్మించింది. ఈ ఎన్నికల్లో ఒకవేళ 400 సీట్లు సొంతం చేసుకుంటే శ్రీకృష్ణుడి జన్మస్థలం మధురలో దేవాలయాన్ని వారణాసిలో బాబా విశ్వనాథ ఆలయాన్ని నిర్మిస్తుంది. దీంతోపాటు పీవోకేసు భారత్‌లో విలీనం చేసేందుకు కృషి చేస్తుంది' అని హిమంత్ బిశ్వశర్మ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో పీవోకే అంశంపై పార్లమెంట్‌లో ఎలాంటి చర్చజరగలేదు. ఆ పార్టీ హిమంత్ విమర్శలు గుప్పించారు.మరో వైపు పీవోకేలో ప్రస్తుతమున్న పరిస్థితిపై కేంద్ర మంత్రి అమిత్ షా స్పందించారు. ఆర్టిక్ 370 రద్దు తర్వాత పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో శాంతి నెలకొంది. కానీ ప్రస్తుతం అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అజాదీ నినాదాలు వినిపిస్తున్నాయి. త్వరలో పీవోకే భారత్‌లో విలీనం అవుతుందనడంలో సందేహం లేదు. దాన్ని తిరిగి మన దేశంలో కలిపేందకు కృషి చేస్తాం' అని షా పేర్కొన్నారు. పీవోకేలో తీవ్ర దుమారం చెలరేగుతోంది. సోషల్ మీడియా, వాటిని చూస్తున్నాం. అక్కడి పరిస్థితులను విశ్లేషించడం కష్టమే. కానీ అక్కడ నివసిస్తున్న వారంతా జమ్మూలో ఉంటున్న వారితో తమ పరిస్థితిని పోల్చుకుంటున్నాం. ఈవిషయం నిజమని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అక్కడ జరుగుతోన్న అభివృద్ధి ప్రజ లంతా కళ్లారా చూస్తున్నారు. అని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.



రాయ్‌బరేలీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంకా గాంధీ

# 18 నుంచి కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తుల స్వీకరణ

## జూన్ 17 వరకు అపరాధ రుసుం లేకుండా అవకాశం

### నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024కి దరఖాస్తులను ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్లఓ స్వీకరించనున్నారు. జూన్ 17 వరకు దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా స్వీకరించనున్నారు. జులై 5 నుంచి పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వీటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. జూన్ 17 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో జూన్ 25 వరకు.. రూ. 2000 అపరాధ రుసుంతో జూన్ 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జులై 5 నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. గత ఏడాది 68,543 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,665 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 56 వేల మంది అర్హత సాధించారు. అందులో 24వేల మంది వరకు అడ్మిషన్లు పొందారు.

# ఖరీఫ్‌లో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** వచ్చే ఖరీఫ్ లో రాష్ట్రంలో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఇందుకు అనుగుణంగా బిజి 2 విత్తనాలను ఈ నెలాఖరు నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 2021లో 60.53 లక్షల ఎకరాలు ఉన్న పత్తి విస్తీర్ణం క్రమంగా తగ్గుతూ గత ఖరీఫ్ నాటికి 45.17 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. అయినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఈ సారి విస్తీర్ణం పెరిగే వీలుందని చెప్పారు. గత ఏడాది తెలంగాణలో 90 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అమ్ముడు పోగా, ఈ సారి 1.20 కోట్ల ప్యాకెట్లు మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. దీనికి సంబంధించి ఇప్పటికే విత్తన కంపెనీలతో పలు మార్లు సమావేశం జరిపామన్నారు.

కేంద్రం నిర్ణయిం చిన ధర ప్రకారం పత్తి ప్యాకెట్ గరిష్ట ధర 864 రూపాయలుగా ఉందని, దీని కంటే ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకు జిల్లాల వారీగా తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి అమ్మకాలను పర్యవేక్షించడంతో పాటు, నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

# సిఎం రేవంత్ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, ఉద్యోగులపై అభాండాలా?

## మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఖండన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** కరెంట్ కోతల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద ఆభాండాలు మోపడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగ వైఫల్యాలకు నేనే బాధ్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వైఖరి ఆడరాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం, 24 గంటల పాటు నిరంతరగా విద్యుత్ సరఫరా చేసేందుకు... విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్టమైన వ్యవస్థను నిర్మించిందని... రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని గుర్తు చేశారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని, గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంద న్నారు. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్‌రెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బ తీయడమేనన్నారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం పెట్టడమే తప్ప కరెంట్ కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి సిఎంకు లేకపోవడం దురదృష్టకరమన్నారు.

# మానవ సర్వలక్షణాల సమాహారం కెకెఆర్

## తత్త్వశాస్త్ర ఆచార్యుడు అడ్లూరి రఘురామరాజు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 15, ప్రభాతవార్త :** సమాజంలోని అసమానతలతో వంచితులైన బలహీనుల పక్షపాతి, సర్వమానవాళి సమానత్వం, సౌభాగ్యం కోరుకునే దైన్యం ఎరుగని తన పొరపాటును కూడా నిర్దాక్షిణ్యంగా ఖండించుకోగలిగిన మహామనీషి కేకే రంగానాథాచార్యులని తిరుపతికి చెందిన ప్రముఖ తత్త్వశాస్త్ర ఆచార్యుడు అడ్లూరి రఘురామరాజు అన్నారు. బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో బుధవారం రాత్రి కేకేఆర్ తృతీయ వర్ధంతి సమావేశంలో ఆదునిక- ఆధునికానంతరత అనే అంశంపై రఘురామరాజు సుదీర్ఘ ప్రసంగం కావించారు. ఈ సందర్భంగా ఆయన కేకేఆర్ సాహితీ వ్యక్తిత్వం గురించి తెలుపుతూ ఆయనొక సామాజిక చైతన్యం కలిగిన ఉత్తమ మానవుడు, నిరాడంబరుడని, ఆయనకు ఎదుటి వ్యక్తికి విలువకట్టే సమదృష్టి అలవడిందని అన్నారు. సమాజ సాహిత్య పరిణామాలను నిశితంగా గమనించడమే కాకుండా పరిస్తుతిని, ఆత్మస్తుతిని అసహ్యించుకున్నారని, పీఠాధి పత్యాలను, పీఠాధిపతులనూ ధిక్కరించిన అహంకారం లేనివాడని కొనియాడారు. 2వేల సంవత్సరాల తెలుగుభాషను, వెయ్యి సంవత్సరాల తెలుగు సాహిత్యాన్ని దర్శించి సమాజ సాహిత్య అనుబంధాన్ని విశ్లేషిస్తూ భాషా సాహిత్య విమర్శరంగాల్ని కొత్తపుంతలు తొక్కించి భావితరాలకు మార్గదర్శకుడుగా నిలిచి మనంతరం ఆత్మీయంగా కేకేఆర్ అని పిలుచుకొనే ఆచార్య కోయిల్ కందాడై రంగనాథాచార్యులని వివరించారు.



కెకెఆర్ సాహితీ వ్యక్తిత్వ ప్రసంగవ్యాసాల సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న స్వభావ్, చంద్రశేఖరరెడ్డి, రఘురామరాజు, ఊర్మిళ తదితరులు

చివరిగా కేకేఆర్ సాహిత్య వ్యక్తి త్వంపై డా. డి.చంద్రశేఖరరెడ్డి, భాష వ్యాకరణలో కేకేఆర్ కృషిపై ఆచార్య అయినవోలు ఉషాదేవ, పీఠికలు వ్యాసాల గురించి డా. కె.శ్రీనివాస్, కవిత్వం కథానికలపై కేకేఆర్ విశ్లేషణ గురించి దార్ల వెంకటేశ్వరరావు, కేకేఆర్ విశ్లేషించిన సాహితీ ప్రముఖుల వ్యక్తిత్వంపై పిల్లలమర్రి రాములు తదితరుల ఉపన్యాసాల సంకలనం కేకేఆర్ సాహితీ వ్యక్తిత్వం ప్రసంగ వ్యాసాల పుస్తకాన్ని ఆయన మనుమడు స్వభావ్ రాములు, చంద్రశేఖరరెడ్డి, రఘురామరాజు, ఊర్మిళ, సుమన్‌లతో కలిసి ఆవిష్కరించారు.

# మహిళా వైద్యాధికారులపై డిఎంహెచ్ఒ లైంగిక వేధింపులు

## కలెక్టర్‌కు ఫిర్యాదు, విచారణ చేపట్టిన రాష్ట్ర వైద్యాధికారి

## బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కామారెడ్డి జిల్లా వైద్య శాఖాధికారిపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ విచారణ చేపట్టింది. తమపై కామారెడ్డి డీఎంహెచ్‌వో లక్ష్మణ్‌సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ 20 మంది మహిళా మెడికల్ ఆఫీసర్లు రాష్ట్ర వైద్య శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు పది రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. దీంతో పాటు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశారు. ఈ విచారణలో మహిళా మెడికల్ అధికారులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారి ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

సుదీర్ఘంగా విచారణ చేపట్టిన రాష్ట్ర వైద్యాధికారి డా.అమర్‌సింగ్ విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా మెడికల్ ఆఫీసర్లకు మద్దతుగా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి విచారణ చేపడుతున్న కార్యాలయానికి వచ్చారు. కాగా, ఈనెల 8న జరిగిన సమావేశంలో మహిళా వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన మహిళా వైద్యాధికారులు జిల్లా కలెక్టర్‌తోపాటు వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మహిళా వైద్యులు ఇచ్చిన ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర వైద్యశాఖ దీనిపై విచారణకు ఆదేశించింది.

# ఘాటెక్కిన మిర్చి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పచ్చి మిర్చి ఘాటెక్కి వినియోగదారుల కళ్లల్లో నీళ్లు తెప్పిస్తున్నాయి. మిర్చి ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడు బెంబేలెత్తుతున్నాడు. వారం రోజుల క్రితం వరకూ కిలో 50 రూపాయల నుండి 60 రూపాయలు పలికిన ధర ఇప్పుడు రెట్టింపైంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో 120 రూపాయలు వరకూ ధర పలుకుతోంది. ఇక సూపర మార్కెట్లు, ఆన్‌లైన్‌లోను ఈ ధరు మరింత అధికంగా ఉన్నాయి. వేసవి ప్రభావంతో రాష్ట్రంలో పచ్చి మిర్చి సాగు తగ్గడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

# మరో రూ.1,000 కోట్లు అప్పు చేసిన సర్కార్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో తాజాగా వేలం వేయడం ద్వారా ఈ అపుపన చేసింది. ఇందుకు 17 ఏళ్ల కాలపరిమితితోనూ, 7.44 శాతం మేర వార్షిక వడ్డీకి ఈ రుణం సేకరించింది. కాగా ఇదే నెలలో ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో ఇదే నెలలో వేలం వేయడం ద్వారా 3 వేల కోట్ల రూపాయలను సేకరించింది. తాజాగా ఇప్పుడు మరో 1,000 కోట్ల రూపాయల రుణాన్ని సేకరించడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంత వరకూ 6,500 కోట్ల రూపాయలు అప్పు చేసినట్లవుతుంది.

# ఆర్టీసీలో ఇక డ్రైవర్ కమ్ కండక్టర్ పోస్టులు

## నిర్వహణా వ్యయం తగ్గించుకునేందుకే..

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** నిరుద్యోగులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పనుంది. ఆర్టీసీలో నియామకాలకు త్వరలోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అయితే ఇందులో డ్రైవర్ కమ్ కండక్టర్ పోస్టులు ఉండనున్నట్లు సమాచారం. జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసుల్లో డ్రైవర్ కండక్టర్ డ్యూటీ ఒకరే చేసేలా నియామకాలు చేపట్టనున్నారు. ప్రస్తుతం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు మినహా మిగతా సర్వీసులు అన్నింటికి డ్రైవర్‌లే టికెట్లు జారీ చేస్తుండగా కొన్ని నాన్ స్టాప్ సర్వీసుల్లో నిర్ధారిత పాయింట్ల వద్ద కండక్టర్లు బస్సు ఎక్కి టికెట్లు జారీ చేసి దిగిపోతున్నారు. నిర్వహణాపరమైన వ్యయ భారం తగ్గించుకునే క్రమంలో డ్రైవర్ కమ్ కండక్టర్ పేరుతో పోస్టులు భర్తీ చేసే యోచనలో టీఎస్ఆర్టీసీ ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. కాగా, ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు సంస్థ అధికారులు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రెండు డ్యూటీలను ఒకేవ్యక్తి నిర్వహించేలా చూస్తున్నారు. దీని వల్ల ఆర్టీసీకి వేతనాలు రూపంలో భారీగా ఆదా అవుతుందని సంస్థ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు ఆర్టీసీ ఇప్పటికే టికెటేతర ఆదాయంపై సైత దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే కార్గో సేవలు అందిస్తుండగా, దీని ద్వారా సంస్థగా ప్రతీ ఏటా భారీగానే ఆదాయం సమకూరుతోంది. కాగా, ఆర్టీసీలో ప్రస్తుతం 2 వేల వరకూ డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయడానికి సంస్థ యాజమాన్యం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డ్రైవర్ల నియామకానికి సంబంధించిన ప్రతిపాదిత ఫైల్ సీఎం పరిశీలనకు వెళ్లనుంది. సీఎం ఆమోదముద్ర వేస్తే వెంటనే కొత్త డ్రైవర్‌ల పోస్టుల నియా మకానికి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** మే 27న జరగనున్న శాసనమండలి నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి,ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎ.మహేశ్వర్‌రెడ్డి,సీనియర్ నేత ఈటల రాజేందర్ సహా పార్టీ సీనియర్ నేతలంతా పాల్గొన్నారు. బిజెపి నుంచి గుజ్జుల ప్రమేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డితో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇండిపెండెంట్‌గా అశోక్(అశోక్ సర్) అనే వ్యక్తి పోటీ చేస్తున్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి.

# చెట్టును ఢీకొట్టిన కారు.. పెట్రోల్ లీకై దగ్ధం

## దంపతుల మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**బోనకల్, మే 15, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని ముష్టి కుంట్ల గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామానికి చెందిన కొత్తూరు సూర్య నారాయణ (92) వృత్తిరీత్యా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా పనిచేసి మధిరలో స్థిరపడ్డారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమారుడి ఇంటి వద్ద ఉంటున్న సూర్యనారాయణ దంపతులు ఖమ్మంలో నివా సం ఉంటున్న పెద్ద కుమారుడి ఇంటికి బయలు దేరారు. మధిర నుంచి కారులో బయలు దేరగా, వారితో పాటు వారి మనవడు అనిల్, కేర్ టేకర్ నాగరాజు కారులో ఉన్నారు. ఈ క్రమంలో ముష్టికుంట్ల గ్రామ సమీపంలో ప్రమాద వశాత్తు కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక సీటులో కూర్చున్న సూర్యనారాయణ దంపతులు అక్కడిక్కడే మృతి చెందారు. అనిల్, నాగరాజులు తీవ్ర గాయాలతో కారులో ఇరుక్కుపోగా సమీపంలో ఉన్న వారు అతికష్టం మీద వారిని బయటికి లాగారు. గాయపడ్డ ఇద్దరిని 108 ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం రిగిన తర్వాత కారులో పెట్రోలు పైపు పగలడంతో మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధమైంది. దీంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడడంతో కొంతసేపు భయానక వాతావరణం నెలకొంది. ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న మధిర సిఐ మధు, బోనకల్ ఎస్ఐ మధుబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బుధవారం బోనకల్ మండలం ముష్టికుంట్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దగ్ధమవుతున్న కారు ఇన్‌సెట్- వృద్ధ దంపతులు (ఫైల్)

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువు నేటి వరకు

## అపరాధ రుసుం రూ. 1000తో అవకాశం

### ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి అపరాధ రుసుంతో నేడు(మే 16 గురువారం) అవకాశం కల్పించారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే 2 వరకు ఉన్న గడువును కాస్త అపరాధ రుసుం లేకుండా మే4 వరకు పొడిగించారు. ఇప్పుడు అపరాధ రుసుం రూ. 1000తో నేడు కూడా చెల్లించడానికి అవకాశం కల్పించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహిస్తారు. జూన్ 10న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తారు. జూన్ 11న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను.. జూన్ 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను గత నెల ఏప్రిల్ 24న ఇంటర్ ఫలితాలు జారీ చేసిన రోజునే షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

# బిసి రిజర్వేషన్లు 50 శాతం పెంచాకే 'స్థానిక' ఎన్నికలు జరపాలి

## లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 15, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు ముగిసిన వెంటనే జూన్ చివరి వారంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో బిసిల కులగణన చేపట్టి బిసిల రిజర్వేషన్‌లు 22 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. అలాగే ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన విధంగా బిసిల జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను 50 శాతానికి పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంకా కులగణన చేపట్టలేదని, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే కులగణన జరిపి లెక్కలు తీసి బిసి రిజర్వేషన్లను 50 శాతానికి పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కోరారు. బిసి రిజర్వేషన్‌లను 50 శాతానికి పెంచకుండా ఎన్నికలను జరగనీయబోమని హెచ్చరించారు. ఈ మేరకు సిఎంకు బుధవారం ఆర్. కృష్ణయ్య లేఖ రాశారు. 1986లో బిసి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్పందించి బిసిలకు జెడ్‌పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో 20శాతం రిజర్వేషన్‌లు కల్పించారని, బిసిల రిజర్వే షన్‌లను 50 శాతానికి పెంచాలని తమ సంఘం ఆరు సంవత్సరాలపాటు సుదీర్ఘంగా ఉద్య మాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్పందించి 20 శాతం నుంచి 34 శాతానికి పెంచారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు తరువాత రిజర్వేషన్‌లు 22 శాతానికి తగ్గాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థలో బిసిల రిజర్వేషన్‌లను 50 శాతానికి పెంచాకే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.

# ఎక్సైజ్ శాఖకు కాసుల పంట

## గత మూడు నెలల్లో భారీగా విక్రయాలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు ఎక్సైజ్ శాఖ ఖజానా నింపాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రాష్ట్రంలో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. ముఖ్యంగా వేసవి కాలం వచ్చిందంటే చాలు బీరు వైపు చూసే మద్యం ప్రియులు ఈసారి కూడా బాగానే లాగించేశారు. తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సమాచారం మేరకు ఈఏడాది గత నెల 9 నుంచి ఈనెల వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.3 వేల కోట్లకు పైగా మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. వీటిలో 38.66 లక్షల కేస్‌ల లిక్కర్, 56.76 లక్షల కేస్‌ల బీర్ల అమ్మకాలు జరిగాయి. కాగా, ఈ ఏడాది బీర్ల అమ్మకాలలో 20 శాతం పెరుగుదల నమోదైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మినహాయిస్తే ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కువ విక్రయాలు నమోదయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల సందర్భంగా మద్యం ప్రియులు ఫుల్లుగా తాగేశారు. ఈ జిల్లాలో మద్యం విక్రయాలు భారీ ఎత్తున జరగడంతో ప్రభుత్వానికి రూ.కోట్లలో ఆదాయం సమకూరింది. ఈ సందర్భంగా కేవలం మూడు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగాయి. దీంతో ఈ జిల్లా మద్యం అమ్మకాలలో చరిత్ర సృష్టించింది. ఇందులో 55,660 ఐఎంఎల్ కార్టన్లు, 72,669 కార్టన్ల బీరు డిపోల నుంచి ఖరీదు చేశారు. వీటితో పాటు ఇప్పటికే మద్యం దుకాణాల్లో సుమారు రూ.10 కోట్ల మేర మద్యం నిల్వలు ఉన్నట్లు అంచనా. ఆ తరువాత నారాయణపేట, నాగర్‌కర్నూలు, వనపర్తి, గద్వాల జిల్లాల్లో భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఇదిలా ఉండగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మద్యం విక్రయాలు భారీ స్థాయిలో జరిగాయి. గత ఏడాది మార్చిలో రూ.2 వేల 357 కోట్ల విలువైన లిక్కర్ అమ్మకాలు జరుగగా వాటిలో 27 లక్షల 63 వేల 924 లిక్కర్ కేసులు, 9 లక్షల 78 వేల 331 బీర్ కేసులు అమ్ముడుపోయాయి. ఒక్క మార్చి నెలలోనే 9.87 శాతం అమ్మకాల పెరుగుదలకు ఏప్రిల్, మే నెలల్లో ఎన్నికల ఆంక్షలు ఉండటమే కారణమని అంచనా వేస్తున్నారు. మరోవైపు, వచ్చే నెల 4వ తేదీ వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. అయినప్పటికీ సోమవారంతో ఎన్నికల ప్రక్రియ ముగియడంతో ఆ మరుసటి రోజు నుంచే ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుందని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చిక్కిన ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ మాయగాడు

## బోగస్ బ్యాంకు ఖాతాలతో కోట్ల రూపాయల గోల్‌మాల్ వ్యవహారాలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** క్రికెట్ బెట్టింగ్ చాలాకాలం నుంచి కొనసా గుతుండడం తెలిసిందే. ఇందులో ఫంటర్లు పందెంరాయుళ్ల నుంచి నేరుగా లేదా ఫోన్‌ల ద్వారా డబ్బులు వసూలు చేస్తుంటారు. అయితే దీనికి భిన్నంగా కొత్త తరహాలో ఇతరుల బ్యాంకు ఖాతాల (భోగస్ ఖాతాలు)తో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించిన ఓ బడా క్రిమినల్‌ను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది.

ఈ సందర్భంగా నిందితుడి వద్ద నుంచి రెండు లాప్‌టాప్‌లు, ఏడు సెల్‌ఫోర్లు, మరో ఏడు సిమ్ కార్డుల సహా మరికొన్నింటిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డిజి శిఖాగోయల్ బుధవారం మీడియాకు వెల్లడిం చారు. ఖమ్మం పట్టణానికి చెందిన కీసర కేశవరెడ్డి (33) కొంతకాలంగా బెంగళూరులో వుంటూ ఆన్‌లైన్ పద్దతిలో క్రికెట్ బెట్టింగ్ చేయసాగాడు. ఈ తరహా బెట్టింగ్ కొన్నిచోట్ల జరుగుతున్నా దక్షిణాది రాష్ట్రాల్లో భారీ ఎత్తున సాగడం ఇదే తొలిసారి. కాగా తనకు సోషల్ మీడియా ద్వారా పరిచయం అయిన వ్యక్తులతో కలిసి కేశవ రెడ్డి ఒక గ్రూపును తయారు చేసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు తెరతీశాడు. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లాలోని భైంసా సహా పలు ప్రాం తాలలో కొందరు వ్యక్తుల ద్వారా అక్కడ వుండే కొందరిచేత బ్యాంకు ఖాతాలు తెరిపించి వా రి పాస్ పుస్తకాలు, ఎటిఎం కార్డులు, చెక్ బుక్కులను తన వద్దకు తెప్పి ంచుకునేవాడు. ఇలా చేసినందుకు బ్యాంకు ఖాతా తెరిచి పాస్ పుస్తకం సహా ఎటిఎం వగైనా అన్నింటిని తనకు ఇచ్చినందుకు ఖాతాదారుడికి ఐదు వేల రూపాయలు చెల్లించేవాడు. కాగా తనతో ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడే వ్యక్తులకు ఈ బ్యాంకు ఖాతాలు ఇచ్చి బెట్టింగ్ తాలూకు నగదును వీటిలో జమా చేయాలని సూచించేవాడు, మొత్తం మీద కేశవ రెడ్డి 125 భోగస్ బ్యాంకు ఖాతాలను కలిగివున్నాడని తేలింది. కాగా ఇదే కేసుకు సంబంధించి ఇంతకు ముందు ప్రణయ్ షిండే, వణికార్ రవి, అంగుల లక్ష్మణ్ అనే నేరగాళ్లను వారం రోజుల క్రితం సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. అయితే ఇదే కేసులో తప్పించుకు తిరుగుతున్న కేశవ రె డ్డిని బుధవారం నాడు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి రెండు లాప్‌టాప్‌లతో పాటు ఏడు సెల్‌ఫోన్లు, ఏడు సిమ్ కార్డులు, 22 సిం కార్డుల రసీదులు, పది బ్యాంకు పాస్ పుస్తకాలు, పది డెబిట్ కార్డులు జప్తు చేశారు. నిందితుడిని రిమాండుకు తరలించారు.

# 26 యేళ్లుగా పొరిగింట్లోనే బందీ!

### అల్జీరియాలో వింత ఘటన



**అల్జీర్స్, మే 15:** 26 యేళ్లక్రితం కనిపించకుండా పోయిన ఒక వ్యక్తి చివరకు పొరుగింటోలనే బందీగా ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన ఘటన అల్జీరియా దేశంలో వెలుగులోకి వచ్చింది. ఆ దేశ న్యాయశాఖ మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం 1998లో అల్జీరియా అంతర్యుద్ధం జరుగుతున్న సమయంలో ఒమార్‌బీ అనే టీనేజర్ కనిపించకుడా పోయాడు. అప్పటికి అతడి వయసు 19 యేళ్లు. ఒమార్‌ను ఎవరో కిడ్నాప్ చేసి చంపేసి ఉంటారని అతడి కుటుంబం భావించింది. కానీ ఇంతకాలం అతడు తన పొరుగింట్లోనే బందీగా ఉన్నట్లు అనూహ్యంగా బయపటడింది. ఒమార్‌ను బంధించిన వ్యక్తి సోదరుడు ఆస్తి తగాదాల గురించి సోషల్ మీడియాలో పంచుకోవడంతో తీగ లాగితే డొంకంతా కదిలినట్లయింది. బాధితుడు ఆ ఇంటి పెరట్లోనే బందీగా ఉన్నట్లు తేలింది. నిందితుడు మరో టౌన్‌లోని మున్సిపాలిటీ కార్యాలయంలో డోర్‌మాన్‌గా పనిచేస్తున్నాడు. అయితే నిందితుడి మంత్ర ప్రయోగం కారణంగా తాను సాయం కోసం గొంతెత్తి పిలవలేకపోయానని బాధితుడు చెప్పినట్లు స్థానిక మీడియా కథనం ప్రచురించింది. ఈ ఘటన అత్యంత దారుణమైనదిగా న్యాయ శాఖ అభివర్ణించింది. బాధితుడికి శారీరక మానసిక చికిత్సలు అందిస్తున్నామని, మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు అల్జీరియా ప్రభుత్వం వెల్లడించింది.

# అంచనా బడ్జెట్‌లో 84 శాతం అమలు

**ఖజానాకు రూ.2,18,566 కోట్ల ఆదాయం**

**ఖర్చు చేసింది రూ.2,11,705 కోట్లు**

**కేంద్రం నుండి గ్రాంటుగా రూ.9,729 కోట్లు**

**2023-24 సంవత్సర తుది లెక్కలు సమర్పించిన కాగ్**

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ వార్షిక అంచనా బడ్జెట్స్ 84 శాతం మేర అధిగమించింది. రాష్ట్ర ఖజానాకు అన్ని విధాలుగాను రూ.2,18,566 కోట్లు రాగా, ఖర్చు చేసింది రూ.2,11,705 కోట్లుగా ఉంది. ఈ మేరకు మార్చి నెలతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన తుది లెక్కలను తేల్చిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వాటి నివేదికలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఆ ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు మొత్తం 78 శాతం మేర రూ.1,69,089 కోట్లు కాగా, బడ్జెట్‌లో రూ.2,16,566 కోట్లు అంచనా వేసింది.

పన్నుల ద్వారా రూ.1,35,540 కోట్లు సమకూరాయి. జీఎస్టీ ద్వారా రూ.46 వేల కోట్లు, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా రూ.14,295 కోట్లు, అమ్మకం పన్ను కింద రూ.29,989 కోట్లు ఖజానాకు చేరాయి. అలాగే ఎక్సైజ్ పన్నుల కింద రూ.20,298 కోట్లు, ఇతర పన్నుల కింద రూ.7,918 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా రూ.16,536 కోట్లు సమకూరాయి. పన్నేతర ఆదాయంగా రూ.22,808 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేయగా, అంతకన్నా ఎక్కువగా రూ.23,819 కోట్లు వచ్చాయి.

కాగా కేంద్రం నుండి గ్రాంటు కింద రూ.41,259 కోట్లు వస్తాయని అంచనా వేయగా, 23.58 శాతం మేర రూ.9,729 కోట్లు మాత్రమే వచ్చాయి. అప్పుల విషయానికి వస్తే అంచనా బడ్జెట్‌లో రూ.38,234 కోట్లు చేసేందుకు అంచనా వేయగా, 129 శాతం అధికంగా రూ.49,440 కోట్లు చేసింది. ఇక సర్కార్ చేసిన మొత్తం ఖర్చులో రెవెన్యూ వ్యయం రూ.1,67,452 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.44,252 కోట్లుగా ఉంది. సాధారణ రంగంపై రూ.55,499 కోట్లు, సామాజిక రంగంపై రూ.67,822 కోట్లు, ఆర్థిక రంగంపై రూ.88,383 కోట్ల వ్యయం చేసింది. సామాజిక పెన్షన్ల నిమిత్తం రూ.16,841 కోట్లు, విద్యుత్, ఆర్టీసీ తదితర రాయితీల కింద రూ.9,410 కోట్లు ఖర్చు చేసింది. అలాగే ప్రధానంగా తెచ్చిన అప్పుల కిస్తీలు, వాటి వడ్డీల కింద రూ.23,337 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకు రూ.38,911 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనన కింద రూ.26,103 కోట్లు ఖర్చు చేసింది.

# రేపటి నుండి సింగిల్ సినీథియేటర్లు బంద్

### ద్వితీయశ్రేణి నగరాలకు మినహాయింపు

### నష్టాలు రావడంతో ఎగ్జిబిటర్ కౌన్సిల్ నిర్ణయం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెల 17వ తేదీ నుండి సింగిల్ స్క్రీన్ థియోటర్లు మూతపడనున్నాయి. సిటీ మినహా రాష్ట్రంలోని మిగిలిన చోట్ల సినిమా థియేటర్లు బంద్ చేయాలని రాష్ట్ర ఎగ్జిబిటర్స్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సినిమాలు లేక థియేటర్లు నడపడం చాలా కష్టంగా ఉన్న నేపథ్యంలో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఎగ్జిబిటర్లు ఇందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఎగ్జిబిటర్స్ కౌన్సిల్ బుధవారం మీడియాకు వెల్లడస్తూ ఈ నెల 17వ తేదీ నుండి రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోని సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసి వేస్తున్నట్లు తెలిపింది. దాదాపు 10 రోజుల పాటు థియేటర్లను బంద్ చేయనున్నట్లు పేర్కొంది. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు యాథాతథంగా నడుస్తాయని ఈ సందర్భంగా ఎగ్జిబిటరు తెలియచేశారు. నిర్వహణ భారం ఎక్కువ కావడంతోనే సింగిల్ స్క్రీన్ థియేటర్లను బంద్ చేయాలని ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. థియేటర్లలో ఒక్కొక్కసారి ప్రేక్షకులతో ఫుల్‌గా ఉన్నా, మరోసారి ఒకే ఒక్క టికెట్ తెగి హాల్ మొత్తాన్ని నడపాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే థియేటర్ల నిర్వహణ ఎక్కువ అవుతుండటం, కరెంటు, గేట్ మ్యాన్ల జీతాలు కూడా రాని సందర్భాలు ఎన్నో ఉన్నాయని వివరించారు. దీనికి తగినట్లుగా ప్రతీ ఏడాది వేసవిలో చిన్నా, పెద్దా సినిమాలు రిలీజ్ అవుతుంటాయని, అయితే ఈ ఏడాది కూడా అలాగే ఉంటుందని ఆశించినా ఒక్క సినిమా కూడా విడుదల కాలేదని వాపో యారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 800 సింగిల్ స్క్రీన్లలో మెజార్టీ థియేటర్లు మూతపడే అవకాశం ఉంది.

# అచ్చంపేటలో బిఆర్ఎస్ నేతలపై దాడి

### ప్రేమను పంచడం అంటే ఇదేనా.. మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో మంగళవారం రోజు (మే 14వ తేదీ) బిఆర్ఎస్ నేతలపై, వారి ఇండ్లపై కాంగ్రెస్ నాయకుల దాడులను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌పై ఆయన స్పందిస్తూ కెటిఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పే ప్రేమను పంచడం అంటే ఇదేనా అని కెటిఆర్ ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రత్యర్థులపై దాడులక పాల్పడు తున్నారని కెటిఆర్ ఆక్షేపించారు. దాడులులలో, దుర్భాషలా డటంలో పోలీసులు కూడా భాగస్వామ్యం కావడం సిగ్గుచేటని కెటిఆర్ మండిపడ్డారు. దాడులకు పాల్పడిన గుండాలు, ప్రేక్షక పాత్ర పోషించిన పోలీసులపై డిజిపి చర్యలు తీసుకోకపోతే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించి న్యాయం జరిగేలా చూస్తామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలపై ఈ దాడులు సాధారణమై పోయాయని ఆరోపించారు. మరోవైపు ఈ దాడి ఘటనను నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఖండించారు. కాంగ్రెస్ శ్రేణులు గులాబీ పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. వారు యథేచ్ఛగా తమ వారిపై హత్యాయత్నం చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఇదేనా ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటే అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ఇదే విషయమై డిఎస్పీతో మాట్లాడితే నిందితులు ఇంకా పరారీలో ఉన్నారని చెబుతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోలీసులు కనీసం ఒక్క నిందితుణ్ణి కూడా పోలీస్ స్టేషన్‌కు తీసుకురాలేకపోయారా అని ప్రశ్నించారు. అలాగే వాళ్ల మీద వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పుడైనా స్థానిక ఎమ్మెల్యేను తీసుకొచ్చి ఠాణాలో ప్రశ్నించాలని, అలాగైతే నిందితులు రెండు నిమిషాల్లో దొరుకుతారని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఒడిశా ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఒడిశా రాష్ట్రంలోని బోలంగిర్ లోక్‌సభ పరిధిలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీతో కలిసి ప్రత్యేక విమానంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క బొలంగిర్ లోక్‌సభ స్థానానికి చేరుకున్నారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ఒరిస్సా రాష్ట్రంలో మూడు దఫాలుగా ప్రచారం నిర్వహించారు. కటక్‌లో ఒకరోజు, భువనేశ్వర్‌లో రెండు రోజుల పాటు, రాయగడ పార్లమెంట్ పరిధిలో రెండు రోజుల పాటు ప్రచారం నిర్వహించారు. తాజాగా నాలుగోసారి ఒడిశా రాష్ట్రంలోని బోలంగిర్ పార్లమెంట్ పరిధిలో ప్రచారం నిర్వహించారు.

# ఎంఐఎం నేతలు రిగ్గింగ్‌కు పాల్పడ్డారు

### రీపోలింగ్‌కు ఎంతదూరమైనా వెళ్లడానికి సిద్ధం

### హైదరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి మాధవీలత

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంఐఎం నేతలు అక్రమ రిగ్గింగ్‌కు పాల్పడ్డారని హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాదవీలత ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ..రిగ్గింగ్ చేసి గెలిచే గెలుపు కూడా ఒక గెలుపేనా అని విమర్శించారు. 16 యేళ్ల ముస్లిం బాలిక రెండుసార్లు ఓటు వేయడానికి వచ్చి దొరికిందని, ఆ బాలికపై కేసు నమోదు చేయకుండా తల్లిదండ్రులకు అప్పగించి పంపిచారని ఆమె ఆరోపించారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్లిన తనపై వేల మంది రౌడీమూకలు దాడికి యత్నించారని రిగ్గింగ్ జరుగుతున్నా..అక్కడ ఉన్న పోలీసుల స్పందించ లేదని మాధవీలత మండిపడ్డారు. ఇది భారత దేశమేనా ..ఇక్క 144సెక్షన్ ఉందడా ..?అని అమె ప్రశ్నించారు. ఈ రిగ్గింగ్‌పై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేశామని, అవసరమైనతే రీపోలింగ్‌కు పెట్టడానికి ఎంతదూరమైన వెళ్లడానికి ఆమె వెల్లడించారు.

అలాగే ముంబైలో ప్రచారానికి వెళ్ళాలని పార్టీ అదేశించిదని తాను అక్కడికి వెళ్లనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

**అసలేం జరిగింది..?**

ఇదిలా ఉంటే పోలింగ్ రోజు హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో వివిధ పోలింగ్ బూతుల్లో పర్యటించిన మాధవీలత ..రిగ్గింగ్ జరుగుతుందనే అనుమానంతో ఓముస్లిం మహిళను బుర్ఖాతీసి ఆమె ముఖాన్ని ఓటర్ స్లిప్‌లో ఉన్న ఫోటోతో సరిపోల్చి చూశారు. ఈఘటన వివాదాస్పదంగా మారడంతో కన్నెర్రజేసిన ఈసీ ..ఆమెపై పలు సెక్షన్లకింద కేసు నమోదు చేయాలని ఆదేశించింది.

ఇసి ఆదేశాల మేరకు ఆమెపై మలక్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగానే హైదరాబాద్‌లో రిగ్గింగ్ జరిగిదని .. రీపోలింగ్ నిర్వహించాలని మాధవీలత డిమాండ్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈమె డిమాండ్‌పై ఈసి ఏవిధంగా రియాక్ట్ అవుతుందో వేచిచూడాలి.

# సచిన్‌టెండూల్కర్ బాడీగార్డు ఆత్మహత్య



**జల్గావ్, మే 15:** మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు భద్రత కల్పిస్తున్న దళంలోని స్టేట్ రిజర్వుపోలీస్ ఫోర్స్ జవాను ప్రకాష్ కాప్దే తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బలవన్మరణానికి పాల్పడటానికి వెనుక వ్యక్తిగత కారణాలే అయి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. తన పూర్వీకుల గ్రామానికి వెళ్లేందుకు ఆతడు కొన్ని రోజులనుంచి లీవ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సర్వీస్ గన్‌తోనే తన మెడలో కాల్చుకున్నాడు. ఆతని వెంట వయసు మళ్లిన వృద్ధ తల్లితండ్రులున్నారు. భార్య ఇద్దరు పిల్లలు, ఒకసోదరుడు కూడా ఉన్నారు. బుధవారం రాత్రి 1.30 నిమిషాలకు ఆతను ఆత్మహత్యకు పాల్పడినట్లుజామ్మేర్‌పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌షిండే తెలిపారు. ఆత్మహత్య వెనుక ఉన్న కారణాలు గుర్తించేందుకు పోలీసులు విచారణచేపడుతున్నారు. కాప్దే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినతర్వాత ఆయన కుటుంబానికి అప్పగిస్తామని, అంత్యక్రియలు పూర్తయిన తర్వాత కాప్దేకుటుంబసభ్యులను విచారిస్తామని షిండే తెలిపారు. ఒక వివైపికి సెక్యూరిటీ ఇస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడంవల్ల రాష్ట్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ వ్యక్తిగతంగా ఈకేసును దర్యాప్తుచేస్తున్నది.

# సిసోడియా రిమాండు పొడిగింపు

### ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో యేడాదికిపైగా వున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోమారు పొడిగించింది. సిసోడియా రిమాండు గడువు బుధవారంతో ముగియడంతో వర్చువల్‌గా ఆయనను సిబిఐ ప్రత్యే క కోర్టు న్యాయమూర్తి కావెరి బవేజ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఈడీ అధికారుల తరపున వాదనలు వినిపించిన న్యాయవాదులు సిసోడియాకు బెయిల్ ఇవ్వరాదని కోరారు. లిక్కర్ స్కాంలో సిసోడియా కీలక నిందితుడని వారు వాదించారు అయితే ఈ వాదనలను సిసోడియా తరపు న్యాయవాది ఖండించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి సిసోడియా రిమాండును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించారు.

మరోవైపు ఇదే కేసులో నిందితుడుగా వున్న అరుణ్ పిళ్లై చేసి న అప్పీల్ ఆధారంగా ఢిల్లీ హైకోర్టు జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా సిసోడియాపై వున్న అభియో గాలకు సంబంధించిన వాదనలు వాయిదా పడింది. 2023 మార్చి 9న సిసోడియాను ఇడి అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటినుంచి ఆయన తీహార్‌జైల్లో రిమాండు ఖైదీగా వున్నారు.

# అంగన్‌వాడీ టీచర్ దారుణహత్య!

### అడవిలో జరిగిన పైశాచిక దుర్ఘటనపై ప్రజలు కన్నెర్ర

### హంతకుల కోసం గాలిస్తున్న పోలీసులు

**మేడారం, ప్రభాతవార్త :** ప్రాథమిక స్థాయిలోని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే ఓ అంగన్‌వాడీ టీచర్ సుజాత దారుణ హత్యకు గురయ్యారు. తునికాకు కూలీ లు తెలిపిన వివరాల ప్రకారం ... తాడ్వాయి నుంచి బీరెల్లి రంగాపురం వెళ్లే రోడ్డుకు నీళ్లవాగు వద్ద అంగన్‌వాడీ టీచర్ సుజాత మృతదేహం పడి ఉంది. గంగారం గ్రామస్తులు తునికాకు సేకరణ కోసం నీళ్లవాగు గుట్ట అవతలికి వెళ్లారు. ఆకు సేకరిస్తున్న క్రమంలో వాళ్లకు మహిళ మృతదేహం కనిపించింది. వెంటనే తాడ్వాయి పోలీసులకు సమాచా రం అందించారు. అదేవిధంగా చిన్న బోయినపల్లిలోని కుటుంబ సభ్యులకు సైతం తెలిపారు. ఈలోగా అటవీ పోలీ సులు చేరుకుని వాగులో మృతదేహాన్ని పరిశీలించారు. గొంతునుమిలి హత్య చేసినట్లు తెలుస్తుందని పోలీసులు తెలిపారు. మృతదేహం పక్కన బాటిల్ సైతం కనిపిస్తుందని అన్నారు. మృతురాలు సుజాత కాటాపురంలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో 35యేళ్లుగా టీచర్‌గా పని చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం స్వగ్రామం నుంచి 8 గంటలకు బయలుదేరి తాడ్వాయికు చేరుకుని అక్కడి నుంచి బస్సు ఎక్కి కాటాపురం చేరుకుంటుంది. మళ్లీ మధ్యాహ్నం బస్సుకు తాడ్వాయికు వెళ్లేవారు. ఈ క్రమంలో మంగళవారం అంగన్‌వాడీ విధులు ముగిసే సరికి ఆలస్యం అయింది. బస్టాండ్‌కు వెళ్లేసరికి బస్సు వెళిపోయినట్లు కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. తన మెడలోని పుస్తెలతాడు, వెంబటి గల బ్యాగ్ సైతం, మొబైల్ కనిపించకపోవడంపై హత్య చేసిన దుండగులే పట్టుకెళ్ల వచ్చునని కుటుంబసభ్యులు పోలీసులకు తెలిపారు. ఇదిలా ఉండగా మృతురాలికి కొడుకు, కూతురు, సోదరులు, సోదరి, తల్లి సంఘటన స్థలానికి చేరుకుని రోధించసాగారు. ఎండలో వెళ్ళవద్దని సుజాతకు తాము పదేపదే చెప్పిందే చెప్పగా ఇవాళ ఒకరోజు మాత్రమే వెళ్తున్నానని, రేపటి నుంచి వెళ్లనని చెప్పినట్లు రోదించారు. మరుసటి రోజు తన బిడ్డ శవమై వాగులో కనిపించిందని గుండెలు బాధుకున్నారు. సుజాతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మరెవ్వరికి ఇలాంటి సంఘటన జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు కోరారు. అదేవిధంగా కాటాపురం, చుట్టుపక్కల గ్రామాలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, తోటి అంగన్‌వాడీ టీచర్‌లు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అడవిలో జరిగిన ఈ పైశాచిక దుర్ఘటనపై కన్నెర్ర చేశారు. ఇదిలా ఉండగా ... దగ్గరి పరిచయం ఉన్న వ్యక్తులే నమ్మించి హత్యకు పాల్పడ్డారా అనే సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా హత్య చేసిన హంతకుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు పస్ర సీఐ శంకర్ విలేకర్లకు, అక్కడి వచ్చిన ప్రజలకు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో ఒక అంగన్‌వాడీ టీచర్‌ను దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది.

## రాజస్థాన్‌పై రాయల్‌గా పంజాబ్‌కింగ్స్ గెలుపు

### ఐదు వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి



**గువాహతి, మే 15:** రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఐపిఎల్ 17వ సీజన్‌లో 65 వ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. ముందు బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేసింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన పంజాబ్‌కింగ్స్ 18.5 ఓవర్లలోనే 145 పరుగులు సాధించి విజయాన్ని నమోదు చేసింది. రాజస్థాన్ బ్యాటింగ్‌లో రియాన్‌పరాగ్ 48, టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అశ్విన్ 28 పరుగులతో రాణించాడు. పంజాబ్ బౌలర్లలో సామ్‌కరన్2, హర్షల్‌పటేల్‌రెండు, రాహుల్‌చాహర్‌రెండు, అర్ష్‌దీప్, ఎలిస్ ఒక్కో వికెట్‌తీసారు. తర్వాత బ్యాటింగ్‌చేసిన పంజాబ్ 18.5 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. శామ్‌కరన్ 63 పరుగులుచేసాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. రిలీ రోస్కో 22, జితేశ్‌శర్మ 22పరుగులుచేసారు. చివరిగా అశుతోష్‌శర్మ 17 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రాజస్థాన బౌలర్లలో ఆవేశ్‌ఖాన్ రెండు, చాహల్ రెండు వికెట్లు బౌల్ట్ ఒక వికెట్‌తీసారు. కాగా రాజస్థాన్‌కు ఇది వరుసగా నాలుగో ఓటమి. కాగా రాజస్థాన్ జట్టులో రియాన్‌పరాగ్, రవిచంద్రన్ అశ్విన్‌లు మినహా ఇతర బ్యాటర్లు చెప్పుకోదగిన బ్యాటింగ్ చేయలేకపోయారు. పంజాబ్ బౌలర్లలో శామ్‌కురాన్, హర్షల్ పటేల్, రాహుల్‌చాహల్ చెరో రెండువికెట్లు అర్షదీప్‌సింగ్, నాథన్ ఎల్లిస్ చెరొక వికెట్ తీసారు.

# గుర్తింపు వచ్చే వరకు అడ్మిషన్లు నిలిపివేయాలి

### ఆయా ప్రైవేటు జూనియర్ కాలేజీల జాబితాను ప్రకటించాలి

### ఇంటర్ విద్యామండలి సెక్రటరీకి ఎఐవైఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకి 2024-25 విద్యా సంవత్సరంలో గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయకుండానే చేపడుతున్న అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి సత్యప్రసాద్, కిరణ్, నాగరాజులు ఇంటర్ విద్యా కార్యదర్శి శృతి ఓజాకి బుధవారం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గుర్తింపులేని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల జాబితాను ఇంటర్‌బోర్డు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకి 2024-25 విద్యా సంవత్సరం అనుబంధ గుర్తింపు పూర్తి చేయకుండానే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభిం చడం సరికాదన్నారు. నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులు అనుమతులు ఉన్న కాలేజీల్లో చేరాలి.. కానీ కార్పొరేట్ కాలేజీల మాయాజాలం కారణంగా విద్యార్థులు అనుమతులు మంజూరు కాని కాలేజీల్లో అడ్మిషన్లు తీసుకోవడం వలన నష్టపోతున్నారని అన్నారు. అడ్మిషన్ ఒకచోట.. తరగతులు ఒకచోట నిర్వహిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఈ కార్పొరేట్ కాలేజీలు మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. అనుమతులు లేని కాలేజీల్లో అడ్మిషన్లు పొందితే విద్యార్థులు తమ విద్యా భవిష్యత్‌ను నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

## ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందికి అభినందన

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త :** తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కంటిపై కునుకు లేకుండా శ్రమించిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఆ శాఖ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు. గంజాయి, మత్తుమందుల అక్రమ రవాణాపై దాడులు నిర్వహించి రికార్డు స్థాయిలో స్వాధీనం చేసుకున్నారనీ, ఈ దాడులు ఆబ్కారీ శాఖకు మంచి పేరు తీసుకొచ్చాయని ప్రశంసించారు. ఎన్నికల సందర్భంగా అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించారనీ, విధి నిర్వహణపై గౌరవాన్ని ప్రదర్శించిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు.

# జార్ఖండ్ మంత్రి ఆలంగీర్‌ఆలమ్ అరెస్టు

**రాంచి, మే 15:** ఎన్‌ఫోర్స్ మెంట్‌డైరెక్టరేట్ అధికారులు బుధవారం కాంగ్రెస్ నాయకుడు జార్ఖండ్‌గ్రామీణాభివృద్ధి మంత్రి ఆలంగిర్ ఆలమ్‌ను మనీలాండరింగ్ నిరోధకచట్టం కింద అరెస్టుచేసారు. 70 ఏళ్ల మంత్రినిఏజెన్సీ జోనల్ కార్యాలయంలోనే అదుపులోకి తీసుకున్నారు. ఆరుగంటలపాటు ఇంటరాగేషన్ తర్వాత ఆయన్ను రెండోరోజు అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ముందురోజుకూడా మంత్రి ఆలమ్‌ను తొమ్మిది గంటలపాటు విచారించిన అధికారులు ఆయన్నుంచి వాంగ్మూలం సేకరించారు. ఈడీ అధికారులు గతవారంలోనే ఆలమ్ వ్యక్తిగత కార్యదర్శి రాష్ట్ర సర్వీసు అధికారి సంజీవ్‌కుమార్‌లాల్(52)ను అరెస్టుచేసారు. ఆ తర్వాత ఇంటిపనిమనిషి జహంగీర్ ఆలమ్‌ను కూడా అరెస్టుచేసారు. ఆతని ఇంటినుంచే ఈడీ అధికారులు 32కోట్లు నగదును స్వాధీనం చేసుకున్నారు. విచారణమొత్తం గ్రామీ ణాభివృద్ధి శాఖలో లంచాలు, అనేక అవకతవకలకు సంబంధించి అధికారులు మంత్రిని ప్రశ్నించారు. అరెస్టుచేసిన ఇద్దరినీ తమ కస్టడీకి ఇవ్వాలని ఈడీ పిఎంఎల్ఎ కోర్టులో పిటిషన్ వేసింది. గ్రామీణాభివృద్ధిశాఖలో ఉన్నతస్థాయినుంచి దిగువశ్రేణివరకూ కూడా అందరూ అక్రమ నగదు చెల్లింపుల లావాదేవీలు నడుపుతున్నట్లు తేలింది. ఈకేసులు ఈడీ మొత్తం 36.75 కోట్లు నగదును స్వాధీనంచేసుకుంది. మరో మూడు కోట్లు ఇతర



ప్రాంతాలనుంచి స్వాధీనంచేసుకోగా 10.05 లక్షల నగదును లాల్‌ప్లేస్‌లోను, 1.5 కోట్లు కాంట్రాక్టరుప్రాంతంనుంచి స్వాధీనంచేసుకుంది.

# కార్చిచ్చు తీవ్రమైతే సిబ్బందికి ఎన్నికల విధులేమిటి?

### ఉత్తరాఖండ్ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం



**డెహ్రాడూన్, మే 15:** సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ ఉత్తరాఖండ్‌ప్రభుత్వ తీరుపై సుప్రీం కోర్టు మండిపడింది. భారీ స్థాయిలో చెలరేగుతున్న అటవీ మంటలను అరికట్టే ప్రయత్నాలపై అసహనం వ్యక్తంచేసింది. అవసరమైన నిధులు సమకూర్చకపోవడంతోపాటు అటవీ అగ్నిమాపక సిబ్బందిని ఎన్నికల విధుల్లో ఎందుకు నియమించారంటూ ప్రశ్నిం చింది. మంటలు చెలరేగుతున్న వేళ ఎన్నికల విధుల్లో అటవీ అగ్నిమాపక సిబ్బందిని ఎందుకు నియమించారు అనిసుప్రీం ధర్మాసనం ఉత్తరా ఖండ్‌ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

ఇందుకు రాష్ట్ర అధికారులు బదులిస్తూ ఎన్నికల విధులు ముగిసాయని వారికి తదుపరి పోలింగ్ బాధ్యతలు అప్పగించొద్దని ముఖ్యకార్యదర్శికూడా ఆదేశించారని వివరణ ఇచ్చారు. ఇది చాలా విచారకరమని సాకులు మాత్రమే చెపుతున్నారంటూ అధికారుల తీరుపై సుప్రీంకోర్టు అసహనంవ్యక్తంచేసింది. భారీ ఎత్తునకార్చిచ్చు ఘటనలు చోటుచేసు కుంటున్నప్పటికీ అవసరమైన అగ్నిమాపక సిబ్బందిని నియమించుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని రాష్ట్రప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. నియామక ప్రక్రియ కొనసాగుతోందని కార్చిచ్చులను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం నుంచి నిధులు అందలేదని రాష్ట్రప్రభుత్వ న్యాయవాది విన్నవించారు.

# ఘనంగా 'సంగీత్' షూట్ షురూ

లహరి ఫిలిమ్స్, ఆర్.బి.స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'సంగీత్' ఈ రోజు పూజా కార్యక్రమంతో హాజరైన ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. నిహారిక కొణిదెల చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందించగా, శౌర్య కెమెరా స్విచాన్ చేశారు. ముహుర్తపు షాట్‌కు ఎస్.ఎస్.కార్తికేయ క్లాప్ కొట్టారు. 'హంబుల్ పొలిటీషన్‌గా నోగ్‌రాజ్‌తో ఎంతోగానో గుర్తింపు






పొందిన రచయిత -దర్శకుడు సాద్ ఖాన్ 'సంగీత్' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సమర్థ్ పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది. సమర్థ్ పాత్రలో యువ ప్రతిభావంతుడు నిఖిల్ విజయేంద్ర సింహా కనువిందు చేయ నున్నారు. తన సోదరుడి వివాహ వేడుకలో సమర్థ్ జీవితం ఎలాంటి మలుపు తిరిగింది అనేది వినోదాత్మకంగా చూపించబోతున్నారు. సోషల్ మీడియా ద్వారా ఎందరో అభిమానులను సంపాదించుకున్న నిఖిల్ విజయేంద్ర సింహాను 'సంగీత్' చిత్రం ద్వారా లహరి ఫిల్మ్స్ పరిచయం చేస్తోంది. నిఖిల్‌కి జోడిగా తేజు అశ్విని కనిపించనుంది. 'సంగీత్' చిత్రం ప్రారంభోత్సవం సందర్భంగా నిఖిల్ విజయేంద్ర సింహా మాట్లాడుతూ.. ఈ రోజు మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. నమ్మలేకపోతున్నారు. 'సంగీత్' నా హృదయానికి దగ్గరగా ఉన్న కథ. కథానాయకుడిగా సమర్థ్ పాత్రలోని భావోద్వేగాలను చూపించడం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని నేను నమ్ముతున్నారు. ఇందులో భాగమైనందుకు నేను భావిస్తున్నాను. దర్శక నిర్మాతలకు, చిత్ర బృందానికి నా కృతజ్ఞతలు' అన్నారు. 'సంగీత్'లో స్వర అనే అందమైన పాత్రలో నటిస్తున్న తేజు అశ్విన్ మాట్లాడుతూ.' ఈ చిత్రం బాంధవ్యాల గురించి, జీవితంలోని మధురానుభూతుల గురించి ఉంటుంది. ఎంతో ప్రతిభగల చిత్ర బృందం తో కలిసి పనిచేయటం సంతోషంగా ఉంది. స్వరపాత్రలో నటించడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాను' అన్నారు. చిత్ర దర్శకుడు సాద్ ఖాన్ మాట్లాడుతూ 'పెళ్లి సమయంలో ఓ కుటుంబంలో జరిగే సంఘటనలను వినోదభరితంగా చూపిస్తూ ప్రేక్షకులను నవ్వించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. తెలుగు సినీ పరిశ్రమలో నిర్మాతలుగా తమదైన ముద్ర వేసిన నవీన్, చంద్రు, శ్రవంతి గార్లతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. చిత్ర దర్శకుడు సాద్ ఖాన్ మాట్లాడుతూ 'పెళ్లి సమయంలో ఓ కుటుంబంలో జరిగే సంఘటనలను వినోదభరితంగా చూపిస్తూ ప్రేక్షకులను నవ్వించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. తెలుగు సినీ పరిశ్రమలో నిర్మితలుగా తమదైన ముద్రవేసిన నవీన్ చంద్రు, శ్రవంతి గార్లతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యుసర్ మాజ్ ఖాన్ నేతృత్వంలోని రైన్‌పెన్ కంపెనీ ఫస్ట్‌యాక్షన్‌తో కలిసి 'సంగీత్ ' చిత్రాన్ని నవీన్ మనోహరన్, చంద్రు మనోహరన్, శ్రవంతి నవీన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్ఎస్‌డి టీచర్, నటుడు విక్రమ్ శివ, సూర్యగణపతి, హాస్యనటుడు హర్ష చెముడు తదితరులు కీలక పాత్రలలో నటిస్తున్నారు. 'సంగీత్' చిత్రం పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది. తారాగణం: నిఖిల్ విజయేంద్ర సింహ, తేజు అశ్విని, విక్రమ్ శివ, సూర్యగణపతి, హర్ష చెముడు. రచన, దర్శకత్వం: సాద్‌ఖాన్, సంగీతం: కళ్యాణ్ నాయక్, సమర్పణ: జి.మనోహరం, ఎల్.బాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యుసర్ : మాజ్‌ఖాన్, బ్యానర్స్: లహరి ఫిలిమ్స్, ఆర్.బి.స్టూడియోస్ నిర్మాతలు: నవీన్ మనోహరన్, చంద్రు మనోహరన్, శ్రవంతి నవీన్ మార్కెటింగ్: పీఆర్‌జోన్, పీఆర్‌ఓ: లక్ష్మీ వేణుగోపాల్, డిజిటల్ పీఆర్: హరీష్, దినేష్.

# 'కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' సందడి

విష్ణుమంచు కన్నప్ప సినిమాను మే 20న కేన్స్‌లో జరగనున్న ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'ది వరల్డ్ ఆఫ్ కన్నప్ప'గా ఆవిష్కరించనున్నారు. 'ది వరల్డ్ ఆప్ కన్నప్ప' కేవలం సినిమా కాదు.. ఇది ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ కానుంది. 'కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీజర్‌ను ఆవిష్కరించబోవటం మాకు చాలా ఆనందంగా ఉంది' అని విష్ణు మంచు ట్వీట్ చేశారు. 'ప్రపంచ ప్రేక్షకులకు మేం ఎంతో ఇష్టంగా రూపొందించిన కన్నప్పను ప్రదర్శించడానికి కేన్స్ అనువైన వేదికగా ఉపయోగపడుతుంది. మన భారతీయ చరిత్రను ప్రపంచ వేదికపైకి తీసుకురావడం, మన కథలు, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న



ప్రేక్షకులకు తెలియజేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము' అన్నారు. ఆకర్షణీయమైన కథనం, అద్భుతమైన చిత్రీకరణ, భారీ తారాగణంతో, అందరికీ ఓ మంచి అనుభూతినిచ్చేలా సినిమాను రూపొందిస్తున్నారు.

# 'మిరల్' విడుదలకు రెడీ

శ్రీమతి, జగన్మోహిని అండ్ జి ఢిల్లీ బాబు సమర్పణలో రాబోతోన్న ఈ సినిమాను మే 17న గ్రాండ్ విడుదల చేయనున్నారు. ఈ మేరకు వదిలిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా కథ ఏంటి? ఏ పాయింట్ చుట్టూ తిరుగుతుంది? ప్రధాన పాత్రలు ఏంటి? అన్నది కూడా ఈ పోస్టర్‌లోనే చూపిం చారు. ఎడిటర్ కలైనవానన్ ఆర్ వ్యవహరించారు. నటీనటులు: భరత్, వాణి భోజన్, కె.ఎస్. రవికుమార్, మీరాకృష్ణన్, రాజ్‌కుమార్, కావ్య అరిపుమణి తదితరులు. సాంకేతిక



బృందం: బ్యానర్: విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్: యాక్సెస్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, సమర్పణ: శ్రీమతి-జగన్మోహిని-జి ఢిల్లీ బాబు, నిర్మాత: సిహెచ్ సతీష్ కుమార్, దర్శకుడు: ఎం శక్తివేల్, కథ-స్క్రీన్ ప్లే ఎంశక్తివేల్, మ్యూజిక్ కంపోజర్: ప్రసాద్ ఎస్ఎన్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సురేష్ బాలా, ఎడిటర్: కలైవానన్ ఆర్, ఆర్ట్ డైరెక్టర్: మణికందన్ శ్రీనివాసన్, యాక్షన్ కొరియోగ్రఫీ: డేంజర్ మణి, కాస్ట్యూమ్ డిజైనర్: ఎమ్. మొహమ్మద్ సుబియర్, మేకప్: వినోద్ సుకుమారన్, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: కిరణ్ రాఘవన్ (రెసోల్‌ఎఫ్.ఎక్స్),ఆడియో: థింక్ మ్యూజిక్, పిఆర్ఓ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి (బియాండ్ మీడియా).

# 'బడ్డీ' నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్'

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ' గాయత్రి భరద్వాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పైకే ఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ అంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవ హరిస్తున్నారు. యూత్‌ఫుల్ లవ్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న బడ్డీ సినిమా నుంచి ఈరోజు ఫస్ట్ సింగిల్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు. రేపు ఉదయం 10 గంటలకు ఈ మూవీ ఫస్ట్ సింగిల్ 'ఆ పిల్ల కనులే..'ను రిలీజ్ చేయ బోతున్నట్లు తెలిపారు. హిప్ హాజ్ తమీజా ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న బడ్డీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. రిలీజ్ డేట్‌ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు. నటీనటులు - అల్లు శిరీష్, గాయిత్రి భరధ్వాజ్, తదితరులు. టెక్నికల్ టీమ్: మ్యూజికల్- హిప్‌హాప్ తమిళ, బ్యానర్- స్టూడియో గ్రీన్ ఫిలింస్, పీఆర్ఓ- జీఎస్‌కే మీడియా (సురేష్ -శ్రీనివాస్), కోప్రొడ్యూసర్- కెఇ జానవేల్ రాజా, అధన్ జ్ఞానవేల్ రాజా రచన, దర్శకత్వం -శామ్ ఆంటోన్.



# 'వెట్టయాన్' షూటింగ్ పూర్తి

సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్‌పాత్ర జైభీమ్ ఫేమ్ టీ.జే.జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వెట్టయాన్' అనే చిత్రం రూపొందుతోంది. ప్యాన్ ఇండియన్ రేంజ్‌లో ఎన్నో ప్రముఖ చిత్రాలు నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ మీద సుభాస్కరన్ భారీ ఎత్తున ఈ మూవీ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రాణా దగ్గుబాటి, మంజు వారియర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. రజినీకాంత్ ఈ మూవీ షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. తన పాత్రకు సంబంధించిన షూట్‌ను పూర్తి చేయడంతో చిత్ర యూనిట్ ఘనంగా వీడ్కోలు పలికింది. వేట్టయాన్ ఈ ఏడాది అక్టోబర్‌లో విడుదల చేయబోతు న్నట్టుగా ప్రకటించారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎస్.ఆర్.కతీర్.ఐ.ఎస్.సి సినిమాటోగ్రాఫర్‌గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.
తారాగణం: రజనీకాంత్, అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రాణా దగ్గుబాటి, మంజు వారియర్, కిషోర్ రితికా సింగ్, దుషార విజయన్, జీఎం సుందర్, రోహిణి, అభిరామి,రావు రమేష్, రమేష్ తిలక్, రక్షణ, సాముమోన్ అబుసమద్, సుప్రీత్ రెడ్డి తదితరులు.
సాంకేతి బృందం: బ్యానర్: లైకా ప్రొడక్షన్, ప్రొడ్యూసర్: సుభాస్కరన్, రచయిత-దర్శకుడు: టీజే



జ్ఞానవేల్, సంగీతం: అనిరుధ్ రవిచందర్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: ఎస్.ఆర్. కతీర్.ఐ.ఎస్.సి, ప్రొడక్షన్ డిజైనర్: కె.కథీర్, యాక్షన్ డైరెక్టర్: అన్బరివ్, ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, క్రియోటివ్ డైరెక్టర్: బి.కిరుతిక, ఆర్ట్ డైరెక్టర్: శక్తివెంకట్ రాజ్ మేకప్ భాను బి.-పట్టాణం రషీద్, కాస్ట్యూమ్ డిజైన్: అను వర్దన్-వీర కపూర్-దినేష్ మనోహరన్ -లిజి ప్రేమన్-సెల్వం స్టిల్స్: మురుగన్, పబ్లిసిటీ డిజైన్: గోపీ ప్రసన్న.విఎఫ్ఎక్స్ పర్యవేక్షణ: లవన్ కుసన్, టైటిల్ యానిమేషన్, దిఐడెంట్ ల్యాబ్స్, సౌండ్ మిక్సింగ్: కన్నన్ గణపత్, రంగు: రహునాథ్ వర్మ, డి.ఐ.బి2హెచ్ స్టూడియోస్, డిఐటి: జిబి రంగులు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుబ్రమణియన్ నారాయణన్ హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎమ్.తమిళ కుమారన్, లేబుల్: సోనీ మ్యూజిక్ , పిఆర్వో: నాయుడు సురేంద్ర కుమార్- ఫణి కందుకూరి (బియాండ్ మీడియా).




# హిట్ సీరీస్ 'ది లాస్ట్ ఆఫ్ ది రింగ్స్'

ది రింగ్స్ ఆఫ్ పవర్ యొక్క రెండవ సీజన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసినప్పుడు న్యూయార్క్ నగ రంలో ఆమెజాన్ యొక్క ఎర్త్‌కు తిరిగి పంపించబడ్డారు. ఈ సిరీస్ మొదటి సీజన్ ఊహించని ప్రపంచవ్యాప్త విజయం సాధించింది, ప్రైమ్ వీడియో కొరకు ఉత్తర ఒరిజినల్ సీరిస్‌లో ఒకటిగా నిలిచి, ప్రపంచము అంతటా 100 మిలి అప్స్ ఎక్కువగా జరిగాయి. సీజన్ రెండు ప్రపంచ వ్యాప్తంగా గురువారం, ఆగస్టు 29, 2024 నాడు 240లకు పైగా దేశాలు, భూభాగాలలో అనేక భాషలలో తొలిసారి ప్రసారం అవుతుందని ప్రైమ్ వీడియో ప్రకటించింది. ది రింగ్స్ ఆఫ్ పవర్ యొక్క సీజన్ యొక్క రెండులో, సౌర్ తిరిగి వచ్చాడు. గాలా డ్రీల్ చే బయటకు నెట్టి వేయబడిన,



సైన్యము లేదా మిత్రుడు లేకుండా, పెరుగుతున్న చీకటి ప్రభువు ఇప్పుడు తన బలాన్ని ఎర్త్ యొక్క ప్రజలందర్ని తన చెడు సంకల్పానికి కట్టిపడేసీ వీలు కలిగిస్తుంది. ఒకరితో ఒకరు దిలార్డ్ ఆఫ్ ది రింగ్స్: ది రింగ్స్ ఆఫ్ పవర్ సీజన్ రెండు ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ప్రేమ్ వీడియో అందుబాటులో ఉంటుంది.

# 'రాజుయాదవ్' రియలిస్టిక్ ఎంటర్‌టైన్‌మెంట్

బుల్లితెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరో కమల్‌హసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైన్ 'రాజు యాదవ్'తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. సాయి వరుణ్‌వి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె.ప్రశాంత్ రెడ్డి, మే 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు కృష్ణమాచారి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.



**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

మా ఆది మహబూబ్ నగర్, 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి వచ్చాను. నీది నాది ఒకే కథ, విరాటపర్వం చిత్రాలకు దర్శకుడు వేణు ఉడుగుల గారి దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. దీంతో పాటు ఒక స్పానిష్ ఫిల్మ్, మరిన్ని కొన్ని చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేశాను.

**'రాజు యాదవ్' కాన్సెప్ట్, స్మైల్ క్యారెక్టరైజేష్ గురించి?**

దాదాపు 90శాతం మనుషుల్లో ఏదో ఒక చిన్నలోపం ఉంటుంది. ఈకథ కు ఒకలోపం ఉన్న పాత్రకావాలి. ఈ తరహాలో కొత్త క్యారెక్టరైజేషన్ చెప్పాలని భావించాను. అలాంటి సమయంలో రాజేంద్ర ప్రసాద్‌గారు, అలీగారు నటించిన ఓ సినిమా కోటి రూపాయల లాటరీ తగిలితే నవ్వుతూనే చనిపోయిన ఓ సీన్ వుంటుంది. సినిమా అంతా నవ్వుతూనే ఉంటాడు. చాలా ఫ్ జనరేటిక్ అయ్యే పాత్ర ఇది.

**ఈ కథకి ఏదైనా సినిమా స్ఫూర్తి ఉందా?**

ముందుగా చెప్పినట్లు క్యారెక్టరైజేష్‌లో స్ఫూర్తి తప్పితే ఈ కథకి సంబంధించి ఏ సినిమాని స్ఫూర్తిగా తీసుకోలేదు. సహజత్వం కూడుకున్న సినిమాలంటే ఇష్టం.

**రాజు యాదవ్ కోసం గెటప్ శ్రీనుని తీసుకోవడానికి కారణం?**

రాజు యాదవ్ వెరీ పెర్ఫార్మెన్స్ బేస్ట్ క్యారెక్టర్, కథ రాసుకున్న తర్వాత ఒకరిద్దరి హీరోలతో వర్క్ షాప్ నిర్వహించాం. ఎందుకో నాకు నమ్మకం కుదరలేదు. అపుడు గెట్ శ్రీనుగారు ఈ పాత్రకు ఫెర్ఫెక్ట్ అనిపించారు. తను ఇప్పటి వరకు కామెడీ కోణంలోనే కనిపించారు.ఈ పాత్రలో ఆయన జీవించారు.

**చంద్రబోస్ గారి రాసి పాడిన పాటకు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది కదా?.. దాని గురించి?**

ఈ కథలో రాసినప్పుడు ఆ సిట్యూవేషన్‌కి చంద్రబోస్ గారితో ఎలాగైనా పాట రాయించాలని అనుకున్నాం. అద్భుతంగా రాశారు. లిరిక్స్ స్వయంగా వినిపించారు. నాకు సంగీత దర్శకుడు హర్షవర్దన్ రామేశ్వర్‌కి బోస్‌గారు పాడింది. చాలా బావుందనిపించింది. ఆయనతోనే పాడించాలని అనుకున్నాం.

**హర్షవర్ధన్ రామేశ్వర్ వుండగా.. సురేష్ బొబ్బిలిగారితో నేపథ్య సంగీతం చేయడానికి కారణం?**

హర్షవర్ధన్ రామేశ్వర్ గారు చాలా అద్భుతమైన పాటని స్వరపరిచారు. యూనిమల్‌కి ముందే పాటన్నీ ఇచ్చేశారు. సురుష్ బొబ్బిలి కూడా నాకు మంచి స్నేహితుడు. ఆయనతో నేపథ్య సంగీతం చేయించాం.

**గెటప్ శ్రీను గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

గెటప్ శ్రీనుగారు డైరెక్టర్ ఆర్టిస్ట్ చాలా డౌన్ టు ఎర్త్ వుంటారు. ఈ సినిమాతో మరో స్థాయికి వెళ్తారు.

**హీరోయిన్ పాత్ర గురించి?**

ఇందులో హీరోది అండర్ రేటెడ్ పాత్ర, హీరోయిన్ పాత్ర గ్లామరస్‌గా వుంటుంది.

**నిర్మాత గురించి?**

ప్రశాంత్ రెడ్డిగారు, రాజేష్ కల్లెపల్లిగారు చాలా సపోర్ట్ చేశారు.ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించారు.

**భవిష్యత్‌లో ఎలాంటి కథలు చేయాలనుకుంటున్నారు?**

సహజత్వంతో కూడుకున్న కథలే ఇష్టం. తెరపై చూస్తున్నపుడు ఇది మన కథే. అని ప్రేక్షకులు ఫీలయ్యేలా కథలు చేయాలని వుంది.

**కొత్త ప్రాజెక్టు గురించి?**

కొన్ని కథలు వున్నాయి. అయితే ప్రస్తుతం నా దృష్టి ఈ సినిమా విడుదలపై వుంది.

**ఆల్‌ది బెస్ట్ -థాంక్యూ.**

# పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'

సరిపోదా శనివారం' అల్యూమినియం ఫ్యాక్టరీలో హ్యూజ్ క్లైమాక్స్ షూటింగ్ నేచురల్ స్టార్ నాని తన ఆఫ్ కమింగ్ పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోద శనివారం'లో సూర్యపాత్రలో మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ పవర్ -ఫ్యాక్డ్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ అడ్రిలిన్‌తో కూడిన యూనిక్ అడ్వంచర్‌ని భారతీ కాన్వాస్‌పై హై బడ్జెట్‌తో డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య,కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా చిత్ర బృందం క్లైమాక్స్ షూటింగ్‌ను ప్రారంభించింది. ఈ యాక్షన్ ఎపిసోడ్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో హ్యూజ్ సెట్‌ను నిర్మించారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తుండగా, ఎస్జేసూర్య కీలక పాత్రలో కనిపించనున్నారు. మురళి జి.డివోపీగా పని చేస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.కార్తీక శ్రీనివాస్ ఎడిటర్.ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నటీనటులు: నాని ప్రియాంక అరుల్ మోహన్, ఎస్‌జె సూర్య, సాయికుమార్.



సాంకేతిక సిబ్బంది: రచన,దర్శకత్వం: వివేక్ ఆత్రేయ నిర్మాతలు : డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్ మెంట్స్, సంగీతం: జెక్స్బఇజోయ్, డీవోపీ: మురళిజి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్,ఫైట్స్: రామ్ -లక్ష్మణ్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్స్.

# స్థానిక మహిళలకు ఉపాధి కల్పిస్తూ..



జనపనార, తాటాకులతో హస్తకళాకృతులు చేయడం తెలిసిందే. కానీ సన్నని సూది మొనల్లా ఉండే పైన్ చెట్ల ఆకులతోనూ అందమైన వస్తువుల్ని చేయొచ్చన్న ఆలోచన ఎవరికైనా వస్తుందా? ఆ ఆకుల్ని వేళ్లతో పట్టుకోవడమే కష్టం.. అలాంటిది వాటిని ఒకదాంతో ఒకటి కలుపుతూ అల్లడం సాధ్యమా? ఎవరూ ఊహించని విధంగా దాన్ని సాధ్యం చేసి చూపించింది నుపుర్ పోహార్కర్. 'పిరుల్'. ఈ సంస్థ ద్వారా పైన్ ఆడవుల్ని సంరక్షిస్తూ, స్థానిక మహిళలకి ఉపాధినీ కల్పిస్తోంది.

నుపుర్ పోహార్కర్‌ది నాగ్‌పుర్, తండ్రి అజయ్ వెటర్నరీ డాక్టర్. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో, కరెంట్, తాగునీటి సదుపాయం లేని గ్రామాల్లో ప్రజలకు పశుపోషణపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పథకాలు అందేలా సహాయం చేసేవాడు. పశు సంరక్షణ కోసం ఒక ఎన్జీవోనూ నడిపిస్తున్నారు. చిన్నప్పటి నుంచి తండ్రిని చూస్తూ పెరిగిన నుపుర్‌కు ఆయన బాటలోనే నడవాలని కోరిక. వెటర్నరీలో డిగ్రీ పూర్తిచేసి గ్రామీణ ప్రజలకు స్వయం ఉపాధి కల్పించే స్వచ్ఛంద సంస్థలో చేరింది. అందులో భాగంగానే ఉత్తరాఖండ్‌లోని ఖేతిఖాన్ గ్రామానికి చేరుకుంది. అక్కడ నివాసముంటున్న వారంతా మహిళలు, వృద్ధులు, పిల్లలే. పనికోసం మగవారు వలస వెళ్తే, ఆడవాళ్లే దుక్కి దున్ని కుటుంబాన్ని పోషిస్తున్నారుప. వార్షాలు లేక పంటలు సరిగా పండని అటవీ ప్రాంతమది. విద్య, వైద్యం వారికి అందని ద్రాక్ష. ఇవన్నీ చాలవన్నట్లు చుట్టూ పైన్ చెట్లు ఉండటంవల్ల ఉష్ణోగ్రతలు ఎక్కువైనప్పుడు అవి అడవిని దహించి వేయడం చూసింది నుపుర్. ఆ సమయంలో పరుగులు పెట్టి కొండ గుహల్లో తలదాచుకుంటోన్న వాళ్లను చూసి చలించిపోయింది. వాళ్ల సమస్యకు పరిష్కారం చూపించాలనుకుంది. చెట్ల ఆకులు వృథాగా నేలపై పడటం వల్లే అడవి అంటుకుంటోంది. వాటిని గృహోపకరణాలు చేయడానికి ఉపయోగిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచనతో ఆమె ప్రయత్నం ప్రారంభమైంది.

**రాలిన ఆకులతో....** తన ఆలోచన అక్కడి మహిళలతో పంచుకున్నప్పుడు అక్కడి వారెవరూ లెక్కచేయలేదు సరికదా వెటకారంగా నవ్వారట. ఎండకు ఎండి, వానకు తడిచే ఆ పుల్లల్లాంటి ఆకులతో గృహోపకరణాలు చేయొచ్చంటే నమ్మలేదు. దాంతో తనే స్వయంగా మూడునెలలు శ్రమించి ఎండిన ఆకులతో టోపీలు, గిన్నెలు, బుట్టలు చేయడం నేర్చుకుంది నువుర్. వాటిని ఎగ్జిబిషన్ పెట్టింది. అప్పుడు అక్కడివాళ్లకి నమ్మకం కలిగిందట. దాంతో ఔత్సాహికులైన నలుగురు మహిళలతో 'పిరుల్' సంస్థని ప్రారంభించింది. క్రమంగా గ్రామం మొత్తం స్వయం ఉపాధి పొందేలా చేసింది. ఆ ఆకులతో ఇప్పుడు అమ్మాయిలు అలంకరించుకునే ఆభరణాలూ రూపొందిస్తున్నారు. వంద మందికి పైగా మహిళలు దీనిద్వారా ఉపాధి పొందుతున్నారు. ఇది తెలిసి పక్క గ్రామాల నుంచీ వస్తున్నారు. అయితే వీటి తయారీమీదే దృష్టిపెట్టి సేద్యం, పశుపోషణకు గ్రామస్తులు దూరం కాకుడదని తన బృందంతో ఎప్పటికప్పుడు వ్యవసాయం, పశువుల పెంపకంలో మెలకువలు నేర్పుతోంది. ఇప్పటివరకూ వీళ్లు చేసిన 8 వేల ఉత్పత్తులను వినియోగదారులకు అందించారు. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వేదికగా అనేక ప్రదర్శనలు నిర్వహించి, వీటిని విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ అమునమతున్నారు. చుట్టుపక్కల అన్ని గ్రామాలకూ 'పిరుల్ సంస్థను పరిచయం చేసి, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోన్న నుపుర్ కృషిని తప్పక ప్రశంసించాల్సిందే మరి.



# నవ్వితే లాభాలెన్నో !



ఒత్తిడి, ఆందోళన అనిపిస్తే కామెడీ వీడియోలు చూడండి. వాటితో వచ్చే నవ్వు వాటిని మటుమాయం చేస్తుందన్న సలహా చాలాసార్లే వినుంటాం. కానీ దానివల్ల మనకి ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయని తెలుసా?


★ పిల్లలు పుట్టాక, మెనోపాజ్‌లో బరువు పెరుగుతుంటాం. తగ్గడానికి ఎన్నెన్ని కష్టాలు పడతాం? కొలత లేసుకుని మరీ ఆహారాన్ని తింటుంటాం. మీ రోజువారీ ప్రక్రియలో నవ్వును కూడా చెర్చుకోండి. పదిహేను నిమిషాలు కామెడీ వీడియోలు చూడండి. అది 40 కెలోరీలను తగ్గించగలదని ఓ అమెరికన్ యూనివర్సిటీ అధ్యయనం చెబుతోంది. అంతే కాదు, మంచి కొలెస్ట్రాల్ పెరిగి, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

★. ఇప్పుడు గర్భం దాల్చడానికి ఐవిఎఫ్‌ను ఆశ్రయిస్తున్న వారెంతమందో. అది ఎంతవరకూ సఫలమవుతుందో అన్న కంగారు సహజమే. నిజానికి ఆ సమయంలో చింతలన్నీ వదిలేసి, ఆనందంగా నవ్వాలట. నవ్వు ఆ ఒత్తిడిని తగ్గించడమే కాదు. శరీరంలోని అవయవాలన్నింటికీ ఆక్సిజన్ బాగా అందిస్తుంది. దీంతో ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతోపాటు ట్రీట్‌మెంట్‌కి మరింత బాగా స్పందించేలా చేస్తుందట. అంతేకాదు. సాధారణంగా ప్రెగెన్నన్సీలో చాలామందికి మధుమేహం, బిపి వంటివి పలకరిస్తాయి కదా? రోగనిరోధకతా తగ్గుతుంది. అవి దరిచేర్దొన్నా కాబోయే అమ్మ. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నా నవ్వును బహుమతిగా ఇవ్వాలంటున్నారు నిపుణులు.

★ నెలసరిలో ఎంత చిరాకు? పైగా నొప్పి. అప్పుడూ వినోదాన్ని పంచే కార్యక్రమాలను చూడండి. వాటిని చూస్తూ కడుపుబ్బా నవ్వేయండి. ఎండార్ఫిన్లు విడుదలై నొప్పి నుంచి చాలావరకూ ఉపశమనం కలుగుతుంది. ఇవేకాదు. రోజంతా పనితో అలసిపోయా అనిపించినప్పుడూ 'నవ్వు'ని ఆశ్రయించండి. శరీరమంతా సేదతీరడంలో ఇది సాయపడుతుంది. రోజూ కనీసం 15 నిమిషాలు కేటాయించండి చాలు. మనసు, శరీరం ఆరోగ్యంగా ఉంటాయంటే నమ్మండి.









# మగువ మెచ్చే బియ్యపు ముత్యాలు !

బీరువాలో ధగధగలాడే నవరత్నాల నగలెన్ని ఉన్నా.. అందులో పాల మీగడ మెరుపుతో వన్నెలు చిందించే ముత్యాల ఆభరణాలది ప్రత్యేక స్థానం. అందుకే సంప్రదాయాన్ని మెచ్చేవారు, ఆధునికతను అందిపుచ్చుకున్న వారూ.. వీటిని ఎంపిక చేసుకోవడానికీ వెనకాడరు. అమ్మ, అమ్మమ్మల కాలంలోనూ ఈ ముత్యాల మురిపెం ఎక్కువే. ముఖ్యంగా అప్పట్లో వయసొచ్చిన ప్రతి ఆడపిల్లా ఓ మంచి ముత్యాల దండ వేసుకోవడం ట్రెండ్. ఇవీ గుండ్రంగా ఉండేవనుకునేరు. బియ్యపు గింజ ఆకృతుల్లోనే ఉండేవి. అయితే, స్తోమతను బట్టి వీటిని కొందరు దారంతో గుదిగుచ్చితే, మరికొందరు రాగి, వెండి, బంగారు తీగలతో చుట్టించుకునేవారు. ఎవరెలా ఎంచుకున్నా.. పసిడిని మించిన ఆకర్షణతో ఈ ముత్యాల నగలు ఆడపిల్లలకు రెట్టింపు అందాన్ని తెచ్చిపెట్టేవి. అందుకే అప్పటి తరం దీన్ని ఆభరణంలా కాకుండా ఓ మంచి జ్ఞాపకంగా ఇప్పటికీ గుర్తుంచుకుంటారు.









# వేడిమి తరిమే చల్లని 'టీ'లు!

ఒత్తిడిని దూరం చేసుకోవడానికి చాలామంది 'టీ'లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఈ వేసవిలో వేడిమిని తరిమికొట్టి చల్లదనాన్ని అందించే టీలు కూడా కొన్నున్నా యంటున్నారు నిపుణులు. ఆ 'ఐస్డ్ టీ' రెసిపీలే ఇవి.

## తులసి-స్ట్రాబెర్రీ టీ ..



కావాల్సినవి: నీళ్లు- 8 కప్పులు, గ్రీన్ టీ బ్యాగులు- 8, తులసి ఆకులు - గుప్పెడు, స్ట్రాబెర్రీలు- కప్పు, తేనె లేదా చక్కెర-రుచికి సరిపడా.

తయారీ : ముందుగా మరిగించి పెట్టుకున్న గ్రీన్ టీ మిశ్రమలో స్ట్రాబెర్రీ ముక్కలు, తులసి ఆకులు వేసుకోవాలి. ఈ నీళ్లు చల్లారాక వడకట్టుకొని గ్లాసుల్లోకి తీసుకొని రుచికి సరిపడా తేనె లేదా చక్కెర, ఐస్ ముక్కలు వేసి సర్వ్ చేసుకోవచ్చు. ఈ టీ మన శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.

## లెమనేడ్-మింట్ టీ



కావాల్సినవి : నీళ్లు- 4 కప్పులు, గ్రీన్ టీ బ్యాగులు-4, నిమ్మరసం- 2 టీ స్పూన్లు, పుదీనా ఆకులు- అరకప్పు, తేనె లేదా చక్కెర-రుచికి సరిపడా.

తయారీ : ముందుగా మరిగించుకున్న నీటిలో గ్రీన్ టీ బ్యాగులు, నిమ్మరసం, పుదీనా ఆకులు వేసి చల్లారనివ్వాలి. ఆపై దీన్ని వడకట్టుకొని గ్లాసుల్లోకి తీసుకొని తేనె, ఐస్ ముక్కలు వేసి సర్వ్ చేసుకోవాలి. ఈ టీ చల్లదనాన్ని మెదడుకు నూతనోత్సాహాన్ని అందిస్తుంది.

## చెలి చిట్కా

❖ అన్నం వండేటప్పుడు పొంగకుండా వుండాలంటే గిన్నె అంచులకు వెన్న రాయండి.

❖. ఆమ్లేట్ వేసేటప్పుడు కొద్దిగా శనగపిండి కొబ్బరికోరు మసాలాపొడి వేస్తే ఎంతో రుచికరంగా ఉంటుంది.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: నా వయసు 24 సంవత్సరాలు బి.టెక్ చదివి ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాను. రెండేళ్ళ క్రితం ఒక అబ్బాయిని ప్రేమించాను. ఏడాది పాటు ఒకరంటే ఒకరు ఇష్టంగా తిరిగాము. ఆఖరికి కులం అడ్డు వచ్చి అతను మా ప్రేమకు స్వస్తి చెప్పారు. తల్లి దండ్రులు కుదిర్చిన అమ్మాయినిపెళ్లి చేసుకున్నారు. అయితే నేను అతను చేసిన మోసాన్ని మరవలేకపోతున్నాను. గత ఆరు నెలలుగా నాలో తీవ్రమైన ఆవేదన, ఆనక్రోశం, తలెత్తుతున్నాయి. నిద్రలో వివరీతమైన

# భవిష్యత్తుపై దృష్టి పెట్టండి..



ప్రతికూల కలలు వస్తున్నాయి. అతను చేసిన మోసాన్ని రాసిపెట్టి ఆత్మహత్య చేసుకుందామనిపిస్తోంది. అలా చేస్తే అతని పరువుపోయి, నా ఆత్మకు శాంతి కలుగుతుందని భావిస్తున్నాను. ఒక్కోసారి నేరుగా అతని ఇంటికి వెళ్ళి గొడవ చేసి పరువు తీద్దామని పిస్తోంది. అయితే రెండింటివల్ల ప్రయోజనం లేదని తెలుసు నేను చనిపోతే అతనికి వచ్చిన నష్టం లేదు. ఒక వేళ అల్లరిచేసినా, అతనికి వచ్చిన ముప్పు లేదు. ఆకుముల్లుపైపడినా, ముల్లు ఆకుపై పడినా చిరిగేది ఆకే అన్నట్లు నష్టం నాకే అని తెలుసు అయితే దిగులు, బాధ, కోపం, ఆవేశం, కసి నాకు మనశాంతి లేకుండా చేస్తున్నాయి. అతన్ని మరచిపోయి, నా బతుకు నేను బతికే మార్గం చెప్పండి. దీనిని ఏదైనా చికిత్స ఉంటే తెలపండి. **- ఒక సోదరి.**

**జవాబు :** అమ్మా మీరు మానసికంగా బాధ పడుతున్నారు. అనడంలో సందేహం లేదు. తీవ్రమైన మానసిక, ఒత్తిడికి గురవతున్నారు. కాబట్టి మీలో ప్రతికూల ఆలోచనలు, భావాలు చెలరేగుతున్నాయి. అయితే ఇప్పటికీ మీలోని వివేకం మీ వెన్నుతట్టి జాగృతపరుస్తోంది. సహజంగా జీవితంలో అనేక కష్టనష్టాలు ఎదురవుతుంటాయి. అవమానాలకు గురి అవుతుంటాయి. కొందరు నమ్మించి మోసగిస్తుంటారు. అయితే సమస్యలను తలుచుకుని కృంగిపోవడమో లేక విపరీత ధోరణి ప్రదర్శించడమో అంత మంచిదికాదు. మనసును దృఢంగా మార్చుకుని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి. అయితే మనసును అదుపు చేయడం ఆలోచనలను నియంత్రించడం అంత సులభం కాదు. ప్రతికూల ఆలోచనలు మెదడులోని ప్రతికూల హార్మోన్ల ఉత్పత్తి నియంత్రించ డానికి ప్రయత్నించాలి. ముందు మీ సమస్యను క్షున్నంగా విశ్లేషించండి. దాని నుంచి గతాన్ని మరచి భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి పెట్టండి. కొత్త లక్ష్యాలను సాధించే ప్రయత్నం ప్రారంభించండి. సమతుల ఆహారం, చక్కని వ్యాయాము సరైన నిద్ర సత్సంబంధాలపై శ్రద్ధ పెట్టండి. దీనివల్ల హార్మోన్ల సమతుల్యత ఏర్పడి, సానుకూలహార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుంది. ధ్యానం, స్వీయ హిప్నాటిజం కూడ మంచిదే. మీ అంతకు మీరు అధిగమించలేకపోతే నిపుణులను కలవండి.


వ్యథ

# సెలవుల్లో నాలుగు స్తంభాలాట



పిల్లలకు వేసవి సెలవు వచ్చాయి. వారికి వివిధ రకాల ఆటలు ఆడుకుంటారు. అందులో ఒకటి నాలుగు స్తంబాలాట. ఒకప్పుడు ఇళ్ల ముందు పందిళ్లు వేసేవారు. మండువా లోగిళ్లు. పెంకుటిళ్లు ఉండేవి. దాంతో అక్కడ ఉండే స్తంబాలను పట్టుకుని పిల్లలు.. ఆటలాడేవ్వారు. అయితే, కాలక్రమంలో అన్నీ కాంక్రీట్ కట్టడాలుగా మారాయి. తరమూ మారింది. ఇప్పుడు స్తంభాలకు బదులు కర్రలతో ఈ ఆటను ఆడేస్తున్నారు. అదెలాగంటారా? ఎంతమంది ఉన్నారో అన్ని కర్రలు తీసుకోండి. ప్రతి ఒక్కరూ కుడిచేత్తో ఒక కర్ర పట్టుకుని, ఎడమ చేతిని వెనక్కి పెట్టి గుండ్రంగా నిలబడండి. ఇప్పుడు అదే క్రమంలో తిరుగుతూ.. పట్టుకున్న కర్రని వదిలి.. మరొకరి చేతిలో ఉన్నదాన్ని అందుకోవాలి. ఎవరైతే ముందూళ్ల కర్ర పట్టుకోలేక వదిలేస్తారో వాళ్ల ఆట నుంచి బయటకి వెళ్లిపోతారు. ఈ ఆట వల్ల మెదడుకీ, శరీరానికి సమన్వయం ఏర్పడుతుంది. ఏకాగ్రత అలవడుతుంది. బృంద స్ఫూరినతనీ తెలుసుకోగలుగుతారు.

# సాయినాథుని కటాక్షం



**సాయి సాహిత్యంలో** సంఘటనలు ఎక్కువగా అంకిత భక్తుల జీవితాలలోనే ఉంటాయి అనుకొనరాదు. రామచంద్ర అమృతరావ్ దేశ్‌ముఖ్ షిరిడీ నివాసి. ఆయన తల్లి సాయి భక్తురాలు. దేశ్‌ముఖ్ బాబా భక్తుడు కాదు. దేశ్‌ముఖ్ పెద్ద కుమార్తెకు టైఫాయిడ్ వచ్చింది. ఆసుపత్రిలో చేర్చి వైద్యం చేయించినా వ్యాధినయము కాలేదు. ఊదీతో ఆ పాప వ్యాధి నయమైంది. డాక్టరు మందులు పనిచేయని స్థితిలో ఊదీ పనిచేసినదని గ్రహించి అతను కూడా బాబా భక్తుడైనాడు. ఒక రోజు తెల్లవారు ఝామున దేశ్‌ముఖ్ తల్లి స్నానానికై వెళ్లి నేల బారుగా ఉన్న నూతిలో పడిపోయింది. తెల్లవారిన తరువాత నూతిలో నుంచి మూలుగు వినిన కుటుంబ సభ్యులు వెళ్లి చూసి ఆమెను నూతిలో నుంచి బయటకు తీసిరి. నూతిలో సుమారుగా 20 అడుగుల నీరున్నను ఆమె కంఠము వరకు మాత్రమే తడి ఉండుట చూసి ఆశ్చర్యపడగా ఆమె నేను పడబోయే సమయంలో 'బాబా, బాబా' అని బాబాను స్మరించాను. బాబాయే నన్ను నీట మునగకుండా రక్షించినాడు అని వివరించింది. ఆ సంఘటనతో దేశ్‌ముఖ్‌కు బాబా యందు పూర్తి విశ్వాసము కలిగింది. దేశ్‌ముఖ్ పెద్ద కుమార్తె పెళ్ళీడుకు వచ్చినను ఏ సంబంధము కుదరలేదు. ఇదే విషయమును శ్రీ శివనేశన్ స్వామి వద్ద చెప్పుకొని బాధపడినాడు దేశ్‌ముఖ్. స్వామీజీ వెంటనే నీవు సచ్చరిత్ర పారాయణ ప్రారంభించు. నీ పారాయణ పూర్తి అగుటకు ముందే మగ పెళ్ళివారు తమంతట తామే నీ ఇంటికి వస్తారు అని చెప్పగా దేశ్‌ముఖ్ స్వామి మాటలయందు పూర్తి విశ్వాసముంచి పారాయణ ప్రారంభించగా స్వామి చెప్పినట్లే వివాహము కుదిరినది. ముహూర్తము 18 మే, 1975న. వివాహానికి 500 మంది వస్తామని చెప్పి పెళ్ళికి 800 మంది వచ్చారు. చేసిన భోజనములు చాలవు. వెంటనే దేశ్‌ముఖ్ స్వామి వద్దకు వెళ్ళి తన సంకట పరిస్థితిని వివరించగా స్వామీజీ అన్ని పాత్రలలోను ఊదిని వేసి, వాటిపై బట్టను కప్పుము. వడ్డించేటప్పు కూడా బట్టను పూర్తి తొలగించవద్దు అని చెప్పగా వారు అట్టే చేయగా అందరూ భోజనములు చేసిన తరువాత వండిన పదార్థాములన్ని పాత్రలలో అట్టే ఉన్నవి. స్వామి సలహాపై ఆ వంటకములను ద్వారకామాయి వద్ద బీదలకు వితరణ చేసిరి. ఇది సాయి మాత కటాక్షమా? లేక మాతా అన్నపూర్ణ కటాక్షమా? అసలు ఇరువురు వేరయితే కదా?

**- యం.పి.సాయినాథ్**



ఆధ్యాత్మికం



## జాతీయ ఫెడరేషన్ కప్‌లో తజిందర్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** జాతీయ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షాట్‌పుటర్ తజిందర్‌పాల్ సింగ్ తూర్ పసిడి పతకంతో మెరిశాడు. భువనేశ్వర్ జరిగిన పురుషుల షాట్‌పుట్‌లో తజిందర్‌పాల్ ఇనుప గుండును 20.38 మీటర్ల దూరం విసిరి అగ్ర స్థానంలో నిలిచాడు.

ఇది తన వ్యక్తి గత మార్క్ 21.77 మీటర్లతో పాటు, ఒలింపిక్ క్వాలిఫయింగ్‌లోని 21.50 మీటర్ల కంటే తక్కువ కావడం విశేషం. మరోవైపు పురుషుల లాంగ్ జంప్‌లో జెస్విన్ అల్డ్రిన్ 7.99 మీటర్ల దూరంతో స్వర్ణం ఖాతాలో వేసుకున్నాడు.

# టేబుల్ టెన్నిస్‌లో మనికా అద్భుతం

## తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డ్



**ఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో భారత ఐకాన్, యువ ప్లేయర్ మనిక బత్రా సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో మరో అరుదైన రికార్డును సృష్టించింది. సింగిల్స్‌లో అత్యుత్తమ ర్యాంకు అందుకున్న మొదటి మహిళగా రికార్డు కెక్కింది. ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటిటిఎఫ్) విడుదల చేసిన టేబుల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 24కు మనిక చేరుకుంది. అంతకు ముందున్న 39వ స్థానం నుండి ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకుంది. ఆకుల శ్రీజని అధిగమించి మరోసారి భారత్ టాప్ ర్యాంక్డ్ ప్లేయర్‌గా స్టేటస్ పొందింది. అంతే కాకుండా 25 ఏళ్ల వయసులో, టాప్ 25 సింగిల్స్ ర్యాంకింగ్స్‌లోకి ప్రవేశించిన మొట్టమొదటి భారతీయ మహిళా చరిత్ర క్రియేట్ చేసింది. 2019లో 24వ ర్యాంక్ అందుకుని సత్యన్ జ్ఞానశేఖరన్ రికార్డు సాధించాడు. భారతీయుడు సాధించిన అత్యుత్తమ సింగిల్స్ ర్యాంక్ ఇదే కావడం గమనార్హం. ఇప్పుడు ఇదే ఫీట్‌ని మనిక రిపీట్ చేసింది. కాగా గత వారం సౌదీ అరేబియా స్మాష్ టోర్నమెంట్‌లో మనిక, అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనతోనే ఆమె మెరుగైన ర్యాంక్ సాధించింది. టోర్నీలో ప్రపంచ నంబరు 2, చైనాకు చెందిన ఒలింపిక్ పతక విజేత వాంగ్ మాన్యును మనిక మట్టికరిపించింది. అనంతరం క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించడానికి ప్రపంచ వ్యాప్తంగా 14వ ర్యాంకింగ్‌లో ఉన్న నినా మిట్టల్ హామ్‌ను ఓడించింది. అయితే క్వార్టర్ ఫైనల్‌ల జపాన్‌కు చెందని హీనా హయాటాతో పోటీ పడి ఓడిపోయింది. ఇక మహిళల డబుల్స్‌లో సుతీర్థ ముఖర్జీ, ఐహికా ముఖర్జీ ఒక స్థానం మెరుగుపరుచుకుని 1వ స్థానానికి చేరుకున్నారు. అయితే థక్కర్, మనుష్ షా పురుషుల డబుల్స్ విభాగంలో మూడు స్థానాలు కోల్పోయి 15వ స్థానంలో నిలిచాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో మనిక, సత్యన్ జనోడీ ఒక స్థానం తగ్గి 24వ ర్యాంక్ పొందారు. కాగా పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ఆచంట శరత్ కమల్, సీజన్డ్ క్యాంపెయినర్, మూడు స్థానాలు కోల్పోయాడు. అయితే 40వ ర్యాంక్‌లో అత్యధిక ర్యాంక్‌లో ఉన్న భారతీయుడిగా తన హోదాను నిలబెట్టుకున్నాడు. అదే సమయంలో, మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్ వరుసగా 62, 63 స్థానాల్లో నిలిచారు.

# అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్‌కు ఊరట



**ఢిల్లీ:** అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్ సందీప్ లామిచ్చెన్‌కు ఆ దేశ హైకోర్టులో ఊరట లభించింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఎనిమిదేళ్ల జైలు శిక్ష తీర్పును కొట్టేస్తూ, అతడిని నిర్దోషిగా ప్రకటిస్తూ బుధవారం హైకోర్టు తీర్పు చెప్పింది. కాగా 2022లో కాఠ్ మాండూలోని ఓ హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ మైనర్ బాలిక కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన నేపాల్ జిల్లా కోర్టు ఈ ఏడాది జనవరిలో సందీప్‌కు 8 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సందీప్ హై కోర్టును ఆశ్రయించాడు. తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ సూర్య దర్శన్, దేవ్ భట్టాతో కూడిన డివిజన్ బెంగ్ గతంలో జిల్లా కోరున ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. మరోపక్క జూన్‌లో ప్రారంభం కానున్న టీ 20-2024 వరల్డ్ కప్ ఎంపికకు సందీప్ అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే నేపాల్ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. కానీ జట్టులో మార్పులు చేసుకునేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఈ నెల 25 వరకూ సమయం ఇచ్చింది.

## ఇండియా, సౌతాఫ్రికా మధ్య మహిళా మ్యాచ్‌లు

### షెడ్యూల్ ఖరారు చేసిన బిసిసిఐ



**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా, టీమిండియా మధ్య మహిళా క్రికెట్ మ్యాచ్‌లు ఖరారయ్యాయి. ఈ రెండు దేశాల మధ్య జూన్ 16 నుండి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) షెడ్యూల్ విడుదల చేసింది. ఈ రెండు దేశాల మధ్య మూడు వన్డేలు, ఒక టెస్ట్, మూడు టీ 20ల టోర్నీలో ఈ రెండు జట్లు పాల్గొనున్నాయి. ఈ నేపథ్యంలో సఫారీల అమ్మాయిల జట్టు వచ్చే నెలలో భారత్‌కు రానున్నారు. ముందుగా జూన్ 13వ తేదీన బెంగుళూరులో దక్షిణాఫ్రికా మహిళా జట్టు, బోర్డు ప్రెసిడెంట్ ఎలెవన్ టీమ్‌తో వన్డే వార్మప్ మ్యాచ్ ఆడనుంది. బెంగుళూరు వేదికగా జూన్ 16, 19, 23 తేదీల్లో మూడు వన్డే క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అనంతరం టీమిండియా, దక్షిణాఫ్రికా రెండు జట్లు చెన్నై వెళతాయి. అక్కడ జూన్ 23వ తేదీ నుండి జూలై 1వ తేదీ వరకూ ఏకైక టెస్టులో పోటీ పడతాయి. ఇది పూర్తియిన తదుపరి చెన్నై వేదికగానే ఇండియా, దక్షిణాఫ్రికా రెండు జట్లు జూలై 5, 7, 9 తేదీల్లో మూడు టీ20 టోర్నీల్లో తలపడనున్నాయని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వెల్లడించింది.

# టి 20 రెండో సెమీస్‌లో రిజర్వ్ డే నిల్

### వరల్డ్ కప్ సెమీస్‌లో షెడ్యూల్ మార్పు

## సమయం పొడిగింపుపై ఐసిసి సంచలన నిర్ణయం



**ఢిల్లీ:** టీ 20 ప్రపంచ కప్ 9వ ఎడిషన్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఉత్కంఠ భరితంగా సాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజను మరికొద్ది రోజుల్లో ముగియనుండగా, జూన్ 1 నుండి టీ 20 వరల్డ్ కప్ టోర్నీ ప్రారంభమవుతుంది. వెస్టిండీస్, అమెరికా గడ్డపై జరుగున్న ఈ ప్రపంచ కప్ టోర్నీలో 20 జట్లు పాల్గొంటున్నాయి. దీంతో లీగ్‌లో ఉత్కంఠ పెరిగింది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఇప్పటికే విడుదల చేసింది. దీని ప్రకారం జూన్ 1 నుండి ప్రారంభం కానున్న ఈ టోర్నీ అదే నెల 29న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. కాగా టోర్నమెంట్‌లో భాగంగా జూన్ 26, 27 తేదీల్లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తాజాగా వీటి షెడ్యూల్ విషయంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ సంచలన నిర్ణయం తీసుకుంది. టి 20 ప్రపంచ కప్‌లో రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ 4 గంటలకు బదులుగా 8 గంటలు షెడ్యూల్ చేసింది. అంటే అదనంగా మరో 4 గంటల వ్యవధిని పొండిగించింది. ఈ లెక్కన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్‌డ్ డే లేకుండా చేసింది. దీనికి బదులు మ్యాచ్ షెడ్యూల్ చేయబడిన రోజునే ఆటను పూర్తి చేయాలని ఐసీసీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ కోసం రిజర్వ్ డే లేకుండా పోయింది. ఈ మ్యాచ్ ముగిసిన మరుసటి రోజునే అంటే జూన్ 29వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగడమే ఇందుకు కారణం. మొదటి సెమీ ఫైనల్ జూన్ 26న ట్రినిడాడ్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో వర్షం కురిస్తే అంతర్జాతీయ క్రికెట మండలి దీనికి రిజర్వ్ డే ఉంచింది. ఒక వేళ అనుకున్న తేదీన వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే జూన్ 27న మ్యాచ్ జరగనుంది. రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ జూన్ 27న గయానాలో జరుగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 8.30 గంటలకు ప్రారంభమవుతుంది. అదే రోజున మ్యాచ్ ముగియాల్సి ఉంటుంది. ఇందుకు గాను మ్యాచ్‌ను నాలుగు గంటల పాటు పొడిగించింది. అంటే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో వర్షం పడితే ఈ టీ 20 మ్యాచ్ నిడివి ఎనిమిది గంటలు అవుతుంది. కాబట్టి రిజర్వ్ డే అవసరం లేదని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అంటోంది. కాగా ఈ ప్రపంచ కప్‌లో భారత్ గ్రూప్ ఎలో చోటు దక్కించుకుంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు, పాకిస్థాన్, నెదర్లాండ్స్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో టీమిండియా తన తొలి మ్యాచ్ ఆడ నుంది. జూన్ 9వ తేదీన పాకిస్థాన్‌తో భారత్ హై ఓల్టేజీ మ్యాచ్ ఆడనుంది.

## వాణిజ్యం

# 19.1 బిలియన్ డాలర్లకు చేరిన వాణిజ్యలోటు

**న్యూఢిల్లీ, మే 15:** భారత్ వాణిజ్య లోటు గత నెలలో 19.1 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చినెలలో 15.6 బిలియన్ డాలర్లు ఉన్న వాణిజ్య లోటు ఈసారి కొంతమేర పెరిగి 19.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. 1,06 శాతం పెరిగి 34.99 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదే నెలలో 34.62 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అలాగే భారత్‌కు దిగుమతులు 54.09 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. పదిశాతం పెరిగి 49.06 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తేలింది. కొత్త ఆర్థిక సంవత్సరం ఎగుమతుల వృద్ధితో బోణీ జరిగిందని వాణిజ్యశాఖకార్యదర్శి సునీల్ భర్త్‌వాల్ అన్నారు. ఈ ఏడాది మార్చి నెలలో ఎగు మతులు 41.68 బిలియన్ డాలర్లకు తగ్గాయి. అంతకుముందు ఏడాది ఇదేనెలలో 41.96 బిలియన్ డాలర్ల వరకూ జరిగిన ఎగుమతులు మార్చిలో స్వల్పంగా తగ్గాయి. అలాగే ఏప్రిల్ నెలలో బంగారం దిగుమతులు కూడా గణనీయంగా పెరిగాయి. 3.11 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగినట్లు తేలింది. అదే మార్చిలో 1.53 బిలియన్ డాలర్లుంటే రెట్టింపుస్థాయిలో దిగుమతులు పెరిగాయి. ఇక చమురు దిగుమతులు పరంగాచూస్తే స్వల్పంగా తగ్గాయి. 17.23 బిలియన్ డాలర్ల నుంచి 16.46 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు వాణిజ్యశాఖప్రకటించింది. సగటు ధోరణుల ఆధారంగానే బంగారం దిగుమతులు పెరుగుతున్నాయని, ఒక్కసారిగా అనూహ్యపెరుగుదల కాదని అన్నారు.



ప్రపంచ వ్యాప్తంగా పసిడికి డిమాండ్ పెరుగుతోంది. భౌగోళిక వివాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సురక్షితపెట్టుబడుల స్థావరాలవైపు మొగ్గుచూపిస్తున్న ఇన్వెస్టర్లు బంగారంపైనే ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నారు. ప్రపంచదేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా బంగారం నిల్వలను పెంచుకుంటున్నాయి. మార్చినెలాఖరునాటికి 8.15 శాతంపెరిగినట్లు తేలింది. ఇక సేవలరంగంలో ఎగుమతులు ఏప్రిల్‌నెలలో 29.576 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దిగుమతుల పరంగా చూస్తే 16.97 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మార్చినెలలో చూస్తే 28.54 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 15.84 బిలియన్ డాలర్ల దిగుమతులు నమోదయినట్లు వాణిజ్యశాఖ కార్యదర్శి వెల్లడించారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో అమ్మకాల ఒత్తిడి, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు సూచీలను పడేశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఉదయం 73,200.23 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, చివరికి 117.58 పాయింట్లు నష్టపోయి 72,987.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17.30 పాయింట్లు క్షీణించి 22,200.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.50 రూపాయలుగా ఉంది. భారతీఎయిర్ టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు లాభపడగా, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంజ్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.46 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఆసియా మార్కెట్లలో టోక్యో లాభపడగా,



షాంఘై మార్కెట్లు నష్టపోయాయి.

## ఎల్ఐసికి సెబి గ్రీన్ సిగ్నల్..

**ముంబై, మే 15:** ప్రభుత్వ యాజమాన్యంలోని అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ. బుధవారం కంపెనీకి సెబి నుంచి కీలకమైన అనుమతి లభించడంతో స్టాక్ ఇంట్రాడేలో 4శాతానికిపైగా లాభపడింది. వివరాల్లోకి వెళితే మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఎల్ఐసికి కంపెనీలో 10 శాతం పబ్లిక్ షేర్ హోల్డింగ్ కలిగి ఉండేందుకు గడువును 3యేళ్లపాటు పొడిగించింది. ఎల్ఐసి షేర్ హోల్డింగ్ నిబంధనను అందుకునేందుకు డెడ్ లైన్ తాజా పరిణామాలతో మే 16, 2027 వరకు పొడిగించబడింది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలోకి అరంగేట్రం చేసి పబ్లిక్‌గా మారిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత తాజా పరిమాణం చోటు చేసుకుంది. దీంతో ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు ధర ఒక్కోటి 4.15శాతం లాభంతో రూ.969.65 వద్ద ట్రేడింగ్ కొనసాగించాయి. వాస్తవానికి మార్చి31, 2023 నాటికి ఇన్సూరెన్స్ దిగ్గజంలో పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 3.5శాతంగా ఉంది. అయితే సెబి సూచన ప్రకారం కంపెనీ 10శాతం కనీస పబ్లిక్ వాటాను సాధించడానికి రానున్న మూడేళ్ల కాలంలో 6.5శాతం వాటాను తగ్గించుకోవాల్సి ఉంది. కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలు అన్ని లిస్టెడ్ కంపెనీలకు కనీసం 25శాతం పబ్లిక్ ఫ్లోట్‌ను తప్పనిసరిగాఉంది. మే 2022లో ఎల్ఐసి కంపెనీ దేశంలోనే అతిపెద్ద ఐపిఒను ఈక్విటీ మార్కెట్లలోకి ఫ్లోట్ చేసింది. దీనిలో భారత ప్రభుత్వం కంపెనీలోని తన 3.5 శాతం వాటాని ఏకంగా రూ.21వేల కోట్లకు విక్రయించింది. అయితే కంపెనీ షేర్ల లిస్టింగ్ పెట్టుబడిదారులకు కన్నీటిని మిగిల్చిన విషయం ఇప్పటికీ చాలా మంది మర్చిపోలేదు.

## ఇన్వెస్టర్లకు నిర్మలమ్మ హామీ..

**న్యూఢిల్లీ, మే 15:** బిజెపి కూటమి ఎన్డీఏ దేశంలో ఊహించిన స్థాయిలో మెజారిటీ సీట్లను గెలవకపోవచ్చనే అంచనాలు మార్కెట్లలో కల్లోలం సృష్టిస్తున్నాయి. వాస్తవానికిఎన్నికలకు ముందు స్టాక్ మార్కెట్లు ఫలితాలకు అనుగుణంగా ప్రతిస్పందిస్తుంటాయి. రెండు రోజుల కిందట దేశీయ ఈక్విటీ మార్కెట్లలో పతనంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో స్పందించారు. షేర్ మార్కెట్ల పతనాన్ని నేరుగా ఎన్నికలతో ముడిపెట్టలేమని చెప్పారు. అలాగే ఎన్నికల ఫలితాల రోజుల స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతాయని, మళ్లీ అధికారంలోకి బిజెపి కూటమి ఎన్డీఏ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 400 కంటే ఎక్కువ సీట్ల మెజారిటీతో తిరిగొస్తామన్న ఆయన ఇన్వెస్టర్లు కొనుగోళ్లను కొనసాగించొచ్చని చెప్పకనే చెప్పారు. దీంతో మార్కెట్లు ఒక్కసారిగా నష్టాల నుంచి తిరిగి పుంజుకున్న విషయం విదితమే. తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతపై స్పందించారు. భారత మార్కెట్లు, ఇన్వెస్టర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. స్టాక్ మార్కెట్ పాలసీ స్థిరత్వం, పన్ను స్థిరత్వం, కచ్చితత్వంపై పనిచేస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా బిజెపి మళ్లీ మంచి సంఖ్యా బలంతో అధికారంలోకి తప్పక వస్తుందని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని హామీ ఇచ్చారు. ప్రధానిగా మోడీ మూడో విడత కూడా వస్తారనే నమ్మకం తనకు పూర్తిగా ఉందని నిర్మలమ్మ ధీమా వ్యక్తం చేశారు. సుస్థిరమైన ఆర్థికానికి మార్కెట్‌కు స్థిరత్వం అవసరమని, దానిని ప్రధాని మోడీ అందిస్తారన్నారు. భారత స్టాక్ మార్కెట్ ఊహించిన దాని కంటే మెరుగైన పనితీరును కనబరిచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక మార్కెట్లలో అనిశ్చితి ఉన్నప్పటికీ, భారత్ మంచి పనితీరు కనబరుస్తోందని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతునవేళ దేశీయ వృద్ధి అంచనాలు బాగున్నాయని పేర్కొంటూ ఇన్వెస్టర్లలో బలంనింపే ప్రయత్నం చేశారు. బలమైన భారత మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్లు తమ సొమ్మును ఉంచేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. విదేశీ స్టాక్ మార్కెట్లలోని ఇన్వెస్టర్లు టి ప్లస్ ఒ సెటిల్‌మెంట్ లాంటి వ్యవస్థను ఊహించలేరని ఆర్థికమంత్రి అన్నారు. సాంకేతికత వినియోగం భారత మార్కెట్లలో సామర్థ్యాన్ని పెంచినట్లు చెప్పారు. అలాగే ఎంఎస్‌సిఐ ఇండెక్స్‌లో భారతదేశం వాటా గతంలో 6శాతం నుంచి ప్రస్తుతం 14శాతానికి పెరిగిందని వెల్లడించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సంపద పునర్విభజన విధానం మొత్తం ఆర్థిక వ్యవస్థను పాడు చేస్తుందన్నారు. ప్రతి వ్యక్తి ప్రతి ప్రొఫెషనల్ ముందుకు వెళ్లాని కోరుకుంటారని చెప్పారు. ఇదే క్రమంలో ప్రభుత్వ బ్యాంకుల్లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రణాళికలో ఎలాంటి మార్పులు ఉండబోవని పేర్కొన్నారు.




## కొత్త వ్యాపారంలోకి అంబానీ డాటర్..

**ముంబై, మే 15:** దేశంలో అత్యంత సంపన్న వ్యాపార సంస్థల్లో ఒకటి రిలయన్స్ గ్రూప్. అంబానీ నేతృత్వంలో కంపెనీ అనేక కొత్త వ్యాపారాల్లోకి గత కొన్నేళ్లుగా ప్రవేశించిన విషయం విదితమే. అయితే అంబానీ వారసులు పగ్గాలు చేపట్టిన తర్వాత ఈ దూకుడు మరింత వేగవంతం అయింది. ముఖ్యంగా ఇషా అంబానీ చేతిలో పడిన తర్వాత రిలయన్స్ రిటైల్ వ్యాపారం ఊహించని ఎదుగుదలను చూస్తోంది. ఈ క్రమంలోనే రిలయన్స్ గ్రూప్ మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టాలని చూస్తోంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ 150 బిలియన్ డాలర్ల డయాగ్నస్టిక్ హెల్త్ కేర్ రంగంలో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు సిద్ధమవుతోందని వెల్లడైంది. ఈ రంగంలో రూ.వెయ్యి నుంచి రూ.3వేల కోట్లను పెట్టుబడిగా పెట్టడం ద్వారా ఈ వ్యాపారంలో ఉన్న ఏదైనా కంపెనీని కొనుగోలు చేయాలని ప్రయత్నిస్తోంది. కొత్త కంపెనీని ఏర్పాటు చేయడం కంటే డెడికేటెడ్ డయాగ్నోస్టిక్ సర్వీసెస్ సంస్థలో మెజారిటీ వాటాను కొనుగోలు ఉత్తమమని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం ముఖేష్‌అంబానీకి చెందిన సంస్థ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉనికిని కలిగి ఉన్న ప్లేయర్ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రిలయన్స్ గ్రూప్ ఆన్‌లైన్ ఫార్మసీ నెట్‌మెడ్స్‌ను కలిగి ఉంది. ఇది థైరోకేర్, హెల్తీయన్స్ వంటి ఇతర సంస్థలతో టై-అప్‌ల ద్వారా పాథాలజీ సేవలను అందిస్తుంది. నెట్‌మెడ్స్ ఇప్పటికే ఇతర సంస్థల సహకారంతో పాథాలజీ సేవలను అందచేస్తుండగా, రిలయన్స్ రిటైల్‌వెంచర్స్ భారతదేశం అంతటా ఫిజికల్ లాబోరేటరీల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి, విస్తృత శ్రేణి రోగ నిర్ధారణ సేవలను అందించడానికి, స్కేలబిలిటీని పెంచడానికి సొంతంగా డయాగ్నస్టిక్ కంపెనీని స్థాపించాలని భావిస్తోంది. దీనికి ముందు 2020లో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ మెజారిటీ వాటాను రూ.620 కోట్లకు కొనుగోలు చేసింది. డయాగ్నిస్టిక్ హెల్త్‌కేర్ రంగం వృద్ధికి సిద్ధంగా ఉండడంతో దేశంలోని పెద్దఆటగాళ్లు ఈ రంగంపై ప్రస్తుతం దృష్టిసారిస్తున్నారు. రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ ఏప్రిల్‌లో విడుదలచేసిన నివేదిక ప్రకారం డయాగ్నోస్టిక్ కంపెనీలు 2025 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంలో 10-11 శాతం వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని అంచనా వేసింది. ప్రధానంగా టైర్-2,3 నగరాల్లో సమగ్ర నివారణ ఆరోగ్య ప్యాకేజీల కోసం పెరుగుతున్న డిమాండ్‌ఇందుకుకారణం.



## గో డిజిట్ ఐపిఒ షురూ..

**ముంబై, మే 15:** ఆన్‌లైన్ వేదికగా బీమా ఉత్పత్తులను విక్రయించే 'గో డిజిట్ ఇన్సూరెన్స్ లిమిటెడ్' ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. మే 17 వరకు ఇన్వెస్టర్లు షేర్ల కోసం బిడ్లు దాఖలు చేయొచ్చు. షేరు ధరల శ్రేణి రూ.258-272. గరిష్ట ధర వద్ద రూ.2,615 కోట్లు సమీకరించేందుకు కంపెనీ సిద్ధమైంది. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,960తో కనీసం 55 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో గో డిజిట్ రూ.1,125 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తోంది. మరో రూ.1,490 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. క్లెయింట్ల సర్దుబాటు, మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఈ నిధులను వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ కంపెనీలో గో డిజిల్ ఇన్ఫోవర్క్స్ సర్వీసెస్‌కు 83.3 శాతం వాటాలున్నాయి. ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లి, ఆయన సతీమణి అనుష్క శర్మకు ఇందులో పెట్టుబులు ఉన్నాయి. ఈ ఐపిఒలో వారు తమ వాటాలేమీ విక్రయించడం లేదు. ఈ ఐపిఒలో అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 75శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 10శాతం వాటాలను రిజర్వ్ చేశారు. గో డిజిట్ వాహన, ఆరోగ్య, ప్రయాణ, ఆస్తి, మెరైన్ సహా వివిధ రకాల బీమా ఉత్పత్తులను విక్రయిస్తుంది. భారత్‌లో ఏర్పాటైన తొలి జీవిత బీమాయేతర కంపెనీ ఇది. 2022 ఆగస్టులో ఈ కంపెనీ ఐపిఒకు దరఖాస్తు చేసుకుంది. కానీ ఉద్యోగుల స్టాక్ అప్రియేషన్ రైట్స్ స్కీమ్‌లో కొన్ని నిబంధనల అమలు కారణంగా అప్పుడు పట్టాలెక్కలేదు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.